తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి: 03 సంచిక : 3 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి గురువారం 26-6-2025 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur


## పీ4 విధానంపై సమీక్ష..

పేదరిక నిర్మూలన లక్ష్యంగా పీ4 విధానం అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

రాష్ట్రవ్యాప్తంగా 19 లక్షలకు పైగా 'బంగారు కుటుంబాల' గుర్తింపు, 87 వేలకు పైగా దత్తత పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు భాగస్వాములు కావాలని సీఎం పిలుపు

పీ4 కార్యక్రమ ప్రచారానికి లోగో ఎంపిక, మార్చి 30న వార్షికోత్సవ నిర్వహణ



2



# శుభ సంకల్ప యాత్ర


అంతరిక్షంలోకి భారత వ్యోమగామి శుభాంశు శుక్లా

ఫ్లోరిడా నుంచి నింగిలోకి ఫాల్కన్ 9 రాకెట్

నేడు సాయంత్రం 4.30గం.కు ఐఎస్ఎస్‌తో డాకింగ్

రాకేశ్ శర్మ తర్వాత.. శుభాంశు రికారు

## చీకటి అధ్యాయానికి 50 ఏళ్లు




2

వారికి 4 రోజుల ముందే రేషన్..

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



2

# పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వద్దు

**సీజనల్ వ్యాధులకు తావివ్వొద్దు..**

**ముంపు ప్రాంతాలపై దృష్టి సారించండి**

**వరద నిలువకుండా చర్యలు చేపట్టమండి**

**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, జూన్ 25 (విజయక్రాంతి): వానకాలం సీజన్ కాబట్టి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, అందుకే యంత్రాంగం పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బుధవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల పరిధిలో అసంపూర్తిగా ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రోడ్డుపై వరద నిలిచే ప్రాంతాలను గుర్తించి, వెంటనే అక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరద ఉప్పొంగి డ్రైనేజ్ ఓవర్ ఫ్లో కాకుండా చూడాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సురక్షిత నీరే సరఫరా చేయాలని



సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ లో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించాలన్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజ్, రోడ్లు, మెట్రో కనెక్టివిటీ, ఎలివేటెడ్ కారిడార్లకు సంబంధించిన పూర్తి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పాతికేళ్ల అంచనాతో ప్రణాళికలు ఉండాలన్నారు. కోర్ అర్బన్ తో పాటు సెమీ అర్బన్, రూరల్ ఏరియా అభివృద్ధిపై దృష్టి

మిగతా 2

## హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వరదలు

%కుండపోత వర్షం.. ఇద్దరు మృతి



కుల్లు: క్లౌడ్ బరస్ట్ కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లో భారీ ఎత్తున నష్టం వాటిల్లింది. బుధవారం హిమాచల్‌లోని కులు జిలాలో కురిసిన కుండపోత వర్షానికి ఆకస్మిక వరదలు సంభవించాయి. నదులు, వాగుల్లో నీటి ప్రవాహం తీవ్రంగా పెరిగింది. ఆకస్మిక వరదల కారణంగా ఇద్దరు మృతి చెందగా.. పలువురు గల్లంతయ్యారు. రంగంలోకి దిగిన రెస్క్యూ టీమ్‌లు సహాయక చర్యలు చేపట్టాయి. వరదల కారణంగా జాతీయ రహదారి బ్లాక్ అయింది. ఇద్దరు మంత్రులు కూడా చిక్కుకున్నట్టు తెలుస్తోంది.

ప్రభుత్వం నియంతగా మారితే..

# ప్రజలే దాన్ని పడగొడతారు: అమిత్ షా



**దిల్లీ,డెక్కన్ న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ హయాంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించిన అత్యవసర పరిస్థితి జాతీయ అవసరం కాదని.. కాంగ్రెస్ ప్రజాస్వామ్య వ్యతిరేక మనస్తత్వానికి అది ప్రతీక అని అమిత్ షా ఆరోపించారు. కేవలం తన పదవిని కాపాడుకోవడానికి మాత్రమే అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 1975, జూన్ 25న అత్యవసర పరిస్థితిని విధించారన్నారు. ఆ సమయంలో దేశంలో పత్రికా స్వేచ్ఛను హరించివేశారని, న్యాయవ్యవస్థ చేతులు కట్టేశారని, సామాజిక కార్యకర్తలను జైళ్లలో బంధించారని షా పేర్కొన్నారు. దీంతో ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడ్డారని తెలిపారు. ప్రభుత్వం నియంతలా మారినప్పుడు, దానిని పడగొట్టే శక్తి ప్రజలకు ఉంటుందని ఈ రోజు అందరికీ గుర్తు చేస్తోందని షా అన్నారు. అత్యవసర పరిస్థితి సమయంలో దేశంలోని ప్రజలు ఎన్నో హింసలు, బాధలు ఎదుర్కొన్నారని అమిత్ షా అన్నారు. అప్పుడు వారు ఎదుర్కొన్న సమస్యలను నేటితరానికి తెలియజేయడానికి భాజపా ప్రభుత్వం జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో ప్రతి భారతీయుడిలో వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రజాస్వామ్య రక్షణ వంటి విషయాలపై అవగాహన కల్పించడమే తమ ఉద్దేశమని అన్నారు. తద్వారా కాంగ్రెస్ వంటి నియంతృత్వ శక్తులు మళ్లీ అటువంటి భయానక సంఘటనలను పునరావృతం చేయకుండా ఉంటాయని వ్యాఖ్యానించారు. సరిగ్గా 50 ఏళ్ల క్రితం 1975 జూన్ 25న ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించారు. అంతర్గత కారణాల వల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లినట్లు పేర్కొంటూ నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 352 కింద ఎమర్జెన్సీ ప్రకటించారు. ఈ కాలంలో దేశ పౌరులు, పత్రికల ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ తీవ్ర అణచివేతకు గురయ్యాయి. సుమారు 1.5 లక్షల మంది జైలు పాలయ్యారు. 1977, మార్చి 21 వరకు ఇది కొనసాగింది. దీంతో నాటి పరిస్థితులను వ్యతిరేకిస్తూ.. కేంద్ర ప్రభుత్వం బుధవారం దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించనుంది. కేంద్రమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో దిల్లీలో నేడు 'ప్రజాస్వామ్యయాత్ర'ను ప్రారంభించనున్నారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు, ఎమర్జెన్సీ నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలపై అవగాహన పెంచేందుకు ఈ యాత్రను దేశవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ వెల్లడించింది.



2

## అణు మాత్రం ఉపేక్షించం

అమెరికా దాడుల్లో అణు కేంద్రాలు దెబ్బతిన్నాయన్న ఇరాన్

గూఢచర్యం ఆరోపణలతో ఇరాన్‌లో ముగ్గురికి ఉరిశిక్ష

అణు ముప్పును తొలగించి చారిత్రక విజయం సాధించాం: నెతన్యాహు


దాడులతో అమెరికా, ఇజ్రాయెల్‌ను వణికించాం: పెజిష్కియాన్

# సెప్టెంబర్ 30లోగా స్థానిక ఓట్లు

**రిజర్వ్ చేసిన తీర్పు వెలువరించిన జస్టిస్ మాధవీదేవి**

**రాష్ట్ర ప్రభుత్వానికి 42శాతం బీసీ రిజర్వేషన్ల సవాల్**

హైదరాబాద్, : మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డు ల విభజన ప్రక్రియ పూర్తి చేయాలని హై కోర్టు తీర్పు వెలువరించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతోపాటు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. గతేడాది జనవరి 31తో రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిందని, ఏడాదిన్నర అయినా తిరిగి ఎన్నికల నిర్వహించడం లేదని పలువురు మాజీ సర్పంచ్‌లు హైకోర్టును ఆశ్ర యించి మొత్తం ఆరు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై న్యాయస్థానం ఇప్పటికే అనేకసార్లు విచారించింది. ఈ క్రమంలో న్యాయస్థానం పిటిషనర్లతోపాటు రాష్ట్ర ప్ర భుత్వం, ఎన్నికల కమిషన్ తరఫు న్యాయవాదుల వాదనలు విని శనివారం తీర్పును రిజర్వ్ చేసింది. బుధవారం తీర్పు ను వెలువరించిందిపిటిషనర్ల వాదన.. పిటిషనర్ల




తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ.. 2024 జనవరి 31తో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిందని, దీంతో సర్పంచ్‌ల స్థానంలో సర్కార్ ప్రత్యేక అధికారులను నియమించిందని పేర్కొన్నారు. ప్రత్యేక అధికారుల

మిగతా 2

తెలుగు-వెలుగు

## సంపాదకీయం

### కాల్పుల విరమణ!

విరమణకు ఇజ్రాయెల్, ఇరాన్ అంగీకరించడంతో 12 రోజులుగా సాగుతున్న యుద్ధం ప్రస్తుతానికి పరిసమాప్తమైంది. పశ్చిమాసియాలో రాజుకున్న మంటలు ప్రపంచ దేశాలను ఆర్థికంగా దెబ్బ తీయడంతోపాటు మూడో ప్రపంచ యుద్ధంగా రూపు దాల్చవచ్చునన్న భయాలు వీడాయి. 'ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్' పేరిట అమెరికా తన బాంబర్లతో ఇరాన్ అణుకేంద్రాలపై దాడికి దిగడంతో ఇక ఈ యుద్ధం ఆగేది కాదనే భావన కలిగిందిఅమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్ పక్కనే వున్న ఖతార్‌లోని అమెరికా వైమానిక స్థావరాలపై క్షిపణులు ప్రయోగించడంతో యుద్ధం విస్తరించిందని ప్రపంచ దేశాలు ఆందోళనకు గురయ్యాయి. ఖమేనీ శాంతిని కాదంటే ఇరాన్ అణుకేంద్రాలను పూర్తిగా ధ్వంసం చేస్తామని గత ఆదివారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర హెచ్చరిక చేశారు. అయినా ఇరాన్, ఖతార్‌లోని అమెరికా స్థావరాలపై దాడి చేసింది. ఖతార్ పాలకుల మధ్యవర్తిత్వంతో ఇరాన్‌ను కాల్పుల విరమణకు ఒప్పించినట్లు ట్రంప్ ప్రకటించారు. యుద్ధం ప్రారంభమయినప్పటి నుంచి ట్రంప్ అనేకసార్లు ఆశ్చర్యకరమైన ప్రకటనలు చేస్తూవచ్చారు. రెండు వారాల్లో అమెరికా యుద్ధ క్షేత్రంలో దిగుతుందని ప్రకటించిన ట్రంప్, ఆ తర్వాత రెండు రోజుల్లోనే బంకర్ బాంబర్లతో ఇరాన్‌లోని మూడు కీలక అణుకేంద్రాలపై దాడులకు ఆదేశాలిచ్చారు. ఏదేమైనా, రెండు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించి ట్రంప్, ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేశారు. కాల్పుల విరమణ మొదలయ్యే కొద్ది నిమిషాల ముందు ఇరాన్, ఇజ్రాయెల్‌పై క్షిపణులను ప్రయోగించి, ఈ యుద్ధంలో పైచేయి మనదేననే భావన దేశ ప్రజల్లో కలిగించేందుకు ప్రయత్నించింది. నిజానికి, కాల్పుల విరమణతో విజయం సాధించింది తామేనని ఎవరికి వారుగా అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ ప్రకటించుకుంటున్నాయి. అమెరికా కాళ్లావేళ్లా పడినందునే కాల్పుల విరమణకు అంగీకరించామని ఇరాన్ చెప్తున్నది. యుద్ధంలోకి అమెరికాను లాగగలిగిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఇరాన్‌లో ఇప్పటి కయ్యం లాభించనుంది. దేశంలో వచ్చే ఏడాది జరుగనున్న ఎన్నికలను తను సులువుగా ఎదుర్కోవచ్చు. ఇజ్రాయెల్ దాడితో చేసేది లేక ప్రతిదాడులకు దిగిన ఇరాన్‌కు ఈ యుద్ధం సంకట స్థితినే తెచ్చిపెట్టింది. ప్రతిదాడులకు ఆదేశాలిచ్చిన ఆయతుల్లా ఖమేనీకి ఈ యుద్ధం గెలవడం అంత సులభం కాదని తెలిసి వుండవచ్చు. శక్తివంతమైన రెండు దేశాలు ఇజ్రాయెల్, అమెరికాలతో యుద్ధం కొనసాగించడం ఇరాన్‌కు అంత శ్రేయస్కరమూ కాదు. మిత్ర దేశమైన ఖతార్ మాట విని ఇరాన్, యుద్ధం ముగింపుకు దారి వెతుక్కున్నదనే భావించాలి. ఖతార్ గగనతలంపైకి ఇరాన్ తన క్షిపణులను ప్రయోగించినప్పుడు, కొన్ని గంటల ముందే హెచ్చరికలు చేయడం ఇక్కడ ఆసక్తికర అంశం. బల నిరూపణ తప్ప, విధ్వంసాన్ని కోరడం లేదని టెహ్రాన్, ఖతార్‌కు ఇలా స్పష్టం చేసినట్లయింది. ప్రాణాపాయం జరుగకుండా కూడా జాగ్రత్త పడింది. ఇరాన్‌లో ఆయతుల్లా పాలనకు చరమగీతం పాడితేగాని పశ్చిమాసియాలో శాంతి నెలకొనదని అమెరికా, దాని మిత్రపక్షాల నుంచి వస్తున్న హెచ్చరికలు కూడా టెహ్రాన్ మెత్తపడటానికి కారణమై ఉండవచ్చు. ఇజ్రాయెల్, ఇరాన్‌లు ప్రస్తుతానికి కాల్పుల విరమణకు అంగీకరించినా ఆ దేశాలు తిరిగి కయ్యానికి కాలు దువ్వకుండా ఉంటాయా? అసలు ఈ కాల్పుల విరమణకు ఆ రెండు దేశాలు కట్టుబడి ఉంటాయా అనేది వేచి చూడాల్సిందే. ఎందుకంటే, కాల్పుల విరమణ మొదలైన తర్వాత కూడా ఇజ్రాయెల్‌లో సైరన్ల మోత ఆగలేదు.

# శుభ సంకల్ప యాత్ర

ఫ్లోరిడా, జూన్ 25: భారతీయులు ఎంతగానో ఎదురుచూస్తున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర ఎట్టకేలకు ప్రారంభమైంది. బుధవారం యాక్సి యం- 4 మిషన్‌లో శుభాంశుతో పాటు మరో ము గ్గురు వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి బయల్దేరి వెళ్లారు. వీరు ప్ర యాణిస్తున్న ఫాల్కన్-9 రాకెట్ ఫ్లోరిడాలో ని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ ను ంచి భారత కాలమాన ప్రకారం మధ్యా హ్నం 12.01 గంటలకు నింగిలోకి దూసుకెళ్లింది.ఆ తర్వాత కొద్ది క్షణాలకే రాకెట్ నుంచి వీరి క్యాప్సుల్ విడిపోయి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) దిశగా ప్రయా ణం కొనసాగించింది. 28 గంటల ప్రయా ణం త ర్వాత గురువారం సాయంత్రం 4.30 గంటలకు వీరి వ్యోమనౌక అంతర్జాతీయ ఐఎస్ఎస్‌తో అనుసంధానం అవనుంది. ఐఎస్ఎస్‌లో శుభాంశు బృందం 14 రోజులు పా టు ఉం టుంది.యాక్సియం–4 మిషన్‌కు శుభాంశు పైలెట్‌గా వ్యవహరించనుండగా.. మిషన్ కమాండర్ పెగ్గీ విట్సన్ (అమెరికా), స్పెషలిస్టులు టిబర్ కపు (హంగేరీ), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ (పోలండ్) రోదసిలోకి వెళ్లారు. ఐఎస్ఎస్‌లో శుభాంశు ఇస్రో తరఫున ఏడు ప్రయోగాలు నిర్వహిస్తారుప్రధాని మోదీ, పాఠశాల వి ద్యార్థులు, ఇతరులతో అక్కడి నుంచి ముచ్చటించనున్నారు. మొత్తంగా యాక్సియం-4 వ్యోమగాములు 31 దేశాలకు చెందిన 60 శాస్త్రీయ ప్రయోగాలను నిర్వహిస్తారు. కాగా శుభాంశు అ ంతరిక్ష యాత్రం కోసం భారత్ రూ. 550 కోట్లు ఖర్చు చేసినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తెలిపింది. నమస్తే ఇండియా.. మీరంతా నా వెంటే: శుభాంశుఅంతరిక్షం నుంచి శుభాంశు శుక్లా భారత పౌరులను పలకరించారు. ' నా ప్రియమైన దేశ ప్రజలకు నమస్కారం. 41 ఏళ్ల తర్వాత మనం అంతరిక్షాన్ని చేరుకున్నాం. ఇదో గొప్ప ప్రయాణం. ఇప్పుడు మేం భూకక్ష్యలో సెకనుకు 7.5 కిలోమీటర్ల వేగంతో తిరుగుతున్నాం. నా భుజాలపై మన త్రివర్ణ పతాకం ఉంది.అది చూస్తుంటే నాతో మీరంతా ఉన్నారనే భావన కలుగుతోంది. ఈ ప్రయాణంలో మీరంతా భాగమవ్వాలని కోరుకుంటున్నా. మన దేశ మానవ సహిత అంతరిక్ష కార్యక్రమాన్ని మనమంతా కలిసి ప్రారంభిద్దాం. జైహింద్. జై భారత్' అని శుక్లా తన సందేశంలో పేర్కొన్నారుకోట్ల మంది ఆకాంక్షలను మోసుకెళ్లారు: మోభారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా కోట్ల మంది భారతీయుల కలలు, కోరికలు, ఆకాంక్షలను మోసుకెళ్లారన్నారని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ నుంచి గ్రూప్ కెప్టెన్‌గా వెళ్లిన శుభాంశు శుక్లా భారత అంతరిక్ష చరిత్రలో కొత్త మైలురాయిని సృష్టించారని.. నాసా, ఇస్రో మధ్య శాశ్వత భాగస్వామ్యం విజయవంతం కావాలని రాష్ట్రపతి ముర్ము ఆకాంక్షించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలోకి అడుగుపెడుతున్న రెండో భారతీయుడిగా శుభాంశు శుక్లా చేస్తున్న ప్రయాణం దేశ ప్రజలందరికీ గర్వకారణమని ప్రకటనలో తెలిపారు41 ఏళ్ల తర్వాత అంతరిక్షంలోకి.. ఎవరీ శుభాంశు?అంతరిక్ష ప్రయాణం అనేది ఒక కల. దానిని సాకారం చేసుకుంటూ మన దేశం గర్వపడేలా భారత వైమానిక దళం నుంచి 41 ఏళ్ల తర్వాత అంతరిక్ష కేంద్రంలోకి అడుగుపెడుతున్న భారతీయుడిగా శుభాంశు శుక్లా నిలవనున్నారు. రాకేశ్ శర్మ (1984) తర్వాత అంతరిక్షంలోకి పయనం కానున్న రెండో భారతీయుడిగా నిలవనున్నారు.మన దేశ ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం ఎంపిక చేసిన వ్యోమగాముల్లో శుభాంశు శుక్లా ఒకరు. లక్నోకు చెందిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అలీగంజ్‌లోని సిటీ మాంటిస్సోరి స్కూల్ పూర్వ విద్యార్థి. 2006లో భారత వైమానిక దళంలో చేరిన శుక్లా, ఒక ఫైటర్ పైలెట్‌గా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారుఆయనకు 2వేలకు పైగా విమానం నడిపిన అనుభవముంది. 16 సంవత్సరాలుగా దేశ సేవకు అంకితమైన ఆయన తన ఏవియేషన్ కెరీర్‌లో సు-30ఎంకెఐ, మిగ్–21, మిగ్–29, జాగ్వార్, హాక్ వంటి చాలా యుద్ధ విమానాలను నడిపారు. గత ఎనిమిది నెలలుగా ఆయన నాసా, యాక్సియం స్పేస్‌తో కలిసి కఠినమైన శిక్షణ తీసుకున్నారు.

ఆనంద క్షణాలు..

శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర మొదలవ్వగానే ఆయన కుటుంబసభ్యులు భావోద్వే గానికి గురయ్యారు. కుమారుడి యాత్రను చూసిన సంతోషంతో తల్లి ఆశా శుక్లా కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆమె పక్కన కూర్చున్న తండ్రి శంభు దయాళ్ శుక్లా ఉత్సాహంగా కనిపించారు.. శుభాంశు భార్య కామ్నా శుక్లా తన భర్త అంతరిక్ష ప్రయోగం జరుగుతున్నంత సేపు ఉత్కంఠగా తిలకించారు.

1984లో అంతరిక్షంలోకి రాకేశ్ శర్మ

1984లో వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారత వ్యోమగామిగా చరిత్ర సృష్టించారు. రష్యా సహకారంతో ఏప్రిల్ 3, 1984న సోవియట్ యూనియన్ రాకెట్ (సోయూజ్ టి–11) ద్వారా అంతరిక్షంలోకి వెళ్లారు. సోవియట్ అంతరిక్ష కేంద్రంలో 7 రోజుల 21 గంటల పాటు రాకేశ్ గడిపారు. 1949, జనవరి 13న పాటియాలలో రాకేశ్ శర్మ జన్మించిన రాకేశ్ శర్మ 1966లో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో ఎయిర్‌ఫోర్స్‌లో జాయిన్ అయ్యారు. 1970లో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ పైలట్‌గా నియమితులయ్యారు. 1971లో పాకిస్తాన్‌తో యుద్ధ సమయంలో రాకేశ్ శర్మ మిగ్–21 విమానాలు నడిపారు.

# సెప్టెంబర్ 30లోగా స్థానిక ఓట్లు

మొదటి పేజీ తరువాయి

నియామకం రాజ్యాంగ విరుద్ధమని, రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టాల కు విరుద్ధమని కోర్టుకు దృష్టికి తీసుకొచ్చారు.ప్ర త్యేక అధికారులు ఇతర విధుల్లో ఉండటంతో ప్ర జల సమస్యలను పట్టించుకోవటం లేదని పేర్కొ న్నారు. రాష్ట్ర ఆర్థిక సం ఘం ద్వారా నిధులు సమకూరుస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో పలువురు సర్పంచ్‌లు సొంత ని ధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారని తెలిపారు. ప్రస్తుతం ఆ నిధులు అందక ఇబ్బందులు పడుతున్నారని ధర్మాసనానికి విన్నవించారు.అనేక పథకాల కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా రావటం లేదని పేర్కొన్నారు. ఈసీ, సర్కార్ వెంటనే ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, లేదంటే పాత సర్పంచ్‌లకే పాలనా బాధ్యతలు అప్పగించాలని వాదనలు వినిపించారు. ఎన్నికల నిర్వహణలో జాప్యం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాదన.. రాష్ట్ర ప్రభుత్వ అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ తన వాదనలు వినిపిస్తూ.. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రిజర్వేషన్లు ఖరారు చేయాల్సి ఉందని, పంచాయతీల్లో వార్డుల విభజించాల్సి ఉందని కోర్టుకు విన్నవించారు.అం దుకు న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఫిబ్రవరిలో ఎలక్షన్ నిర్వహిస్తామని రాష్ట్రప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఎన్నికలు ఎందు కు నిర్వహించలేదని ప్రశ్నించారు. అందుకు అడ్వొకేట్ జనరల్ సమాధానమిస్తూ.. కులగణన చేపట్టడటం వల్లనే జాప్యం జరిగిందని న్యాయమూర్తికి వివరించారు. ఆ ప్రక్రియ పూర్తి చేసేందుకు నెల రోజులు గడువు కావాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కమిషన్ వాదన..ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది విద్యాసాగర్ తన వాదనలు వినిపిస్తూ.. స్థాని క సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, రిజర్వేషన్లు ఖరారు కాగానే ఎన్నికల సంఘం ఎలక్షన్ ప్రక్రియ ప్రారంభిస్తుందని తెలిపా రు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమో దం తెలిపాక కూడా నిర్వహణకు రెండు నెల ల సమయం పడుతుందన్నారు. పిటిషనర్లు, సర్కార్, ఈసీ తరఫు న్యాయవాదుల వాదనలు విన్న న్యాయమూర్తి.. నెల రోజుల్లో వా ర్డుల విభజన పూర్తి చేసి, సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని న్యాయమూర్తి తీర్పు వెలువరించారుసర్కార్‌కు అనేక సవాళ్లు...హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభు త్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారుతో పాటు డివిజన్లు, వార్డుల విభజన చేయాల్సి ఉన్నది. అయితే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేష న్ల అమలు చేస్తామని ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ మేరకు రెండు బిల్లులు చేసి అసెంబ్లీలో ఆమోదం తీసుకుం ది. వాటికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ప్రస్తుతం రెండు బిల్లులు కేంద్రం పరిధిలో పెండింగ్‌లో ఉన్నాయి. కానీ, సీఎం రేవంత్‌రెడ్డి లోకల్ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుచేసి తీరుతామని హామీ ఇచ్చారు.

## పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వద్దు

మొదటి పేజీ తరువాయి

సారించాలని సూచించారు. అనంతరం జీహెచ్ఎంసీ అధికారులు నగరంలో తాగునీటి సరఫరా, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనుల పురోగతి గురించి సీఎంకు వివరించారు.సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎం సెక్రటరీ మాణిక్‌రాజ్, హెచ్ఎండీఏ ఎంఏయూడీ సెక్రటరీ ఇలంబర్తి, హెచ్ఎండీఏ డిస్ట్రిక్ట్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ కే శశాంక, జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈవీ నర్సింహారెడ్డి, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పాల్గొన్నారు.

వారికి 4 రోజుల ముందే రేషన్..

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి: వృద్ధులు, దివ్యాంగులకు రేషన్ డోర్ డెలివరీపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూలై నెల రేషన్‌ను వారికి 4 రోజులు ముందుగానే ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో గురువారం నుంచే వారికి రేషన్ అందించనున్నారు. సమాచార లోపం వల్ల ఈ నెలలో వృద్ధులు, దివ్యాంగులు రేషన్ డిపోలకు వచ్చారు. ఈ నేపథ్యంలో ఎదురైన సమస్యల దృష్ట్యా ముందుగానే డోర్ డెలివరీ చేయాలని ప్రభుత్వం సంబంధిత అధికారులకు, డీలర్లకు ఆదేశాలు జారీ చేసింది.

# పీ4 విధానంపై సమీక్ష..

అమరావతి: పేదరికం నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకువచ్చిన పీ4 విధానం అమలుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మార్గదర్శుల గుర్తింపు, బంగారు కుటుంబాల ఎంపిక అంశాలపై సమీక్షించారు. పీ4 విధానంలో మేలు చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19,15,771 బంగారు కుటుంబాలను గుర్తించామ.. వారిలో ఇప్పటి వరకు 87,395 కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని అధికారులు వివరించారు. సమాజంలో చాలామంది ఏదో ఒక రూపంలో పేదలకు సాయం చేసేందుకు ఆసక్తిగా ఉన్నారని, అలాంటి వారికి పీ4ను వేదికగా మార్చాలని సీఎం అన్నారు. మార్గదర్శులుగా ఉండేవారిని సంప్రదించేందుకు.. బంగారు కుటుంబాలను వారితో అనుసంధానం చేయడంపై మరింత దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు."ఈ కార్యక్రమాన్ని నిత్యం మోనిటరింగ్ చేసేందుకు కాల్ సెంటర్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది. మార్గదర్శులుగా ఉండాలనుకునే వారికి అవసరమైన సమాచారాన్ని, గైడెన్స్ ఇచ్చేలా వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. మార్గదర్శులతో బంగారు కుటుంబాలను అనుసంధానించిన తర్వాత అంతకు ముందు వారి పరిస్థితి, బంగారు కుటుంబంగా ఎంపికైన తరువాత వారి జీవన ప్రమాణాలను తెలుసుకునేందుకు సర్వేలను కూడా నిర్వహించాలి. కార్యక్రమం అమలుపై విధిగా ఆడిటింగ్ నిర్వహించడం, మూడు నెలలకు ఒకసారి సమీక్షించడంతోపాటు పీ4 ప్రభావాన్ని నివేదిక ద్వారా ఎప్పటికప్పుడు మార్గదర్శులకు కూడా అందించాలిపారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలు, సెలబ్రిటీలు, ఉన్నత వర్గాలవారితో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి పీ4 కాన్సెప్ట్‌ను వివరించి.. వారిని మార్గదర్శులుగా ఉండేందుకు ఆహ్వానించాలి. ఈ కార్యక్రమానికి మార్గదర్శుల భాగస్వామ్యం పెంచేందుకు టాప్ 100 కంపెనీలకు చెందిన సీఈవోలు, సీవోవోలు, సీఎఫ్‌వో, ఎండీలు, ఛైర్మన్‌లతో నేరుగా నేనే మాట్లాడి పిలుపునిస్తా. దీంతో పాటు దేశవిదేశాల్లో ఉన్న తెలుగువారితో వర్చువల్ విధానంలో సమావేశమై కార్యక్రమ ప్రాధాన్యత, ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించి మార్గదర్శులుగా ముందుకొచ్చేందుకు వారిని ఆహ్వానిస్తా. ఎన్ఆర్ఐలను పీ4

## అణు మాత్రం ఉపేక్షించం

వాషింగ్టన్/టెల్ అవీవ్/ టెహ్రాన్: మానవాళికి హాని కలిగించే అణు కార్యక్రమాన్ని ఎంత మాత్రం ఉపేక్షించేది లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం పేర్కొన్నారు. ఇరాన్ తన యురేనియం శుద్ధి కార్యక్రమం నిర్వహించినా..అణ్వాయుధాలను ప్రోత్సహించినా.. మరోసారి దాడులు చేయడానికి వెనుకాడబోమని ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు.అయితే ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ విదేశాంగ మంత్రి ఇస్మాయిల్ బఘాయా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'అమెరికా జరిపిన దాడులతో మా అణు కేంద్రాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దాని వ్యవస్థను రూపొందించుకునేందుకు మాకు చాలా సమయం పట్టనుంది. మాపై చేసిన దాడికి అమెరికా నష్టం పరిహారం చెల్లించాలి లేదంటే ఐక్యరాజ్యసమితిలో ఫిర్యాదు చేస్తాం' అని తెలిపారు.అంతకుముందు ఇరాన్‌లో అణు కేంద్రాలను ధ్వంసం చేయడంపై సామాజిక మాధ్యమం 'ట్రూత్'లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ఆగాలని ఇజ్రాయెల్, ఇరాన్ సమానంగా కోరుకున్నాయన్నారు. ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలు, అణు సామర్థ్యాలను ధ్వంసం చేయడం తనకు దక్కిన గొప్ప గౌరవమన్నారు.ఆ తర్వాతే యుద్ధాన్ని ఆపినట్లు తెలిపారు. ఇరాన్‌లో ప్రభుత్వం మారాలని తాను కోరుకోవడం లేదన్నారు. అన్ని సమస్యలు త్వరలోనే సద్దుమణుగుతాయని, పాలన మారడం వల్ల గందరగోళ పరిస్థితులు నెలకొనే అవకాశముందన్నారు. దాడుల్లో ఇరాన్‌కు నష్టం తక్కువే: అమెరికా ఇంటెలిజెన్స్‌ఇజ్రాయెల్‌తో జరిగిన యుద్ధంలో ఇరాన్‌కు జరిగిన నష్టం గురించి పెంటగాన్‌కు చెందిన డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (డీఐఏ) ఒక నివేదికను విడుదల చేసింది. అమెరికా ఇరాన్‌పై చేసిన దాడుల్లో నష్టం పరిమితంగానే ఉందని నివేదికలో పేర్కొనడం గమనార్హం. ఇరాన్‌లోని ఫోర్డో, నతంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలపై అమెరికా బీ–2 స్పిరిట్ బాంబర్లతో భారీ దాడులకు పాల్పడింది.తమ దాడుల్లో అణు కేంద్రాలు పూర్తిగా నాశనమయ్యాయనిఅయితే నివేదికలో మాత్రం అందుకు వ్యతిరేక కథనాలు ఉన్నాయి. అమెరికా దాడులు చేసిన వాటిలో ఫోర్డో, నతంజ్‌లు పూర్తిగా నాశనం కాలేదని పేర్కొంది. యురేనియం శుద్ధి చేసేందుకు ఉపయోగించే సెంట్రిఫ్యూజ్‌ల వంటి కీలక పరికరాలను ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్మూలించిన యుద్ధ పైలట్ల ధైర్య సాహసాలను అప్రతిష్ఠపాలు చేసే ప్రయత్నంగా పేర్కొంది. 30 వేల పౌండ్ల కలిగిన 14 బాంబులను కచ్చితమైన లక్ష్యాలపై వేస్తే ఎంత నష్టం జరుగుతుందో అందరికి తెలుసని, ఆ అణు స్థావరాలన్ని ధ్వంసమయ్యాయని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలినా లీవిట్ పేర్కొన్నారుఇంటెలిజెన్స్ నివేదికపై ట్రంప్ స్పందించారు. సైనిక దాడుల తీవ్రతను తగ్గించేందుకు కొన్ని వార్తా సంస్థలు చేస్తున్న దుష్ప్రచారమని తెలిపారు.

# చీకటి అధ్యాయానికి 50 ఏళ్లు

'..ఢిల్లీ: దేశంలో అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి నేటితో 50 ఏళ్లు పూర్తవుతోంది. ఈసందర్భంగా ఆ నాటి రోజులను గుర్తుచేసుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆ కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నాటి దురాగతాలను భారతీయులెవరూ ఎన్నటికీ మర్చిపోలేరని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఎమర్జెన్సీ రోజుల్లో తన ప్రయాణాన్ని వివరించే ఓ పుస్తకం రానున్నట్లు ప్రధాని ప్రకటించారు. 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో ఈ పుస్తకాన్ని తీసుకొస్తున్నారు."ఎమర్జెన్సీ విధించిన సమయంలో నేను ఆర్ఎస్ఎస్‌లో యువ ప్రచారక్‌గా పనిచేస్తున్నా. అత్యయిక స్థితికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమం.. నాకు ఎన్నో పాఠాలు నేర్పించింది. అనుభవాలను మిగిల్చింది. మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను ఈ ఉద్యమం పునరుద్ఘాటించింది. అదే సమయంలో ఎంతోమంది రాజకీయ ప్రముఖుల నుంచి నేర్చుకునే అవకాశం కల్పించింది. ఆ అనుభవాల్లో కొన్నింటిని సమీకరించి 'బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్' పుస్తక రూపంలో తీసుకొస్తోంది. 'ది ఎమర్జెన్సీ డైరీస్' అత్యయిక స్థితి నాటి రోజుల్లో నా ప్రయాణాన్ని వివరిస్తుంది. ఎన్నో జ్ఞాపకాలను గుర్తుచేస్తుంది" అని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ పుస్తకానికి మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ ముందుమాట రాశారు. దీన్ని బుధవారం సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా విడుదల చేయనున్నారు.ఎ ప్రజాస్వామ్యాన్ని నిర్బంధించి.ఈసందర్భంగా ఎమర్జెన్సీకి కారణమైన నాటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రధాని విమర్శలు గుప్పించారు. "దేశ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిన ఎమర్జెన్సీ విధించి నేటికి 50 ఏళ్లు పూర్తయ్యాయి. దీన్ని 'సంవిధాన్ హత్య దివస్'గా నేడు ప్రజలు గుర్తుంచుకోనున్నారు. యాభై ఏళ్ల క్రితం ఇదే రోజున భారత రాజ్యాంగ విలువలను పక్కన పెట్టి, ప్రాథమిక హక్కులను అణచివేసి, పత్రికా స్వేచ్ఛను కాలరాసి.. ఎంతోమంది రాజకీయ నేతలు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, సామాన్య పౌరులను జైలుకు పంపించారు. ఆ సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నిర్బంధానికి గురిచేసింది.

# గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసాపై సంబురాలు







తెలుగు వెలుగు ప్రతినిది

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకంఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతన్నల మన్ననలను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి, తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేసింది.. అంటే ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి అలాగే తెలంగాణ మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ అభినందనలు తెలిపారుఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు లోక్ సభ పక్షనేత శ్రీ రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మరియు మంత్రి వర్గానికి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన, రైతుల పక్షాన ప్రత్యేకమైన అభినందనలు మరియు ధన్యవాదాలు తెలుపుతూ టపాసులు పేల్చి పాలాభిషేకం చేశారు. గుమ్మడిదల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారుల

## పుట్టినరోజు సందర్భంగా
# పాఠశాలలో పుస్తకాల బహుకరణ



తెలుగు వెలుగు ప్రతినిధి

(ఏర్గట్ల మండలం) ఏ ర్గట్ల మండలం నిజామాబాద్ జిల్లా స్థానిక ప్రభుత్వ పాఠశాల తడపాకల్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కవిత గారి కుమారుడు ఫణీంద్ర పుట్టినరోజు సందర్భంగా, పాఠశాలలో ఒక ప్రత్యేక పుస్తకాల వితరణ కార్యక్రమాన్ని ఈరోజున నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగు ,ఇంగ్లీష్ కి సంబంధిన 4000 రూపాయల విలువ గల చూచి వ్రాత పుస్తకాలను సొంత ఖర్చుతో తెప్పించి విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంలో ప్రధానోపాధ్యాయులు కవిత మాట్లాడుతూ, విద్యార్థుల్లో చదువుపట్ల ఆసక్తిని పెంపొందిం చేందుకుచదువు జీవితాన్ని మలుపుతిప్పే శక్తిగా పనిచేస్తుందని పిల్లల భవిష్యత్తు మెరుగుపడాలంటే చదువుపట్ల ప్రేమ పెరిగాలి అని అందుకు ఈరోజు మా కుమారుని పుట్టినరోజు గుర్తుగా పిల్లలకు ఉపయోగపడేలా స్మరణీయంగా ఉండేందుకు ఈ కార్యక్రమం నిర్వహించాం," అని అన్నారుఅలాగే %్రూ=ుఖ% ఏర్గట్ల మండల అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమానికి హాజరై ఇతర పాఠశాలలకు,అలాగే గ్రామ ప్రజలకు, గ్రామం లో స్థిరపడిన యువకులకు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా చదువుకున్న బడికి సేవ చేసే దృక్పథం ఉన్న వారందరికీ స్ఫూర్తిదాయకమయ్యేలా ఉందని నిత్యజీవితంలో ఇలా పాఠశాల అభివృద్ధికి తోడ్పడేటువంటి మంచి పనులలో అందరూ ముందుండాలని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజయ్, శ్రావణి, సుధాకర్, చక్రపాణి, రవి పాల్గొన్నారు

## పారిశ్రామిక వేత్తల లాభాల కోసమే 4 లేబర్ కోడ్‌లు



తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట

పారిశ్రామిక వేత్తల లాభాలు కోసమే కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేసేందుకే నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. జుల్కై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు స్థానిక ఎంఈఓ కి అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మిక వర్గం ఆందోళన చేస్తుంటే అవి పట్టించుకోకుండా కోరలు లేని లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చి కార్మిక వర్గానికి ఉన్న హక్కులను కాలురాసే విధంగా ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేసే స్కీం వర్కర్స్ మధ్యాహ్న భోజనం లాంటి కార్మికులను ఈపీఎఫ్ ఈఎస్ఐ లాంటివి ఈ లేబర్ కోడ్‌లలో అనుమతించకపోవడం చాలా అన్యాయమని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులకై పోరాడేందుకు లేకుండా ఈ కోడ్‌లు ఉన్నాయని ఈ చర్యలు కార్మిక వర్గానికి ఉరి తాళ్ళుగామిగులుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సీత, పద్మ, రాములమ్మ, కనక, శిరీష, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల రాంపూర్ లో క్రికెట్ టోర్నమెంట్



తెలుగు వెలుగు ప్రతినిధి (ఏ ర్గట్ల మండలం) నిజామాబాద్ జిల్లాఈ రోజు ఏర్గట్ల మండలం కేంద్రములో ఏర్గట్ల క్రికెట్ క్లబ్ క్రీడాకారులకు సుమారు పది వేయిల విలువ గల 13 టి షర్టు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ అంద చేసారు. తాళ్ల రాంపూర్ లో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతు న్నందున ఏర్గట్ల క్రికెట్ టీమ్ ఫైనల్ కు వచ్చిన సందర్భముగా టీ షర్టులు ఇవ్వడం జరిగిందని, ఏర్గట్ల గ్రామానికి పేరు తెచ్చే ప్రతి యూత్ ను క్రీడాకారులను ప్రోత్సహించాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని శివకుమార్ అన్నారు. ఏర్గట్ల మండల కేంద్రంలో ఆటలు ఆడటానికి ఒక్క ఆట స్థలము కూడా లేదని దీనికి సంబం ధించి ప్రభుత్వానికి ప్రతిపాదన చేసి పంపి స్థలం కొనడానికి నిధులు మంజూరు చెయ్యటానికి కృషి చేద్దామని అన్నారు.

# మళ్ళీ కెసిఆర్ రావాలి:మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్



– సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

రాయికోడ్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారి సమక్షంలో బి ఆర్ ఎస్ లో చేరారు. ప్రశాంత్ పాటిల్ కు ఖండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. జిల్లా సీనియిర్ నాయకుడు జైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్ తో పాటు పలు గ్రామాల మాజీ సర్పంచ్ లు మాజీ ఎం పి టి సి లు సీనియర్ నాయకులు పాల్గొన్నారుఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతు.. రేవంత్ రెడ్డి 18 నెలల పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైంది. మళ్ళీ కెసిఆర్ రావాలి.. కావాలి అంటున్నారు.. మల్ల పదేండ్ల దాకా కాంగ్రెస్ పార్టీ విత్తనం కూడా పుట్టకుంట చేసిండు రేవంత్ రెడ్డి. అబద్ధాల్లో సీఎం రేవంత్ రెడ్డికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీపడుతున్నాడు. కాంగ్రెస్ 18 నెలల్లో చేసింది ఏమీ లేదు. కేసీఆర్ కిట్టు బందు, బతుకమ్మ చీరలు బందు, గ్రామపంచాయతీలో ట్రాక్టర్లకు డిజిల్కు డబ్బులు లేక బందు పెట్టిర్రు. మాటలు ఎక్కువ చేతలు తక్కువ. పోయిన వానకాలం రైతుబంధు ఎగ్గొట్టిండు, పోయిన యాసంగి రైతుబంధు ఎగ్గొట్టిండు రేవంత్ రెడ్డి. ముక్కు నేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలి రేవంత్ రెడ్డి. 15000 రైతుబంధు ఇస్తానని 12,000 ఇచ్చినందుకు క్షమాపణ అడుగు. రైతుబంధు సృష్టికర్త కేసీఆర్. దేశానికి రైతుబంధును పరిచయం చేసింది కేసీఆర్. 11 సార్లకు మొత్తం 80 వేల కోట్ల రూపాయలు రైతుబంధు కింద రైతులకు అందించారు కేసీఆర్. 12 వేల రూపాయలు ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది. పోయిన వానకాలం, యాసంగి రైతుబంధు వేయకుండా. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదాం అంటున్నాడు ఎక్కడికి రమ్మంటావో చెప్పు నేను సిద్ధం. కాంగ్రెస్ ఓట్లకు ఓట్లకు రైతుబంధు ఇస్తే, నాట్లకు నాట్లకు మధ్యలో రైతుబంధు వేసింది కేసీఆర్. కేసీఆర్ రైతుబంధు ప్రారంభించిన నాడు ఓట్లు ఉండేనా. కేసీఆర్ గెలిచిన తర్వాత రైతులకు ఏం చేస్తే బాగుంటుందని ఆలోచించి రైతుబంధు పథకం తెచ్చారు గాని ఓట్ల కోసం చేయలేదు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇస్తానని చెప్పి ఎగబెట్టింది నువ్వు. కేసీఆర్ 2018లో గెలిచిన తర్వాత లక్ష రూపాయలు కల్యాణ లక్ష్మి ఇచ్చాడు. మహేష్ కుమార్ గౌడ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు. ఇది మీకు మాకు ఉన్న తేడా. జూట 1 రేవంత్ రెడ్డి జూట 2 మహేష్ కుమార్ గౌడ్.. కేసీఆర్ కిట్టు లేదు, సూది లేదు, మందు లేదు. కాలేజీలో విద్యార్థులకు 20 నెలల నుండి ఫీజు రీయింబర్స్ మెంటు లేదు.మీ చిల్లర ఉపన్యాసాలు ప్రజలు నమ్మరు..లోకల్ బాడీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదు ఓడిపోతామని భయంతోనే కదా మహేష్ కుమార్ గౌడ్. బనకచర్ల గురించి కాంగ్రెస్ పార్టీకి మాట్లాడి నైతిక హక్కు లేదు. కాంగ్రెస్ పార్టీ 18 నెలల పాలనలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేశారా ఒక్కెకరాకు నీళ్లు ఇచ్చారా కేసీఆర్ ఎన్నో ప్రాజెక్టులు పూర్తి చేశారు. ఎన్నో పెండింగ్ ప్రాజెక్ట్ లను నిర్మించారు.. రైతులకు అండగా నిలిచిన పార్టీ, రైతుల పార్టీ, బీఆర్ఎస్ పార్టీ. అన్ని పంటలకు బోనస్ అన్నావ్ ఎగ్గొట్టావ్.. రుణమాఫీ ఏ ఊర్లో పూర్తిగా జరిగిందో చెప్పు. 50% రుణమాఫీ కూడా పూర్తి చేయలేదు. కేసీఆర్ ఉన్నప్పుడు ఏ రోజు ఎరువుల కొరత రాలేదు. ఇప్పుడు మీ పాలనలో జనుము, జీలుగు విత్తనాల ధరలు పెంచి దొరకని పరిస్థితి చేశారు. కనీసం రైతులకు విత్తనాలు సరఫరా చేయడం చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఏ టీవీలో కూర్చుందామో చెప్పు. ఎక్కడ మాట్లాడుతామో చెప్పు. నేను సిద్ధం. నువ్వు వస్తావా పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్. అసెంబ్లీ పెట్ట చేతగాక పారిపోతున్నారు. వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ పార్టీ నిలదీస్తుందని భయంతో పారిపోతున్నారు. 40 రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించండి దమ్ముంటే. మీకు మా బీఆర్ఎస్ కార్యకర్త సరిపోతాడు సమాధానం చెప్పడానికి. కచ్చితంగా మళ్ళీ ఎన్నికల్లో గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమే..రేవంత్ రెడ్డి పూర్తి అయిదు సంవత్సరాలు అధికారంలో ఉండాలి. 20 ఏళ్ల దాకా కాంగ్రెస్ పార్టీ రాదు. కార్యకర్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటా. మళ్లీ సర్పంచ్, మండల, జిల్లా పరిషత్తులు గెలవాలి.అందరం కలసి ఐక్యత తో ముందుకు పోదాం.

# ఫాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట

మండల పరిధిలోని మండలపల్లిలో బుధవారం జరిగిన ఫాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. బైబిల్ మిషన్ చర్చి ప్రార్ధనా మందిరంలో జరిగిన కార్యక్రమానికి సంఘస్థుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే





జారె క్రైస్తవుల ఐక్యత ఆధ్యాత్మిక సేవల ప్రాధాన్యత గురించి మాట్లాడి చక్కని సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా జారె క్రైస్తవ సోదరులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సోయం ప్రసాద్, పర్వతనేని ప్రసాద్, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, చిన్నశెట్టి చిట్టిబాబు, మాజీ సర్పంచ్ మడకం రాజేష్, పాస్టర్స్ సంఘ అధ్యక్షులు, ఎస్ఐ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బొంతపల్లి గ్రామ యువకుడికి గౌరవ డాక్టరేట్









తెలుగు వెలుగు ప్రతినిధి

విష్ణు వర్ధన్ కి దొరికిన అరుదైన గౌరవం4 సంవత్సరాల కృషికి ఫలితమే ఈ డాక్టరేట్ అంటున్న విష్ణువర్ధన్గుమ్మడిదల మున్సిపాలిటీ బొంతపల్లి గ్రామానికి చెందిన విష్ణు వర్ధన్ కి నేడు గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది గత నాలుగు సంవత్సరాలుగా విజ్ఞాన దర్శిని సంస్థలో భగంగ (యాంటీ సుపరిస్టేషన్)మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడి సుమారు నాలుగు రాష్ట్రాల్లో పర్యటించి 100 కు పైగా కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ ఛత్తీస్గడ్ బార్డర్ లో గల గోండు గుడాలలో సుమారు 23 కుటీర అక్షరాభ్యాస సంస్థలను నిర్మించి 41 ప్రజా సంఘాలతో 8 మంది రిటైర్డ్ జడ్జీలతో మూఢనమ్మకాల నిర్మూలన ప్రతిపాదన పత్రాన్ని కేంద్ర రాష్ట్ర కమిటీలకు అందజేయడంలో ముఖ్యపాత్ర వహిస్తూ ఇదివరకే నాలుగు జాతీయ అవార్డులు మూడు రాష్ట్రీయ అవార్డులు అందుకున్నారు వీటిని గుర్తించిన అమెరికన్ మెరిట్ కౌన్సిల్ యూనివర్సిటీ వాళ్ళు నేడు హైదరాబాదులో గల ఏఎస్ రావు నగర్ పబ్లిక్ గార్డెన్స్ లో గౌరవ డాక్టరేట్ ని అందచేశారు ముఖ్య అతిథి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి యూనివర్సిటీ చీఫ్ మీను సింగ్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మిస్ తెలంగాణ శరత్ మెహర ప్రత్యేక ఆహ్వానితులుగా నిలిచారు

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవం



తెలుగు వెలుగు ప్రతినిధి

(ఏరుగట్ల మండలం). నిజామాబాద్ జిల్లా.అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యాతిరేక దినోత్సవం లో భాగంగా ఈనెల 20 నుండి 26 వరకు యాంటీ డ్రగ్ వారోత్సవాల్లో భాగంగా భీంగల్ ప్రాజెక్ట్ పరిధిలోని మండల కేంద్రంలో ఏర్గట్ల తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్గట్ల ఏ ఎస్ ఐ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.. డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాల గురించి వివరిస్తూ మీ చుట్టుపక్కల ఎవరైనా డ్రగ్స్ అలవాటు పడితే పోలీస్ సిబ్బందికి తెలపాలని, అలాగే డ్రగ్స్ కి బానిసలు అయినా వారు జీవితాన్ని నాశనం చేసుకుంటారని అన్నారు. డి హెచ్ ఏ డబ్ల్యు సౌమ్య మాట్లాడుతూ.. డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల విద్యార్థులకు కలిగి నష్టల గురించి వివరించారు. సరదాగా ప్రారంభమై మాదకద్రవ్యాలు ఉపయోగం అలవాటుగా మారి క్రమక్రమంగా వారి జీవితాలని నాశనం చేస్తుందని అన్నారు. మరియు విద్యార్థులకు షార్ట్ ఫిలిమ్ ద్వారా చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వతి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మునిరుద్దీన్ అంగన్వాడీ టీచర్లు చంద్రకళ సుజాత శోభ సులోచన శారద మరియు పోలీసు సిబ్బంది సుమన్,తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ షాద్ నగర్ అసెంబ్లీ
# కార్యదర్శిగా కొండేటి మహేందర్



షాద్ నగర్: షాద్ నగర్ నియోజకవర్గ బిఎస్పీ పార్టీ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. అసెంబ్లీ అధ్యక్షులు సొంటె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ దొడ్డి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండేటి నర్సింలు హాజరయ్యారు, ఈ సమావేశంలో షాద్నగర్ అసెంబ్లీ కార్యదర్శిగా కమ్మదనం గ్రామానికి చెందిన కొండేటి మహేందర్ ను ఏకగ్రీవంగా నియమించి, జిల్లా నాయకుల సమక్షంలో నియోజకవర్గ అధ్యక్షులు సొంటె శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలను అనుసరిస్తూ ప్రోటోకాల్ ను పాటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నూతనంగా అసెంబ్లీ కార్యదర్శిగా నియమితులైన కొండేటి మహేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పజెప్పిన పార్టీ పథాధికారులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శివగల ఆంజనేయులు, నాయకులు కొండేటి శరత్ చమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేతి వృత్తి వస్తువుల ప్రదర్శన



తెలుగు వెలుగు ప్రతినిధి

అమ్మకాలను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి, మంత్రులు కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ప్రతి సంవత్సరం బోనాలకు ముందు ఏర్పాటు చేసే చేతివృత్తుల మేళాలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సహకారంతో నేడు తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రక్కన 30 స్టాళ్లతో ఏర్పాటు చేసిన బిసి చేతి కులవృత్తుల వస్తువుల ప్రదర్శన, అమ్మకాలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రీ మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు మరియు యువజన శాఖ మంత్రి వర్యులుడా"వాకిటి శ్రీహరి బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.. %ఖ్రూ

# ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ లో జూన్ 30న యాదవుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దాం...

### రాజారాం యాదవ్ భేరి రామ్ చందర్ యాదవ్

తెలుగు వెలుగు ప్రతినిధి

తెలంగాణ ఉద్యమ నాయకుడు బిసి జనసభ అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవుల ఆత్మగౌరవ సభ మరియు ఇందిరాపార్క్ వద్ద ధర్నా గురించి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో యాదవుల ఆత్మ గౌరవ సభ పోస్టర్ విడుదల పత్రిక విలేకరుల సమావేశం జరిగింది. యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ మహాసభ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ తో పాటు బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని ప్రసంగించారు.జన సభ అధ్యక్షులు రాజారామ్ యాదవ్ పత్రికా విలేకరుల సమావేశంలో అందరినీ స్వాగతం పలుకుతూ యాదవ ఆత్మగౌరవ సభ లో సుధీర్ఘంగా ప్రసంగించడం జరిగింది. బీసీలకు జరిగిన అన్యాయాన్ని ఎకరు పెడుతూ మున్నూరు కాపు యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరడం జరిగింది అన్ని విధాల బీసీలకు అన్యాయం జరిగిందని సగం పదవులు బీసీలకు ఉండాల్సిన ప్లేస్ లో అగ్రవర్ణాలే ఎక్కువ మంది ఉండడం సూచనీయం యాదవులకు వెంటనే మంత్రివర్గంలో స్థానం కల్పించాలని యాదవుల జనం జనాభా ప్రాతిపదికన మంత్రివర్గంలో స్థానం కల్పిస్తూ ఎమ్మెల్సీ పదవులను మరియు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసేప్పుడు 20 పదవులు ఇవ్వాలని కోరడం జరిగింది గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో గొర్రెల మేకల పంపిణీ కార్యక్రమాన్ని రసాభాస కాకుండా వెంటనే ప్రారంభించి యాదవులకు గొర్రెల పంపిణీ చేయాలని యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి పదివేల కోట్లు బడ్జెట్లో కేటాయించి న్యాయం చేయాలని కోరడం జరిగింది స్థానిక సంస్థల ఎన్నికల్లోను అదేవిధంగా మరియు అన్ని రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ వెంటనే జీవో జారీ చేయాలని రాజారాం యాదవ్ కోరడం జరిగింది. బీసీలకు న్యాయం జరిగే వరకూ యాదవులను మున్నూరు కాపు వాళ్లను మరియు ఎంబిసి, బీసీ



కులాల ను అందరినీ కలుపుకొని ఉద్యమం చేస్తామని ఈనెల 30వ తేదీన ఇందిరాపార్క్ వద్ద రమేష్ యాదవ్ మేకల రాముల యాదవ్ గోవర్ధన్ యాదవ్ మేకల కృష్ణ యాదవ్ మరియు బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో 33 జిల్లాల నుండి బీసీలను ముఖ్యంగా యాదవులను మున్నూరు కాపులను సమీకరించి పదివేల మందితో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద పొద్దున 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ధర్నా నిర్వహిస్తామని చెప్పడం జరిగింది బీసీలకు బిసి కుల సంఘాలకు పిలుపునివ్వడం జరిగింది జాతీయ అధ్యక్షులు మేకల రాములు గారు ప్రసంగిస్తూ మంత్రివర్గంలో స్థానం కల్పించాలని నామినేటెడ్ పోస్టులు యాదవులకు ఇవ్వాలని గొర్రెల పంపిణీ కార్యక్రమం వెంటనే చేపట్టాలని యాదవ్ కార్పొరేషన్ కు 10000 కోట్లు కేటాయించాలని 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరడం జరిగింది జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ మాట్లాడుతూ యాదవులకు జరిగిన అన్యాయం బీసీలకు జరిగిన అన్యాయం తెలియజేస్తూ మంత్రివర్గంలో యాదవులకు మున్నూరు కాపులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని స్థానిక ఎన్నికల్లో సముచిత స్థానం ఇవ్వని పక్షంలో గుణపాఠం చెప్తామని కాంగ్రెస్ పార్టీ ఒకవేళ బీసీలకు, యాదవులకు అన్యాయం చేస్తే సహించబోమని చెప్పడం జరిగింది. బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి



రామచంద్ర యాదవ్ పత్రికా విలేకరులకు ధన్యవాదాలు తెలుపుతూ బీసీలకు జరిగిన అన్యాయం గత 70 సంవత్సరాల నుంచి తెల్పడం జరిగింది 42% రిజర్వేషన్ స్థానిక ఎన్నికల్లో బీసీలకు కేటాయించాలని కోరడం జరిగింది. విద్యా ఉద్యోగం ఉపాధి అన్నింట 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరడం జరిగింది యాదవులు లేని మంత్రివర్గం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గాని తెలంగాణ రాష్ట్రంలో గాని ఏర్పడలేదు ఈసారి మంత్రివర్గంలో యాదవులు లేని లోటు మీకు తెలియడం లేదా ఒకవేళ మీరు యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించకుండా నామినేటెడ్ పోస్టులు న్యాయం చేయకుండా అన్యాయం చేస్తే యాదవులు తిరుగుబాటు చేసి కాంగ్రెస్ ను నామరూపాలు లేకుండా చేస్తారని హెచ్చరించడం జరిగింది అంజన్ కుమార్ యాదవ్ లాంటి యాదవ నాయకులు పార్టీలు మారకుండా కాంగ్రెస్కు సేవ చేస్తే గుర్తింపు లేదా యాదవులందరూ ముఖ్యంగా బీసీలందరూ ఓటు వేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవేళ బీసీలకు ముఖ్యంగా యాదవులకు మున్నూరు కాపులకు అన్యాయం చేస్తే మా సత్తా ఏమిటో స్థానిక ఎన్నికల్లో చూపెడతామని రామచంద్ర యాదవ్ హెచ్చరిక చేయడం జరిగింది 30 జూన్ ఈనెల ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమం సఫలం చేయుటకు బీసీ లందరూ ముఖ్యంగా జేఏసీ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందరు పాల్గొనాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ధర్నా లో పాల్గొందామని మరియు ముఖ్యంగా యాదవ సమాజం అన్యాయం జరిగింది కాబట్టి దాన్ని సహించక 33 జిల్లాల నుండి పాల్గొని న్యాయం జరిగే వరకూ పోరాటం చేద్దామని ఈ ఉద్యమంలో యాదవులందరూ పాల్గొని సహాయ సహకారాలతో ముందుకు రావాలని న్యాయం జరిగే వరకు ఉద్యమం చేద్దామని పిలుపునివ్వడం జరిగింది. జనసభ అధ్యక్షులు రాజారామ్ యాదవ్ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మద్దతుగా బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కె సాయన్న ముదిరాజ్ శ్రీనివాస్ యాదవ్ మధు యాదవ్ శంకర్ యాదవ్ శివ యాదవ్ హరి శంకర్ యాదవ్ పెద్దలు అభిమానులు కార్యకర్తలు యాదవ జేఏసీ యాదవ సంఘాల నాయకులు మరియు బీసీ సంఘాలు పాల్గొని పత్రికా విలేకరుల సమావేశం జూన్ 30న జరిగే ధర్నా పోస్టర్ల ఆవిష్కరణ విజయవంతం చేయడం జరిగింది


# రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపిన "కాట' భారీ ర్యాలీ,

పటాన్‌చెరు నియోజకవర్గం జిన్నారంలో రైతుల సంబరాలు. ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ రైతులకు రైతు భరోసా అందించాం తెలంగాణ ప్రభుత్వానికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపిన "కాట' భారీ ర్యాలీ, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాట శ్రీనివాస్ గౌపటాన్‌చెరు నియోజకవర్గంలోని అర్హులైన





రైతులకు రైతు భరోసా నిధులు విజయవంతంగా జమ కావడాన్ని పురస్కరించుకుని, జిన్నారం గ్రామంలో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలభిషేకం చేసినపటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారుఈ సందర్భంగా మాట్లాడుతూ %"రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమణి, ఇచ్చిన మాట ప్రకారం పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన రైతుకు రైతు భరోసా నిధులు అందించామని, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందన్నారుముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి, వైద్య



ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, %ఖూ+% యువసేన సభ్యులు పాల్గొన్నారు




### సామాజిక వర్గాలను
## విభజించి పబ్బం గడుపుకుంటున్నారు..



తెలుగు వెలుగు ప్రతినిధి

ఫరూక్ నగర్ మండల బీసీ సేన అధ్యక్షురాలు జక్కుల జలజ దూసకల్ లో బీసీ మహిళ కమిటీ ఏర్పాటసామాజిక వర్గాలను విభజిస్తూ నాయకులు వారి పబ్బం గడుపుకుంటున్నారనీ బీసీ సేన కమిటీ నీ బలంగా ఉంచుదామనిఫరూక్ నగర్ మండల బీసీ సేన అధ్యక్షురాలు జక్కుల జలజ అన్నారు. బిసి సేన ఆధ్వర్యంలో దుసకల్ గ్రామ కమిటీను ఎన్నుకున్నారు. దూసకల్ అధ్యక్షులుగా వడ్డే చంద్రకళ ఉపాధ్యక్షురాలు అల్వాల్ శశికళ గౌడ్, ప్రధాన కార్యదర్శి వేనేల జ్యోతి ముదిరాజ్, కార్యదర్శి కోడి గంటి వినోద, సహాయ కార్యదర్శి హౌస్ ల వరలక్ష్మి, కోశాధికారి గంధాల సంధ్య ముదిరాజ్, ప్రచార్య కార్యదర్శి నక్క లక్ష్మమ్మ ఎన్నుకోవడం జరిగింది. రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగక పోవడానికి కారణం సామాజిక వర్గాలను విభజిస్తూ నాయకులు వారి పబ్బం గడుపుకుంటున్నారు. ఓట్లు బీసీలవి సీట్లు అగ్రవర్ణాలవి బీసీ వర్గాలలో ఆర్థిక అసమానతలు ఉండడం వల్లనే బీసీలు ఎదగలేక పోతున్నారు అని ఆవేదన వెల్లుబుచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప ప్రధాన కార్యదర్శి భూశ%శీ% నరేష్ నియోజకవర్గ బీసీ సేన మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి జిల్లా నాయకులు మేకల వెంకటేష్ దూసుకెళ్ బీసీ సేన అధ్యక్షులు హరి ప్రసాద్ ఏం శివ , ఫరక్ నగర్ అధ్యక్షులు ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్ షాద్ నగర్ టౌన్ అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్ నందిగామ మండల ఉపాధ్యక్షులు నర్సింలుమరియు దుస్కల్ గ్రామ ప్రజలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ రాజకీయ డ్రామాలు కట్టి పెట్టండి


**చౌదరిగుడ గ్రామంలోనే పోలీస్ స్టేషన్**
**జేఏసీ పేరిట ఎలక్షన్ స్టంట్**
**చౌదరిగుడ మండల కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం**
**షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణకు వినతిపత్రం సమర్పించిన మండల నాయకులు**

షాద్ నగర్: స్థానిక ఎన్నికలు సమీపిస్తున్నాయని ప్రజల్లో ఆదరణ పొందేందుకు కొన్ని పార్టీల నాయకులు లేనిపోని అలజడులు సృష్టించి "కొత్త డ్రామాలకు" తెరతీసారని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం చౌదరిగూడ మండల కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామం నుండి ప్రభుత్వ కార్యాలయాలను తరలిస్తున్నారని తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జెఎసి ఏర్పాటు చేసి అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు రాజు, కొందుర్గు ఉమ్మడి మండలాల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఓబిసి




తాలూకా చైర్మన్ చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ బసవరాజ్, గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్, గుంజల్పహాడ్ మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చంద్రబాబు తదితర నాయకులు బుధవారం షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఎసిపి) ఎస్. లక్ష్మీనారాయణను కలుసుకున్నారు. ఈ సందర్భంగా చౌదరి గూడెం పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాన్ని తమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనుకున్న విధంగానే గ్రామంలోని ఏర్పాటు చేయాలని ఎక్కడికి తరలించాల్సిన అవసరం లేదని ఈ వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఏసిపి ఉన్నతాధికారులకు తెలియజేస్తానని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మండలంలో కొంతమంది రాజకీయ పబ్బం గడుపుకునే విధంగా జేఏసీ పేరుతో ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని విమర్శలు గుప్పించారు. ఆలు లేదు చూలు లేదు అల్లుడు పేరు ఇంకేదో అన్నట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గతంలో తమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పోలీస్ స్టేషన్ విషయంలో స్పష్టమైన వైఖరి తెలియజేశారని పోలీస్ స్టేషన్ ఎక్కడికి తరలి వెళ్లదని చౌదరిగుడా గ్రామంలోనే భవనం ఉంటుందని గతంలో ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే సర్పంచ్, ప్రాదేశిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండలంలో వాస్తవ విరుద్ధమైన అంశాన్ని ఎన్నుకొని ప్రజలను పోగుచేసి రాజకీయ డ్రామాలు సృష్టించి పబ్బం గడుపుకుందామని ప్రయత్నిస్తున్నారని తెలియజేశారు. ఇలాంటి ఆటలు కట్టిపెట్టాలని కోరారు. తమకు అనుకూలమైన వారిని ఎగేసుకొని జేఏసీ అంటే ప్రజలు నమ్మబోరని హితవు పలికా

## గుమ్మిర్యాల్ గ్రామంలో చైన్ స్నాచింగ్ కలకలం



తెలుగు వెలుగు ప్రతినిధి (ఏరుగట్ల మండలం) ఏర్గట్ల:

మండలంలోని గుమ్మిర్యాల గ్రామంలో పట్టపగలు చైన్స్ స్నాచింగ్ కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన నేరెళ్ల సాయవ్వ ( 60) వృద్ధురాలు మధ్యాహ్నం 2:30ప్రాంతంలో తన ఇంటి ఆరు బయట సేద తీరుతుండగా బైక్ పై వచ్చిన ఇద్దరు దుండగులు ఒకరు బైక్ పై ముందుకెళ్లగా వెనకాల కూర్చున్న వ్యక్తి కొద్ది దూరం నుంచి నడుచుకుంటూ వచ్చి నేరెళ్ల సాయవ్వ మెడలో నుంచి రెండున్నర తులాల బంగారు గొలుసు అపహరించుకుని బైక్ పై పరారయ్యారు. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో వృద్ధురాలు అరుస్తుండగా యువకుడు దుండగులను కొద్ది దూరం వెంబడించిన ఫలితం లేకపోయింది. పోలీసులకు సమాచారం తెలపడంతో ఏర్గట్ల ఏఎస్ఐ లక్ష్మణ్ నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తమ న్యాయమైన డిమాండ్ల కోసం వెలిజర్ల వెంకటేశ్వర హేచరీస్ (ఈపీపీ) పరిశ్రమ ఎదుట కార్మికులు ఆందోళన

**గత 9 రోజులుగా ధర్నా. పట్టించుకోని యాజమాన్యం.**

రంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

ఫరూక్ నగర్ మండలం , వెలిజర్ల గ్రామంలో గల వెంకటేశ్వర హేచరీస్ (ఈపీపీ) పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు తమకు దక్కాల్సిన హక్కులను యాజమాన్యం కాల రాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, తమ న్యాయమైన డిమాండ్ల కోసం గత 9 రోజులుగా పరిశ్రమ ఎదుట ధర్నా చేపట్టారు. శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని, న్యాయ పరమైన డిమాండ్లను నెరవేర్చాలని కార్మికులు కోరుతున్నారు. గత సంవత్సరం డిమాండ్లను నెరవేర్చాలని నిరసన చేపట్టగా. అప్పుడు నామమాత్రంగా హామీ ఇచ్చి నేటికీ నెరవేర్చకపోవడంతో గత 9 రోజులుగా పరిశ్రమ ఎదుట నిరసన కార్యక్రమాన్ని



చేపడుతున్నామని కార్మికులు పేర్కొన్నారు. డిమాండ్లు ఏవీ కొత్తవి కావని, ప్రతి సంవత్సరం కనీసం 300 సర్వీస్ బెనిఫిట్స్ పెంచాలి.అని, 25 శాతం ఇంక్రిమెంట్ అమలులోకి రావాలి.అని, అలాగే, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక్కోసారి గ్రేడ్ చేంజ్ కావాలి అని, ఇవన్నీ కార్మికుల మౌలిక హక్కులే అని పేర్కొన్నారు. సీనియార్టీ ఉన్నా,తమకు దక్కాల్సిన హక్కులు దక్కడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు ప్రతి కార్మికుడికి 15 నుండి 30 సంవత్సరాల పైగా సేవా అనుభవం ఉన్నప్పటికీ తమకు న్యాయం కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏటా శ్రమించి సంస్థ అభివృద్ధిలో భాగస్వాములం అయ్యాం. కానీ ఇప్పుడు కంపెనీ యాజమాన్యం మా కష్టాన్ని పట్టించుకోవడం లేదని తెలిపారు. శాంతియుతంగా సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నాం, కానీ సంస్థ యాజమాన్యం తమ పలుకుబడితో పోలీసులను ఉపయోగించి మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తోందని కార్మికులు ఆరోపించారు. తాము చర్చలకు ఎల్లప్పుడూ సిద్ధమేనని, కానీ సమస్యలపై స్పందించకుండా కాలయాపన చేయడం బాధాకరమని పేర్కొన్నారు. తమ డిమాండ్లపై యాజమాన్యం వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని, లేకపోతే నిరసనలు మరింత ఉధృతం చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు.

# ఓరి నీ దుంప తెగ.. ఎవర్రా మీరంతా..!?

### ఫోన్ ట్యాపింగ్ పై షాద్ నగర్ లో రాజకీయం గరం.. రాష్ట్రవ్యాప్తంగా 40 వేల ఫోన్లు టాపిక్

తెలుగు వెలుగు ప్రతినిధి

చివరికి సొంత పార్టీలోనూ ఫోన్ ట్యాపింగ్ అసలు విషయం తెలిసి ఆశ్చర్యపోతున్న నాయకులు.. శత్రు దేశం పాకిస్తాన్ కూడా ఇలా చేయలేదేమో...? ఈ రాద్ధాంతంతో అసలు ఒరిగిందేమిటి..? ఉన్నదీ పాయే.. ఉంచుకున్నదీ పాయె..? వెల్లువెత్తున్న విమర్శలకు సమాధానం ఉందా..? ఈ వ్యవహారంపై గుర్రుమంటున్న అ స్మదీయ, తస్మదీయ పార్టీ నాయకులు.. ఎవరేమనుకుంటున్నారో.. ఏం చేస్తున్నారు.. మనసులో మాట వినే పాడు ఆలోచన.. నటుడు బ్రహ్మానందం నటించిన సన్నివేశాలు గుర్తుకు వచ్చే కథాంశంరాజకీయం అన్నాక అస్మదీయులు ఉంటారు.. తస్మదీయులు ఉంటారు.. అవతలి వ్యక్తులు ఏం చేస్తున్నారు? తెలుసుకోవాలనే ఆతృత ఉంది అనుకుంటే అందులో అర్థం ఉంది.. కానీ చివరికి సొంత వాళ్ళు, తన పార్టీ నాయకులను కూడా టార్గెట్ చేసిన ఘనత గత పాలకులు, అధికారులు దక్కించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 వేలకు పైగా ఫోన్లు ట్యాపింగ్ జరిగినట్లు తాజాగా ఎఫ్ఎస్ఎల్ నివేదిక ద్వారా సెట్ చేతుల్లోకి కీలక ఆధారాలు వచ్చినట్లు స్పష్టం అవుతుంది. ప్రస్తుతం ఈ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న ప్రభాకర్ రావు ఆదేశాలతోనే ఈ వ్యవహారం జరిగినట్లు స్పష్టమవుతుంది. విచారణలో కూడా ఆయన ఈ విషయాన్ని ఒప్పుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. విచిత్రం ఏమిటంటే సంచలనం సృష్టించిన ఈ వ్యవహారంలో సొంత పార్టీ నాయకుల ఫోన్లు కూడా ట్యాపింగ్ కు గురయ్యాయి. ఇది సర్వత్రా చర్చనీయాంశంగా మారగా ఈ పార్టీ వ్యవహారంపై సొంత పార్టీ నాయకులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో కూడా ఎంతోమంది నాయకుల ఇతర వర్గాల ఫోన్లు ట్యాపింగ్ చేశారన్న సమాచారం రాజకీయ కలవరానికి గురిచేసింది. ఎప్పుడు లేని విధంగా ఈ కొత్త పాడు ఆచారంపై మండిపడుతున్నారు. రాజకీయంగా ఎదగాలంటే ఇంతకన్నా వేరే దారి దొరకలేదా అప్రాచ్యపు వెదవలు అని తిడుతున్నారు.



వెనకటికి ఒకడు తన గురించి ఎవరు ఏమనుకుంటున్నారు ఏం చేస్తున్నారు అని తెలుసుకోవడానికి ఓ స్వామీజీని ఆశ్రయిస్తే ఆ తర్వాత అతని ఇచ్చిన వరంతో ఎన్ని చిక్కులు ఎదుర్కొన్నాడు.. ఎంత అవివేకంగా వ్యవహరించాడు తెలిపే కామెడీ సన్నివేశాలు పండించిన హాస్యనటుడు బ్రహ్మానందం సినిమా ఇప్పుడు అక్షరాల వీళ్లకు సరిపోయిందని మరికొందరు అంటున్నారు. అబ్బే ఈళ్లు మారరండి.. విధానాలు మార్చుకొంగ్రా అంటే అబ్బే మేము మారం.. ఇలాగే ఉంటాం.. అంటే ఎవడికి నష్టం.. మహేష్ బాబు సినిమాలో డైలాగు తరహాలో ఎన్ని విమర్శలు వచ్చినా రాష్ట్రంలో గత పాలకులు ఈ వ్యవహారంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించింది. బహుశా శత్రు దేశాలు, పాకిస్తాన్ లాంటి ప్రధాన ప్రత్యర్థులు కూడా ఈ స్థాయిలో ట్యాపింగ్లు చేసి ఉండరు. అలాంటిది ఒక పార్టీ వ్యవహారంలో ఈ రేంజ్ లో ప్రత్యర్థులను టార్గెట్ చేయడం, చివరికి సొంత వాళ్లను కూడా వదిలిపెట్టకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. ఈ వ్యవహారంపై తాజాగా మాజీ డిఎస్పి ప్రవీణ్ రావు కూడా ఈ గుట్టును విప్పినట్లు తెలుస్తోంది. 2009 నుంచి ఏడాదికి తొమ్మిది వేల చొప్పున ఫోన్ల ట్యాపింగ్ జరిగినట్లు ఓ పత్రిక కథనాన్ని ప్రచురించింది. ఈ లెక్కన ఎంతమంది సొంత వ్యవహారాలు బయటికి వచ్చాయో.. ఎన్ని కాపురాల్లో ఈ వ్యవహారం చిచ్చు పెట్టిందో.. ఎంతమంది అమాయకులకు నష్టం జరిగిందో ఊహించడం కష్టం. అప్పుడెప్పుడో రావు గోపాలరావు చెప్పినట్లు రాజకీయమంటే పక్కోడి మీద ఓ కన్నేసి ఉంచడం మాత్రమే కాదు.. పక్కలో బల్లెంలా ఉండే మనోళ్ళ మీద కూడా ఓ కన్నేసి ఉంచాలి.. అన్న రీతిలో ఈ యవ్వారం సాగింది. చివరికి సొంత పార్టీ వ్యక్తులను కూడా నమ్మలేదా అనే విమర్శ సర్వత్రా వినిపిస్తుంది.

**అంధ కూపమా.. కుంభీ పాకమా..?**

ఇలాంటి వాళ్లకు ఏం శిక్ష విధించాలి.. అంధ కూపమా.. కుంభీ పాకమా.. క్రిమిభోజనమా.. ఇవన్నీ గరుడ పురాణంలో అపరిచితుడు వేసిన శిక్షలు.. కానీ రాజకీయ పురాణంలో ఇలాంటి వాళ్లకు ఎలాంటి శిక్షలు ఉండవు.. సుదీర్ఘకాలం కొనసాగే కోర్టు కేసులతో విషయం చల్లబడిపోతుంది. కానీ నిజంగా తప్పు జరిగితే ప్రజలు మాత్రం పెదరాయుడు తరహాలో సంఘ బహిష్కరణ కాదు కానీ.. రాజకీయ బహిష్కరణ చేయడం ఖాయం. అప్పుడెప్పుడో సర్దుకుపోదాం రండి సినిమాలో ఎదుటివారి మనసులో ఏముందో తెలుసుకోవాలని ఉంది స్వామి.. అంటూ బ్రహ్మానందం వరం కోరుతాడు. ఆ వరం తర్వాత అతనికి అన్ని కష్టాలే.. ఎదుటివారి మనసులో నుంచి వినకూడని మాటలు వింటాడు. అలాగే 10 ఏళ్ల పాటు పాలించిన గత ప్రభుత్వంపెద్దలు, పోలీసు అధికారులు అవతలి పార్టీల నుంచే కాదు.. సొంత పార్టీ నుంచి కూడా తమ ఏకపక్ష నిర్ణయాల విషయంలో తిట్లు, శాపనార్థాలు తిని ఉంటుంది.. చివరికి సర్దుకు పోదాం రండి.. అని పార్టీ నాయకులను ఎన్నికల సమయంలో ప్రాధేయపడి ఉంటుంది. ఎందుకంటే గత అనుభవాలన్నీ ఇదే చెబుతున్నాయి. అంతేకాదు చాలామంది నాయకులు ఎన్నికలకు ముందు పార్టీని వీడి వెళ్లిపోవడానికి కూడా కారణం ఇదే. ఇలాంటి వ్యవహారాలు రాజకీయాల్లో పార్టీలను, నాయకులను బద్నాం చేయడానికి తప్ప ఎందుకు పనికిరావు.. అధికారం చేతిలో ఉంది కదా అని ఇలా అడ్డగోలు వ్యవహారాలకు తరలిస్తే చివరికి ఎవరు చేసిన కర్మ వారంభవించక ఎవరికైనా తప్పదన్న.. అంటూ ఊచలు లెక్కించే చోట పాటలు పాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది..ఏమంటారు.. బ్రదర్..!?

## మత్తు వదలరా...!

### డ్రగ్స్ వాడకంపై విద్యార్థుల్లో చైతన్యం




తెలుగు వెలుగు ప్రతినిధి

పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో చిత్రలేఖనం డ్రగ్స్ ఎంత ప్రమాదమో తెలియజేసిన షాద్ నగర్ పట్టణ సీఐ విజయకుమార్ విశ్వభారతి జూనియర్ కళాశాలలో డ్రగ్స్ నిర్మూలనకు కార్యక్రమం మారక ద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడి యువత వారి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అంటూ... డ్రగ్స్ వాడకాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులలో చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో షాద్ నగర్ పోలీసులు స్థానిక విశ్వభారతి జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వాడకంపై ప్రజల జీవితాల పై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలియజేసేలా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో యువత డ్రగ్స్ కు బానిసలు కాకుండా.. వారి జీవితాన్ని కాపాడుకోవాలని... డ్రగ్స్ వాడకం వల్ల యువత నాడీ వ్యవస్థ మీద వారి ఆరోగ్యం మీద ప్రభావాన్ని చూపి చనిపోయే ప్రమాదం కూడా ఉందని... దీనివల్ల వారి కుటుంబం విదినపడే అవకాశం ఉందని..కాబట్టి విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని... స్థానిక సిఐ విజయ్ కుమార్ విద్యార్థులకు తెలిపారు... ప్రస్తుతం ఈ డ్రగ్స్ వాడకం అనేది రకరకాల పద్ధతుల ద్వారా అనగా చాక్లెట్స్ రూపంలో...ఇంజక్షన్స్ రూపంలో.. పౌడర్ రూపంలో.. ఇలా వినూత్న పద్ధతుల ద్వారా పంపిణి చేయబడుతుందని..ఈ డ్రగ్స్ పంపిణీ విషయంలో మీకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు చేరవేయాలంటూ ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ విజయ్ కుమార్ తో పాటు... స్థానిక ఎస్సై ప్రణయ్ కుమార్.. కళాశాల యాజమాన్య సభ్యులు పార్థసారథి.. మధుసూదన్.. మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

### జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల వాడకం నిషేధం




గొల్లపల్లి తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా

గొల్లపల్లి మండలం మోడల్ స్కూల్ నందు మాదకద్రవ్యాల వాడకం నిషేధ వారోత్సవాలు భాగంగా ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మోడల్ స్కూల్, %గజూష్ట్రం% మల్లన్న పేట మరియు చిల్వకోడూర్ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాలు వినియోగం వల్ల కలుగు దృశప్రభావాల గురించి డ్రాయింగ్ మరియు స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గొల్లపల్లి ఎస్ఐ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి రవి %ఓజూష్ట్రం% చిల్వకోడూర్ హెడ్మాస్టర్ లక్ష్మీబాయి, మల్లన్న పేట హెడ్మాస్టర్ జమున దేవి , పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ వేణు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## అయితే హై వోల్టేజ్.. లేదంటే లోవోల్టేజ్..

### కొత్త ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేయండి.. శిల్పారామం, సిండికేట్ కాలనీవాసుల విజ్ఞప్తి..



షాద్ నగర్ తెలుగు వెలుగు ప్రతినిధి

కరెంటు ఉంటే హై వోల్టేజ్ లో.. లేదంటే లో వోల్టేజ్ లో.. మధ్య మధ్యలో కరెంటు కోతలు.. ఉన్నట్టుండి కరెంటు రావడం.. దీనితో కరెంటు వస్తువులు కాలిపోవడం.. రెండు కాలనీలలో ఇది నిత్య దృశ్యంగా మారింది. షాద్ నగర్ పురపాలక పరిధిలోని శిల్పారామం కాలనీ, సిండికేట్ కాలనీలలో పరిస్థితి ఇది. దీనిపై ఈ రెండు కాలనీలవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలకు సంబంధించి ఈ సమస్యను తీర్చేందుకు కొత్త ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ మేరకు విద్యుత్ శాఖ ఏడి కి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. కాలనీవాసులు జి. జంగయ్య, కృష్ణ కుమార్, సుధాకర్, మహేష్, మల్లేష్, రాములు, వెంకటేష్, మల్లేష్ తదితరులు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

## పోలీస్ స్టేషన్ తరలించడం మానుకోవాలి

**చౌదరిగూడ మండల బీసీ సేన అధ్యక్షులు ప్యాట జయ శ్రీకాంత్**

**రెవెన్యూ ఎన్స్పెక్టర్ కి బీసీసేన మండల అధ్యక్షురాలు ప్యాట జయశ్రీకాంత్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత**

**జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో ధర్నాలో పాల్గొన్న బీసీ సేన**

షాద్ నగర్,తెలుగు వెలుగు ప్రతినిధి

పార్టీలకు అతీతంగా జేఏసీ ఆధ్వర్యంలో ధర్నాలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉంది చౌదరిగూడ మండల బీసీ సేన అధ్యక్షులు ప్యాట జయ శ్రీకాంత్, మండల హెడ్ క్వార్టర్ నుంచి ఒక పోలీస్ స్టేషన్ బయటికి వెళుతుంది అంటే చాలా బాధాకరమైన విషయము అంతేకాకుండా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గత ప్రభుత్వం నిర్ణయించడం చాలా గర్వకారణంగా ఉంది రాజకీయంగా చూడకుండా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీస్ స్టేషన్ చౌదరిగూడ మండల కేంద్రంలో ఉండడంద్వారా చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటుంది, ఒక సమస్య వచ్చిందంటే మారుమూల గ్రామ ప్రజలు వచ్చి కంప్లైంట్ ఇవ్వాలంటే గ్రామానికి దూరంగా పోలీస్ స్టేషన్ ఉంటే ఇబ్బందికరంగా ఉంటుంది అదే అన్ని గ్రామాలకు దగ్గరలో అందుబాటులో పోలీస్ స్టేషన్ ఉంటే తమ సమస్యలు చెప్పుకోవడానికి అందుబాటులో ఉంటుంది, చౌదరిగుడా మండల కేంద్రం ఎంతో కృషిచేసి మండలం సాధించుకోవడం జరిగింది ఇప్పుడిప్పుడే డెవలప్ అవుతున్న మండల కేంద్రం నుంచి ప్రభుత్వ కార్యాలయాలు తరలి వెళ్లడం అనేది చాలా బాధాకరమైన విషయము ప్రభుత్వ భూమి




39 గుంటలు కేటాయించి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కార్యాలయాన్ని వదిలిపెట్టి ఇంకొక దగ్గర కార్యాలయాలు పెట్టడం సరైన పద్ధతి కాదు బీసీ సేన అనేది ప్రజల క్షేమం కోరుతుంది దయచేసి పోలీస్ స్టేషన్ను మండల కేంద్రంలోనే ఉండడం సరైన నిర్ణయం అని తెలియజేయడం జరుగుతుంది, జెఏసి ఆధ్వర్యంలో బీసీ సేన వచ్చి సపోర్ట్ చేయడం చాలా సంతోషకరమైన విషయం ప్రజల సంక్షేమం కోసం బీసీ సేన ఎంతవరకైనా ముందుకెళ్తుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాల్గొన్నవారు, షాద్నగర్ నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు చెన్న బాల్రాజ్,ప్యాట శ్రీకాంత్, బోయ చెన్నయ్య, జిల్లేడు చౌదరిగూడ మండల కోశాధికారి కే సంధ్య, కొందుర్గు మండల మహిళ ధ్యక్షురాలు వీరపురం అనిత గౌడ్, జిల్లేడు గ్రామ అధ్యక్షురాలు, ఈ కమలమ్మ, కార్యదర్శి లక్ష్మమ్మ, గ్రామ కోశాధికారి ఇల్లటం లక్ష్మి, కార్యవర్గ సభ్యులు ఇలిటం రమేష్, ఇలిటం సునీత, శశికల, సాగర్ బాలమణి చౌదరిగూడ గ్రామ అధ్యక్షురాలు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు బీసీ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం గంగా పూజలు ..!

**- మహిళల ప్రత్యేక అర్చన**



జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూన్ 25

ఝరాసంగం: వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుతూ ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జహీరాబాద్, కుప్పానగర్, అల్లిపూర్, మాచ్నూర్ తదితర గ్రామాలకు చెందిన మహిళలు ఈ గంగా పూజలో పాల్గొన్నారు. మహిళలు రాగి కలశాలలో నీటిని నింపి ఊరేగింపుగా బయలుదేరారు. ఊరేగింపు అనంతరం దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి చేరుకుని, ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్‌తో కలిసి జ్యోతిర్లింగాలకు గంగాజలంతో జలాభిషేకం చేశారు. మహా మంగళహారతి నిర్వహించారు. దత్తాత్రేయ స్వామి, రేణుక మాత, పంచ వృక్షాలకు తదితర దేవతామూర్తులకు వర్షాల కోసం ప్రత్యేక అర్చనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని భగవంతుడిని వేడుకున్నామని మహిళలు తెలిపారు. అంతకుముందు వరుణదేవుడిని ప్రసన్నం చేసుకోవడానికి మహిళలు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, నందిని గిరి మాత, శ్రీపాద్ స్వామి, అనిత, సురేఖ, శివాని, అంజమ్మ, జ్యోతి, పార్వతమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి హయాంలో 11 ఏళ్లుగా ఎమర్జెన్సీ..

**మీరా ఇందిరమ్మ గురించి మాట్లాడేది..**
**50 ఏళ్ల క్రితం జరిగింది తవ్వడం కాదు..**
**ఇప్పుడు మీరేం చేస్తున్నారో చెప్పండి..**
**పత్రికా స్వేచ్ఛను నేలమట్టం చేసింది మీరు కాదా..?**
**కాంగ్రెస్ నిరుపేదల పార్టీ..**
**మమ్ములను గెలకొద్దు ఇలాగే ఉంటది..**
**షాద్ నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లింగారెడ్డిగూడెం అశోక్..**

షాద్ నగర్:తెలుగు వెలుగు ప్రతినిధి

అయ్యా భారతీయ జనతా పార్టీ నాయకులారా.. అప్పుడెప్పుడో శతాబ్దాల క్రితం సమాధిలోకి వెళ్ళిన ఔరంగాజేబ్ తో మొదలుపెట్టి.. 50 ఏళ్ల క్రితం పాలించిన ఇందిరమ్మ వరకు పాత విషయాలను తవ్వడమే మీకు పనా.. ఎప్పుడు ఇదేనా.. కొంచెం కూడా బోర్ కొట్టదా..ఆనాడు ఇందిరమ్మ ఎమర్జెన్సీ గురించి మాట్లాడుతున్నారే.. మరి ఇప్పుడు 11 సంవత్సరాలుగా మీ హయాంలో జరుగుతున్నది ఏమిటి.. ఎమర్జెన్సీ కాదా.. మీ హయాంలో కనీసం జర్నలిస్టులకు ఉన్నది ఉన్నట్లు రాసే స్వేచ్ఛ ఉందా..? గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పండి..సామాన్యంగా ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించాలి.. కానీ మీ హయాంలోనే మహిళలకు రక్షణ లేదు.. మహిళా బాక్సర్ల పట్ల బ్రిభూషణ్ శర్మ వ్యవహరించిన తీరు నుంచి నిన్న మొన్నటి దాకా ఓ



బీజేపీ నేత రాసలీలలు దాకా మీ లీలలు ఎన్నో వెలుగులోకి రాలేదా..మాట మాట్లాడితే సంస్కృతి, సంప్రదాయం అని చెబుతుంటారు.. కానీ దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ అంబేద్కర్ లాంటి మహనీయులను మీ వాట్సాప్ యూనివర్సిటీ ద్వారా అత్యంత దారుణంగా ట్రోల్ చేస్తున్నది మీరు కాదా.. ఇదేనా మీ సంస్కృతి.. ఇదేనా మీ సంప్రదాయం..అన్నదమ్ములలా కలిసిమెలిసి ఉంటూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన మన లౌకికదేశంలో ముస్లింలను, క్రైస్తవులను వేరు చేస్తూ మతాల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నది మీరు కాదా.. ఒట్టేసి నిజం చెప్పండి..ఇందిరమ్మ గురించి మాట్లాడుతున్న బిజెపి నాయకులూ.. మొన్న పాకిస్తాన్తో యుద్ధం విషయంలో మీ మోదీ అర్ధాంతరంగా ఎందుకు తోక ముడిచాడో.. సమాధానం చెప్పగలరా.. 1971లో అమెరికా మధ్యవర్తిత్వాన్ని పక్కన పెట్టి పాకిస్థాన్ ను పరుగులు పెట్టించిన ఇందిరమ్మ సాహసం గుర్తు లేదా..బిజెపి హయాంలో మతవిద్వేశాలు తప్ప ప్రజలకు ఒరిగింది ఏమిటి.. పిల్లల పాల ప్యాకెట్ల మీద కూడా జీఎస్టీ విధించిన ఘనత మీది.. 50 రూపాయల పెట్రోల్ నూ సెంచరీ దాటించిన చరిత్ర మీది.. మన్మోహన్ సింగ్ తీర్చిదిద్దిన ఆర్థిక వ్యవస్థను అంధకారంలోకి నెట్టిన ఘనత మీది.. మీరు మా గురించా ప్రశ్నించేది..సంవిధాన్ హత్య దివాస్ పేరిట ఎప్పుడో 50 ఏళ్ల క్రితం అరెస్ట్ అయిన వారికి సన్మానాలు చేసిన బిజెపి నాయకుల్లారా మీకు నిజంగా మానవత్వం ఉంటే మణిపూర్ కు వెళ్ళండి.. అక్కడ ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులను పలకరించండి.. కాశ్మీర్లో ఉగ్రవాదుల చేతుల్లో చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించండి.. మీరు బిల్డప్ బాబులు అని జనాలకు కూడా అర్థం అయిపోయింది.. ఇక మీరు ఎన్ని డ్రామాలు చేసిన జనం నమ్మరు.. ఇలాంటి గ్రామాలను ఇకనైనా ఆపి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి.. అంటూ లింగారెడ్డిగూడెం అశోక్ పత్రిక ప్రకటన విడుదల చేశారు

## గుబ్బడి సంఘమేశ్వర స్వామిని దర్శించుకున్న టిఎస్ఎస్ సిసిడిసి(ఎస్సి కార్పొరేషన్)మాజీ చెర్మెన్ వై.నరోత్తం.



జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూన్ 25

ఝరాసంఘం మండలం కుప్పానగర్ గ్రామంలో గల గుబ్బడి సంఘమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నా టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై.నరోత్తం గారు,ఈ కార్యక్రమంలో దత్తగిరి ఆశ్రమ పిఠాదిపతి డా.సిద్ధరేశ్వర స్వామి,మాజీ జడ్పీటీసీ పండారినాథ్, జి.నర్సింలు,రాజయ్య, సత్యనారాయణ, సంగారెడ్డి, హన్మన్న పాటిల్,శివకుమార్, శికారి గోపాల్,బసంత్ పాటిల్, మాణిక్ పాటిల్,లక్ష్మణ్, విజయ్,శ్రీశైలం,మల్లేశం,తదితరులు పాల్గొన్నారు

## మదీనాగూడలో టిఆర్ఎస్ బడి బాట

**మదీనాగూడ ప్రభుత్వ పాఠశాల సమస్యల పై బి ఆర్ ఎస్ బడి బాట కార్యక్రమం.**




శేరిలింగంపల్లి తెలంగాణ తెలుగు వెలుగు:

హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యల పై బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యశ్వంత్ కుమార్, రంగారెడ్డి జిల్లా కో బి ఆర్ ఎస్ వి కో ఆర్డినేటర్ ఎ దుర్గా ప్రసాద్, జె కిరణ్, వై. రాజు శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ వి ఇంచార్జీ వై రాజు స్థానిక బిఆర్ ఎస్ పార్టీ నాయకులు హఫీజ్ పేట్ డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వాలా హరీష్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి బి.సి సెల్ అధ్యక్షులు ముద్దంగుల మల్లేష్ ల ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం ను నిర్వహించారు పాఠశాల లలో ఉన్నటువంటి సమస్యలను, విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల హెడ్ మాస్టర్ వై. శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాఠశాలలోకి వరద నీరు రాకుండా ప్రధాన గేట్ వద్ద డ్రైనేజ్ మ్యాన్ హెూల్ ఏర్పాటు చేయాలని వారికి ముఖ్యంగా వాలా హరీష్ రావు, ముద్దంగుల మల్లేష్ లకు తెలియజేశారు. మెయిన్ గేట్ నుండి లోపలి వరకు ఒక ర్యాంపు ను తన స్వంత ఖర్చులతో నిర్మిస్తానని వాలా హరీష్ రావు స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్ కు హామీ ఇచ్చారు. స్కూల్ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని బి ఆర్ ఎస్ వి విభాగం తో పాటు వాలా హరీష్ రావు, ముద్దంగుల మల్లేష్ లు ఈ సందర్భంగా తెలిపారు.

# గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం



గొల్లపెల్లి( తెలుగు వెలుగు )

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బి బి రాజుపల్లి మాజీ సర్పంచ్ కి నివాళులుశవాల పైన రాజకీయాలు చేయడం మానుకోవాలి గొల్లపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఆర్యవైశ్య సంఘ భవనంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం గొల్లపల్లి మండలం బిబి రాజు పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య అతని యొక్క మామిడి తోటలో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. దాసరి శంకరయ్య ఆత్మహత్య చేసుకుని చనిపోతే వారి కుటుంబాన్ని ఆదుకొని చెయుతనియ్యాల్సిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం సరయిన పద్ధతి కాదు. బిబి రాజు పల్లి మాజి సర్పంచ్ గారు అతను గడిచిన 10 సంవత్సరాలలో సర్పంచ్ గా కొనసాగలేదు అంతకంటే ముందుగానే అంటే పది సంవత్సరాల కంటే ముందు అతను తన యొక్క గ్రామానికి సర్పంచిగా సేవలు చేయడం జరిగింది. అదేవిధంగా అతనికి ఏదైతే గ్రామానికి సంబంధించిన పనులు చేశాడో ఆ పనులు కాంగ్రెస్ పార్టీ 2023 వ సంవత్సరంలో అధికారంలో రావడానికి అంటే ముందే అతనికి మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ గారు 2023 అసెంబ్లీ ఎలక్షన్ ని దృష్టిలో ఉంచుకొని ఫేక్ ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. గడిచిన 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని ఆగం చేసింది. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ లోటు చేసి చిన్న బిన్నం చెంసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీపై మాట్లాడే నైతిక హక్కు లేదు.రాష్ట్రంలో బి ఆర్ ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో 25 మంది సర్పంచులు ఆత్మ హత్య చేసుకోవడం జరిగింది,అప్పుడు నిన్న మీడి యా సమావేశం నిర్వహించిన మాజీ సర్పంచులు ఎక్కడ ఉన్నారు. గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులకు సంబంధించి మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ 2023వ ఎలక్షన్స్ ని దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామానికి మరియు గ్రామాలలో ఉన్నటువంటి సంఘ భవనాలకు చాలా ఫేక్ ప్రొసిటింగ్స్ ఇవ్వడం జరిగింది.బిబి రాజ్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులు చేసినప్పుడు గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎందుకు బిల్లులు చెల్లించా లేకపోయింది గత ప్రభుత్వం యొక్క తప్పిదాన్ని కప్పిపుచ్చుకోవడానికి మరియు కాంగ్రెస్ పార్టీని బదునం చేస్తే ఊరుకునేది లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇట్టి మీడియా సమావేశం ద్వారా వారిని హెచ్చరించడం జరుగుతుంది ఇటువంటి అసత్య ప్రచారాలు మానుకొని ప్రజలకు ఏమైనా ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని వారికి సూచించడం జరుగుతుంది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ వైస్ చైర్మన్ పురాపాటి రాజిరెడ్డి మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్ సరసాని తిరుపతి రెడ్డి పురంశెట్టి వెంకటేశం మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ నాయకులు రాపల్లి గంగన్న, కొండ వెంకటేష్ గౌడ్ కాషా గంగాధర్ నారాయణ చెవులమద్ది గంగాధర్ గడప రవి తడగొండ విజయ్ శివరాజం రాజు రాజేందర్ రామ్మోహన్ రెడ్డి సిరికొండ తిరుపతి కందుకూరు శ్రీనివాస్ అంజి పట్టణ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్ నల్ల విక్రమ్ రెడ్డి బెక్కెం గంగారం ఎండి ముజ్జు వరద మహేష్ బాబు జలంధర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## పలు సిసి రోడ్లకు ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన, ప్రారంభోత్సవం

### ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణానికి "నల్లమిల్లి" శంకుస్థాపన

తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి) :

వైసిపి ప్రభుత్వంలోని ఐదేళ్లు రోడ్ల దుస్థితి దారుణంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం రంగంపేట మండలం కొత్త వీరంపాలెం లో రూ.41 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డుకు, జల జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.45.60 లక్షల నిధులతో నిర్మించే ఓవర్ హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్ వాటర్ ట్యాంకు, త్రాగునీటి కుళాయిలు,పైపులైన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. వీరంపాలెంపాకలు లో రూ.43.20 లక్షల నిధులతో నిర్మించి ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్, త్రాగునీటి, పైప్ లైన్లు కి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.పాత వీరంపాలెంలో 9 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. పది లక్షలతో నిర్మించే సిసి





రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈలకొలను శివారు అచ్యుతాపురం లో 12 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం 25 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు. రంగంపేట మండలం చంద్రేడులో రూ.15 లక్షల రూపాయలతో నిర్మించే సీసీ రోడ్డుకి శంకుస్థాపన చేసి రూ.26 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. పెదరాయవరంలో జల జీవన మిషన్ 11 ద్వారా 65 లక్షలతో నిర్మించే ఓ హెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ కి ఎమ్మెల్యే శంకుస్థాపన అనంతరం రూ. 11 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, 29 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. చంద్రేడులో రైతు ఉండవల్లి సూరిబాబు కు వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో సబ్సిడీ ద్వారా 11 లక్షల విలువ కలిగిన ట్రాక్టర్ అందజేశారు.రూ. 33 వేలతో నిర్మించిన పశువుల నీటి తొట్టెను నల్లమిల్లి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఈనెల 28 న జహీరాబాద్‌లో జగన్నాథ్ రథయాత్ర




జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూన్ 24

జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 28 న శనివారం సాయంత్రం 5 గంటలకు జగన్నాథ్ రథయాత్ర నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ఒక ప్రకటనలో ప్రకటించింది. పట్టణం లోని శ్రీ మాణిక్ ప్రభు దేవాలయం నుండి రథ యాత్ర ప్రారంభమై నాగులకట్ట, హనుమాన్ మందిర్, మెయిన్ రోడ్డు, బస్టాండ్ మీదుగా వాసవి కల్యాణ మంటపం చేరుకొంటుంది. రథ యాత్ర మొత్తం సర్వ జగద్రక్షకుడు శ్రీ జగన్నాథుని లీలలను కీర్తిస్తూ కీర్తనలు, భజనలు చేయడం జరుగుతుంది. వాసవి కల్యాణ మంటపంలోనూ సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధుల ద్వారా సత్సంగ ప్రవచనాలు, కీర్తనలు కొనసాగుతాయి. అనంతరం భక్తులకు మహాప్రసాదం వితరణ ఉంటుందని, భక్తులు తప్పనిసరి సాంప్రదాయ వస్త్ర ధారణతోనే ఈ కార్యక్రమం లో పాలు పంచుకోవాలని హరేకృష్ణ మూమెంట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. జగన్నాథుని రథం లాగడం ద్వారా ఈ జన్మలో చేసిన పాపాలే కాకుండా పూర్వ జన్మ పాపాలకు మోక్షం కలుగుతుందని వేదాలలో వివరించినట్లు తెలిపారు. జగన్నాథ్ రథ యాత్రలో సేవలందించడానికి, విరాళాలకు గాను 9440488281, 9618122251, 9963079383 నెంబర్ లను సంప్రదించాలని కోరారు.

# పొలాలనను నమ్మి హలాలు దున్నే రైతుల కష్టాలు చూడలేను

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" కీలక వ్యాఖ్యలు**



తెలుగు వెలుగు ప్రతినిధి

మోసపూరితంగా రైతు భూములను రిజిస్ట్రేషన్లు చేయడం అక్రమం గత పాలకుల పాపం ధరణీ రైతుకు పీడలా మారింది ధరణి పీడను విరగడ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే భూభారతి వల్లనే రైతులు "ధరణి మోసాలను" తెలుసుకుంటున్నారు "చిలకమర్రి భూ మోసాలపై" ఎమ్మెల్యే కీలక వ్యాఖ్యలు చిలకమర్రి కుదంతంలో బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకోవాలి షాద్ నగర్ పోలీసు శాఖకు ఎమ్మెల్యే ఆదేశం.. జిల్లా కలెక్టర్ తో కూడా ఈ విషయమై చర్చ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలుసుకున్న చిలకమర్రి బాధిత రైతులు పొలాలనను నమ్మి హలాలు దున్నే రైతులు తమ బలాన్ని మాత్రమే కాదు... ప్రాణాలనూ పొలానికే అర్పిస్తున్న సంఘటనలు తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలనలో ఎన్నో కనిపించాయని, ధరణి మోసాలకు కుదేలైన రైతాంగం ఎంతో మంది ప్రాణాలు విడిచారని దీనిని గ్రహించే కాంగ్రెస్ సర్కార్ ధరణి పీడ విరగడ చేసిందని ధరణి మోసాలు ఒక్కొక్కటిగా అక్కడక్కడ వెలుగు చూస్తున్నాయని ఇందులో భాగంగానే తన నియోజకవర్గంలోని చిలకమర్రిలో జరిగిన రిజిస్ట్రేషన్ భూమి మోసాలు దీనికి నిదర్శమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామంలో రైతులు కొత్తపల్లి నరసింహారెడ్డి, కొత్తపల్లి వినోదలకు సంబంధించిన భూములను తప్పుడు పద్ధతుల ద్వారా ధరణిలో ఉన్న లసుగులను ఆసరాగా చేసుకుని నకిలీ జిపిఏ దస్త్రాలను సృష్టించి భూమిని బదలాయించడం పట్ల ఎమ్మెల్యే శంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిలకమర్రి గ్రామ బాధిత రైతులు తనను కలుసుకొని అనేక విషయాలు తెలిపారని రైతుల బాధ వింటుంటే ధరణి లసుగుల వల్ల జరుగుతున్న మోసాల పట్ల అసహ్యం పుడుతుందని ఎమ్మెల్యే మండిపడ్డారు. చిలకమర్రి భూవివాదంలో నకిలీ దస్త్రాలు సృష్టించి పట్టేదారుకు తెలియకుండా జరిగిన రిజిస్ట్రేషన్ తతంగం గురించి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అదేవిధంగా పోలీసు ఉన్నత అధికారులతో ఈ విషయమై మాట్లాడినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా ఈ కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను అత్యంత కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. గత ధరణి రాజ్యంలో ఇది ఒక్క ఏడాది కథ కాదు.. గత పాలకుల కబంధహస్తాల్లో ఎన్నో ఏళ్లుగా సాగుతున్న వ్యథ.. ఇతని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. భూభారతితో మేలు ధరణి స్థానంలో కొత్తగా వచ్చిన భూభారతి చట్టం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని అప్పుడే గ్రామాల్లో వీటి ఫలాలు అందడం మొదలైందని అందుకు నిదర్శనమే చిలుకమర్రి గ్రామంలో జరిగిన సంఘటన అని పేర్కొన్నారు. ధరణిలో జరిగిన లోపాల కారణంగా రైతుల పట్టా మార్పిడి జరగడం ఎంతో అన్యాయం అని పేర్కొన్నారు. భూభారతి చట్టం ద్వారా బాధిత రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు.ఏళ్లుగా సాగునీ కొనసాగిస్తూ.. దేశానికే అన్నం పెడుతున్న రైతుకి మాత్రం కన్నీళ్లే ఏదో రకంగా మిగులుతున్నాయనీ గత పాలనలో ఒక రైతుకు వరి శిక్ష.. మరో రైతు నెత్తిన పత్తి కత్తి.. ఇంకో రైతుకు నిలువెల్లా "కూర గాయాలు".. మరో రైతుకు భారంలా వేరుశనగ .. ఘోరంగా ఉల్లి.. చేదుగా చెరుకు.. ఏ రైతును చూసిన కష్టమే .. సాగు నష్టమే కనిపించిందని గత పాలకుల తీరును దుయ్యబడ్డారు. అయితే కేవలం సాగు మాత్రమే కాదు ..సాగు చేసే భూమి కూడా వారి పాలిట మృత్యుపాశంగా మారుతుందనీ ధరణి వల్ల ఎన్నో రైతు కుటుంబాలు అల్లకల్లోలం అయ్యాయని ఈ పోరాటంలో తన భూమిపై తనకే హక్కుని కోల్పోతూ చివరికి తన ప్రాణాన్నే విడుస్తునాడనీ రాష్ట్రంలో గతంలో జరిగిన రైతన్నల అనేక ఘటనలు చూస్తుంటే మనిషన్న వారికి ..మనసున్న వారికి కన్నీళ్లు రాక మానవనీ ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. ఏళ్లుగా తాను పండిస్తున్న .. తనకు అండగా నిలుస్తున్న భూమి తనది కాదని అంటుంటే పాణం పోతుంది రైతన్నకన్నారు. హలం పట్టి పొలం దున్ని నాటు వేసే నాటి నుంచి పంట ఇంటికి వచ్చి అమ్మేవరకు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్న రైతుకి ధరణి వల్ల భూ సమస్యలు మరింత భారంగా మారాయని పేర్కొన్నారు. సకల భూ సమస్యలకు సర్వరోగ నివారిణిగా గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ సమస్యల కేంద్రంగా మారిందన్నారు. రైతన్నల సావులకి కారణం అవుతుందనీ భూముల తగాదాలతో కొందరు జైళ్ల పాలవుతుంటే కొందరు ఏకంగా ప్రాణాలే విడుస్తున్నారనీ ధరణి పోర్టల్ ఎంతోమంది రైతులకు అప్రయోజనకరమని.. కొంతమంది రైతుల పాలిట శాపంగా మారిందనీ... రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల మంది రైతులు దీని బాధితులుగా ఉన్నారంటే పరిస్థితి ఏంటో అర్థం అవుతుందనీ ధరణి లోపాలు .. శాపాలుగా మారి రైతుల పాలిట యమపాశాలుగా మారుతున్నాయనీ.. రైతులు తమ కన్నతల్లిలా భావించే భూమిని, తమ పాణంగా ప్రేమించే భూమిని తమకు తెలియకుండానే కోల్పోతున్నారనీ పలు సంఘటనల ద్వారా ఉదహరించారు. గత ప్రభుత్వంలో కలెక్టర్ లే కలెక్షన్ కింగులు అయిన మాట ఇప్పటికి నొక్కి ఒక్కానీస్తున్నట్లు తెలిపారు.ధరణి లో ఉన్న సాంకేతిక లోపం కారణంగా ఎందరో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారనీ.. ఒక వ్యక్తి హక్కుదారుడిగా ఉన్న భూమి వేరే వ్యక్తికి పట్టా అవడం జరుగుతుందనీ పట్టా పొందిన వ్యక్తులు స్వార్థానికి, అత్యాశకు పోయి, మంచితనం, నైతిక విలువలు మరచి, ఆ భూమీ తనదే అని కబ్జా కు పాల్పడి, పంచాయితీ పెడుతున్నారు..ఇలాంటి సందర్భంలో " డబ్బు ఉన్న వాడిదే బర్రె"పట్టా ఉన్నవాడిదే భూమి " అన్నచందంగా వ్యవస్థ తయారైందన్నారు. భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుకు మేలు చేసిందని రైతు భూమికి రక్షణగా నిలిచిందని పేర్కొన్నారు

### ఏడాదికి రూ.520 ప్రీమియంతో
## 10 లక్షల బీమా పాలసీ



తెలుగు వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):

భారతీయ తపాలా శాఖ ఇండియా పోస్ట్ చెల్లింపుల బ్యాంకు(ఐపిపిబి) ద్వారా గ్రూప్ యాక్సిడెంట్ పాలసీ ఏడాదికి కేవలం రూ.520 ప్రీమియంతో పది లక్షల బీమా పాలసీ ప్రజలకు అందిస్తుందని రాజమహేంద్రవరం అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ ఏ నారాయణ (పడమర సబ్ డివిజన్), ఐపిపిబి బ్రాంచ్ హెడ్ రాజేంద్రనాయుడు తెలిపారు. బుధవారం అనపర్తి శ్రీ వీరుళ్ళమ్మ లైటింగ్ డెకరేషన్ గ్రూప్ కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా స్వయంగా బీమా పాలసీ చెల్లించినట్లు పోస్టల్ అధికారులు తెలిపారు. పాలసీ కలిగిన పొలమూరుకు చెందిన సత్తి వీర్రాఘవ రెడ్డి పనిలో నిమగ్నమై ఉండగా దురదృష్టవశాత్తు మృతి చెందడంతో తన భార్య సత్తి దేవి(నామిని)కిరూ.10 లక్షలు నారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఎవరైనా ఈ ప్రమాద బీమా పాలసీ తీసుకోదలిస్తే దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్ ను సంప్రదించి బీమా పాలసీ తీసుకోవచ్చని ఆకస్మిక విపత్తులో ఆర్థికంగా చేయూతనిచ్చి సకాలంలో బీమా అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనపర్తి సబ్ పోస్ట్ మాస్టర్ కంభం సుమంత్ తదితరులు పాల్గొన్నారు.


# గాంధీల పేరుతో నేడు నకిలీ గాంధీలు వెలిశారు

## ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెట్టిన కాంగ్రెస్ భారత దేశానికి అదో చీకటి అధ్యాయం.. ఎమర్జెన్సీపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య



తెలుగు వెలుగు ప్రతినిధి

షాద్ నగర్ లో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానాలు ఎమర్జెన్సీలో జైలుకెళ్లిన ఉద్యమకారులకు సన్మానం స్థానిక జర్నలిస్టులను సన్మానించిన బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెట్టిందని ఎమర్జెన్సీపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్యలు ఆరోపించారు. భారతదేశంలో జూన్ 25, 1975న అత్యవసర పరిస్థితి విధించిన నేపథ్యాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఏబి కాంప్లెక్స్ లో సంవిధాన్ హత్యా దివస్ అభియాన్‌ను భారతీయ జనతా పార్టీ నిర్వహించింది. ఈ అత్యవసరపరిస్థితి విధించి నేటికి 50 ఏళ్లు నిండాయనీ దీనికి గుర్తుగా ఆనాటి పరిస్థితిని వివరిస్తూ బిజెపి నాయకులు ఎమర్జెన్సీలో జైలుకు వెళ్లిన ఉద్యమకారులను అదేవిధంగా స్థానిక జర్నలిస్టులను గౌరవప్రదంగా సన్మానించారు. ఈ అత్యవసర పరిస్థితి విధించి యాభై ఏళ్లు గడిచాయని, ఇది భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయాలలో ఒకటని వారు ఈ సందర్భంగా అన్నారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెట్టిందంటూ శ్రీవర్ధన్ రెడ్డి, బాబయ్యలు విమర్శించారు. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని, దీనిని వ్యతిరేకించిన వారితోపాటు సుపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకులను కూడా జైల్లో పెట్టించిందని విమర్శించారు. అనాటి ఎమర్జెన్సీలో మొట్టమొదట మీడియా గొంతును నొక్కడం జరిగిందని పేర్కొన్నారు. అందుకోసమే మీడియా ప్రతినిధులను తాము బిజెపి తరఫున సన్మానం చేస్తున్నట్లు శ్రీవర్ధన్ రెడ్డి ప్రకటించారు. గొప్ప సంస్కృతి ఉన్న భారతదేశాన్ని మూడు దేశాలుగా విభజించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచానికే నాగరికత నేర్పిన ఈ దేశాన్ని మూడు ముక్కలుగా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెట్టిన సమయం అది అంటూ పేర్కొన్నారు. మన రాజ్యాంగం స్వరాన్ని ఎలా అణచివేశారో ఏ భారతీయుడు మర్చిపోలేడనీ.. పార్లమెంటు స్వరాన్ని అణచివేసి, అన్ని వర్గాలను నియంత్రించడానికి ప్రయత్నాలు జరిగాయన్నారు. పేదలు, అణగారిన వర్గాలు, దళితులను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆయన అన్నారు. అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా పోరాటంలో దృఢంగా నిలిచిన వారందరికీ మేము వందనం చేస్తున్నామని అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని రక్షించడం కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితాలను అంకితం చేశారని తెలిపారు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ 25 జూన్ 1975లో దేశంలో ఎమర్జెన్సీని విధించిన తర్వాత, అప్పట్లో దేశంలో మానవ హక్కుల ఉల్లంఘనల గురించి ఆసక్తికర విషయాలను ఉద్యమకారులు సభలో వివరించారు. ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్చుకోలేక రాజ్యాంగాన్ని మారుస్తున్నారన్న అపవాదులు అంటగట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని శ్రీ వర్ధన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని అత్యధిక సార్లు మార్చేందుకు కుట్ర చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. దేశ భవిష్యత్తు కోసం ఆర్టికల్ 370 కాశ్మీర్ కోసం మార్చడం జరిగిందన్నారు. ఈ దేశంలో జరుగుతున్న ఆటవిక చర్యలను అడ్డుకోవడానికి మార్పు చేసిందన్నారు. ముస్లిం మహిళలు ప్రధానంగా ఎదుర్కొంటున్న తలాక్ లాంటి సమస్యలను అధిగమించడానికి మార్పులు చేశామన్నారు. దేశంలో ఇతర దేశాలకు సంబంధించిన చొరబాటుదారులు రావడానికి అడ్డుకునేందుకు మార్పు చేయాల్సి వచ్చింది అన్నారు. దిశ పౌరసత్వ చట్టాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా పాలిస్తున్న ఏకైక ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని కొనియాడారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు. జై బాబు జై సంవిధాన్ జై భీమ్ కార్యక్రమాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఎన్నికల్లో ఓడగొట్టారని ఆరోపించారు. గాంధీల పేరుతో నకిలీ గాంధీలు వెలిశారని ఘాటుగా వ్యాఖ్యానించారు. అందుకే ఈ ప్రజాస్వామ్య దేశంలో ఒక సామాన్యుడు ఛాయివాలా దేశ ప్రధానిగా మారి ప్రజలను పాలిస్తున్నారంటే ఈ దేశ రాజ్యాంగ ఉన్నత్యాన్ని గొప్పగా చాటుకోవాలని అన్నారు. ఎమర్జెన్సీలో జైలు జీవితాన్ని అనుభవించిన స్థానికులు కందూరి కృష్ణారెడ్డి సిరసని, బాల్ రెడ్డి, రఘుపతి రెడ్డి, వీరాంజనేయులు గౌడ్, మహమ్మద్



జామిలను ప్రత్యేకంగా సన్మానించారు. అదేవిధంగా స్థానిక జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి బాల రాజేష్ సారాపు రమేష్ భాస్కర్ రమేష్ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో జరగగా ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా అందే బాబయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్ దేపల్లి అశోక్ గౌడ్ కమ్మరి భూపాల్ చారి కందూరు మనోహర్ రెడ్డి నందిగామ వెంకటేష్, ప్రశాంత్ తదితరులు హాజరయ్యారు

## మాదకద్రవ్య నిర్మూలన అవగాహన




సదాశివపేట జూన్ 24 తెలుగు వెలుగు

పోలీస్ సదాశివపేట వారి నిర్వహణలో తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్య నిర్మూలన అవగాహన కార్యక్రమం వారోత్సవాల సందర్భంగా సందర్భంగా ఆత్మకూరు గ్రామంలో హై స్కూల్ నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు విద్యార్థి విద్యార్థులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు మరియు గ్రామ యువత పాల్గొనగా తహసిల్దార్ సదాశివపేట ముఖ్య అతిథిగా పాల్గొనగా సుమారు 50 పళ్ళ మొక్కలు నాటడమే కాకుండా మాదక ద్రవ్యాలు వాడడం వలన జరిగే దుష్పరిమాణాలు గురించి వివరించడం జరిగిందిఇన్స్పెక్టర్ సదాశివపేట

## రైతు వేదికల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పటానికి పాలతో అభిషేకం



సదాశివపేట జూన్ 24 భారతీయ వెలుగు

మండలం మద్దికుంట గ్రామంరాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పెద్దఎత్తున రైతు భరోసా సంబరాలు చేయాలని టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు మద్దికుంట గ్రామంలో రైతు వేదికల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పటానికి పాలతో అభిషేకం చేసినారు అనంతరం మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి, ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే కి, సోనియాగాంధీ గాంధీ గారికి, రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మంత్రి వర్గానికి అందరికి ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు నిర్వహించారు..గతంలో ఎకరాకు పది వేల రూపాయలు ఇవ్వగా ఇప్పుడు మన ప్రభుత్వం ఎకరాకు 12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించాము. 16వ తేదీన ఈ నిధుల విడుదల ప్రారంభించాం. ఈరోజుకి.100 శాతం వ్యవసాయ భూములను భరోసా నిధుల విడుదల పూర్తి అవుతుంది. ఈ సందర్భంగా ఈరోజు అన్ని మండల కేంద్రాలలో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టారు ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి. మండలాధ్యక్షులు సిద్ధన్న. టౌన్ ప్రెసిడెంట్ మునిపల్లి సత్యనారాయణ. పాత దొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. మాజీ కౌన్సిలర్ గుండు రవి. పృథ్వీరాజ్. సజ్జి భాయ్. అయూబ్ భాష. తదితరులు పాల్గొన్నారు

## చోరీకి గురైన ఆభరణాలు, సొమ్ము రికవరీకి తక్షణ చర్యలు: ఎమ్మెల్యే “నల్లమిల్లి”



తెలుగు - వెలుగు,తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి)

అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం సంపర శ్రీ ఈక్షణ ముక్తేశ్వర స్వామి ఆలయంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన చోరీ పై ఈవో, పోలీస్, ఆలయ కమిటీ సభ్యులను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు.రెండు గ్రాముల మంగళ సూత్రాలు, 1.350 కేజీ వెండి కిరీటం చోరి కి గురైనట్లు పోలీసులు, ఈవో, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. ఆలయాల్లో గత కొంతకాలంగా వరుసగా చోరీలు జరగడంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని తక్షణమే విచారణ జరిపి ఆభరణాలు, సొమ్ము రికవరీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశించారు. కాకినాడ జిల్లా ఎస్పీతో ఎమ్మెల్యే నల్లమిల్లి ఫోన్లో మాట్లాడి వీలైనంత త్వరగా ఆభరణాలు, సొమ్ములను రికవరీ చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కూటమి నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# డ్రగ్స్ వాడకంపై విద్యార్థుల్లో చైతన్యం






తెలుగు వెలుగు ప్రతినిధి

పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో చిత్రలేఖనం డ్రగ్స్ ఎంత ప్రమాదమో తెలియజేసిన షాద్ నగర్ పట్టణ సీఐ విజయకుమార్ విశ్వభారతి జూనియర్ కళాశాలలో డ్రగ్స్ నిర్మూలనకు కార్యక్రమం మారక ద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడి యువత వారి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అంటూ... డ్రగ్స్ వాడకాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులలో చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో షాద్ నగర్ పోలీసులు స్థానిక విశ్వభారతి జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వాడకంపై ప్రజల జీవితాల పై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలియజేసేలా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో యువత డ్రగ్స్ కు బానిసలు కాకుండా.. వారి జీవితాన్ని కాపాడుకోవాలని... డ్రగ్స్ వాడకం వల్ల యువత నాడీ వ్యవస్థ మీద వారి ఆరోగ్యం మీద ప్రభావాన్ని చూపి చనిపోయే ప్రమాదం కూడా ఉందని... దీనివల్ల వారి కుటుంబం విదినపడే అవకాశం ఉందని..కాబట్టి విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని... స్థానిక సిఐ విజయ్ కుమార్ విద్యార్థులకు తెలిపారు... ప్రస్తుతం ఈ డ్రగ్స్ వాడకం అనేది రకరకాల పద్ధతుల ద్వారా అనగా చాక్లెట్స్ రూపంలో...ఇంజక్షన్స్ రూపంలో.. పౌడర్ రూపంలో.. ఇలా వినూత్న పద్ధతుల ద్వారా పంపిణి చేయబడుతుందని...ఈ డ్రగ్స్ పంపిణీ విషయంలో మీకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు చేరవేయాలంటూ ఆయన విద్యార్థులను కోరారు.. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ విజయ్ కుమార్ తో పాటు... స్థానిక ఎస్సై ప్రణయ్ కుమార్.. కళాశాల యాజమాన్య సభ్యులు పార్థసారథి.. మధుసూదన్.. మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీ వల్లభా చారిటబుల్ ట్రస్ట్ వారు కడపత్ర ఆవిష్కరణ

తెలంగాణ తెలుగు వెలుగు కోరుట్ల

శ్రీ సీత రాము ల వారి దేవాలయంలో శ్రీ వల్లభా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కడపత్రములు బుధవారం ఆవిష్కరించారు . అలాగే పేద ప్రజలకు ముందుండి సేవలందిస్తామని అన్నారు మరెన్నో దేవస్థానాల్లో సేవలకు పాల్గొని ముందస్తు సమయానికి ముందు ఉంటారు అలాగే కోరుట్లలో దేవస్థానంలో పలు సేవలు చేస్తూ ఉంటారు శ్రీ వల్లభా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు చెరుకుపల్లి రాజేష్ బాబు ఆదేశాల మేరకు పలు సేవలు కార్యక్రమాలు చేస్తూ ఉంటారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర అధ్యక్షులు భోగ రవికుమార్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ముక్క దామోదర్, ఉపాధ్యక్షులు సంపేట మల్లయ్య, కార్యదర్శి తుమ్మనపెల్లి మహేష్, నియోజకవర్గ ఇంచార్జి అడువాల ప్రభాకర్, అడువాల స్వరూప, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఆడెపు నరేష్, కార్యక్రమంలో ముందు ఉండి నడిపిస్తున్నటువంటి డాక్టర్ బాదం రాజేందర్, తోట రాజు,ఎగుర్ల భాగ్య లక్ష్మి,సాంబార్ మహేష్,ఎడెల్లి రాజారాం, చదుల రామన్న, గోడికె మనోహర్, అడ్డగట్ల వెంకటేశం, చందా నాగేంధర్, అల్లే రవి, గోడికె రాధా కిషన్, గోనే శ్రీహరి (కచిన్ టైలర్), రాచనారపు వెంకట కృష్ణయ్య, కైరం కొండ రాజ గంగాధర్, నల్ల శంకర్, చిలువేరి నరసయ్య, జడల సమ్మయ్య, గుండుక లక్ష్మీరాజం, గుండేటి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు

# నేడు ఇది కొత్త ఎమర్జెన్సీ..!

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
## షాద్ నగర్ లో బిజెపి ఆధ్వర్యంలో సంవిధాన్ హత్య దివస్ అభియాన్
## ఎమర్జెన్సీలో జైలుకెళ్లిన ఉద్యమకారులకు, జర్నలిస్టులకు సన్మానం
## ఫోన్ ట్యాపింగ్ చేసి ఎమర్జెన్సీని తలపింప చేశారు

షాద్ నగర్: భారతదేశంలో 1975 ఎమర్జెన్సీ తర్వాత మరోసారి కొత్త ఎమర్జెన్సీని ప్రజలు ఎదుర్కొంటున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్ నగర్ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఏబికాంప్లెక్స్ లో జరిగిన సంవిధాన్ హత్య దివస్ అభియాన్ కార్యక్రమానికి బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీలో ఆనాడు జైలుకెళ్లిన ఉద్యమకారులను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఆనాడు



మీడియా గొంతు నొక్కిన ఇంద్ర గాంధీ ప్రభుత్వ నిరంకుశ ధోరణినీ గుర్తు చేస్తూ నేటి జర్నలిస్టు ప్రతినిధులకు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఆనాడు రాజ్యాంగంలో ప్రధానమైన ఆరు చట్టాల కారణంగా నేడు పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నాడని గుర్తు చేశారు. ఆనాడు ఎమర్జెన్సీలో కోటి మందిని ఆనాటి ఇందిరా ప్రభుత్వం కుటుంబ నియంత్రణ చికిత్సలు బలవంతంగా చేసిందని గుర్తు చేశారు. పార్లమెంట్ ఆమోదం లేకుండా ప్రజల పట్ల కిరాతకంగా ఇందిరా ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. 15 ఏళ్ల మైనర్ బాలుడిని కూడా ఆపరేషన్ చేశారని గుర్తు చేశారు. ఒక మురికివాడపై పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి వందలాది మందిని చంపితే జనతా ప్రభుత్వం వచ్చాక ఆ విషయం వెలుగు చూసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ నడిబొడులో ప్రజలను ఎన్కౌంటర్ చేసిన పాపం కాంగ్రెస్ ఎమర్జెన్సీ ప్రభుత్వాన్నిదని విమర్శించారు. రాజ్యాంగం ఎంతో చక్కగా అమలు చేస్తున్న భారతదేశం నాదేశం అని ఎంతోమంది గర్వంగా చెప్పుకుంటున్నారని అన్నారు. ఇలాంటి భారతదేశంలో రాజ్యాంగ చట్టాలను పరిరక్షించాల్సిన కొందరు పాలకులు పరిహాసం చేస్తున్నారని దానికి నిదర్శనమే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమని విమర్శించారు. ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛను హరించడం అన్యాయమని అన్నారు. కొన్నేళ్ల నుంచి గత ప్రభుత్వం 50వేల మంది ఫోన్లను ట్యాపింగ్ చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడింది అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏబి కాంప్లెక్స్ లో ఎమర్జెన్సీలో జైలు జీవితాన్ని అనుభవించిన స్థానికులు కందూరి కృష్ణారెడ్డి సిరసని, బాల్ రెడ్డి, రఘుపతి రెడ్డి, వీరాంజనేయులు గౌడ్, మహమ్మద్ జామిలను ప్రత్యేకంగా సన్మానించారు. అదేవిధంగా స్థానిక జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి బాల రాజేష్ సారాపు రమేష్ భాస్కర్ రమేష్ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో జరగగా ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా అందే బాబయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్ దేపల్లి అశోక్ గౌడ్ కమ్మరి భూపాల్ చారి కందూరు మనోహర్ రెడ్డి నందిగామ వెంకటేష్, ప్రశాంత్ తదితరులు హాజరయ్యారు

## మునిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక లో రైతు భరోసా సంబురాలు





తెలుగు వెలుగు ప్రతినిధి

ఆందోల్ నియోజకవర్గం మునిపల్లి జూన్ 24 భారతీయ వెలుగు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మత్రి వర్యులు దామోదర రాజా నరసింహా ఆదేశాల మేరకు. ఈరోజు మునిపల్లి మండల కేంద్రం లోని రైతు వేదిక లో రైతు భరోసా స%శీ%బురాలు. 9. రోజుల్లో 9వేల కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాలో వేసిన ఘనత ప్రజా ప్రభుత్వనిధి. రైతు భరోసా సంబురాలల్లో పాల్గొన్న అగ్రికల్చర్ ఆఫీసర్ అనిత మేడం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ ఉప అధ్యక్షులు రసూల్ పటేల్ . సీనియర్ నాయకులు రాజు దొర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజు తాజా మాజీ ఎంపీటీసీ పాండు సీనియర్ నాయకులు మక్షుద్ పటేల్ మునిపల్లి గ్రామ యువ నాయకులు నరేష్. మార్కెట్ కమిటీ డైరాక్టర్ మహేష్. అమరేశ్వర్ తాటిపల్లి గ్రామ నాయకులు ప్రదీప్ రైతులు మరియు యువత పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## చేతి వృత్తి వస్తువుల ప్రదర్శన



తెలుగు వెలుగు ప్రతినిధి

అమ్మకాలను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి, మంత్రులు

కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ప్రతి సంవత్సరం బోనాలకు ముందు ఏర్పాటు చేసే చేతివృత్తుల మేళాలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సహకారంతో నేడు తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రక్కన 30 స్టాళ్లతో ఏర్పాటు చేసిన బిసి చేతి కులవృత్తుల వస్తువుల ప్రదర్శన, అమ్మకాలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రీ మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు మరియు యువజన శాఖ మంత్రి వర్యులుడా"వాకిటి శ్రీహరి బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## జూలై 24న భవన నిర్మాణ అసంఘటిత కార్మికుల మహాధర్నా



తెలుగు వెలుగు ప్రతినిధి

జేఎస్టీయూసీ కరపత్రం ఆవిష్కరించిన కేఎస్ఆర్ గౌడ భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని, కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. భవన నిర్మాణ, అసంఘటిత కార్మికులు శ్రమ దోపిడికీ గురవుతున్నారని, వారికి చట్టాలు ఉపయోగపడటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ అసంఘటిత కార్మికుల మహాధర్నా జూలై 24న హైదరాబాద్లోని ఇందిరాపార్కు వద్ద జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు సంభం దించిన కరపత్రాన్ని ఆయన హైదరాబాదులోని మెట్టుగూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో జేఎస్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ గణేష్, కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్, పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మర్ల ఆంజనేయులు తదితరులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జేఎస్టీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం మాట్లాడుతూ 60 ఏళ్లు నిండిన ప్రతి కార్మికు

## ఎల్లమ్మ తల్లి గుడికి వచ్చి గుడిని సందర్శించిన గౌరవ దాత్రినాత్ గౌడ్



తెలుగు వెలుగు ప్రతినిధి

మా ఆహ్వానాన్ని మన్నించి మా హుడా కాలనీలోని ఎల్లమ్మ తల్లి గుడికి వచ్చి గుడిని సందర్శించిన గౌరవ దాత్రినాత్ గౌడ్ గారికి ఎంతో కృతజ్ఞతలు ఆయన పిలిచిన వెంటనే రావడం మాకెంతో సంతోషం చిన్న తనములోని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి సహృదయులు మా గుడి నిర్మాణానికి కూడా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది వారికి వారి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు తప్పకుండా ఉంటాయని భగవంతుని కోరుతున్న మీ మిద్దెల మల్లారెడ్డి మనోహర్ గౌడ్

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏఐ టెక్నాలజీ ప్రవేశ పెట్టండి

శ్రీకాళహస్తి, తెలుగు వెలుగు ప్రతినిధి

: తిరుమలకంటే ముందుగానే శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏఐ టెక్నాలజీని ప్రవేశపెట్టాలని గూగుల్ వైస్ ప్రెసిడెంట్ తోట చందును ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి కోరారు. ముక్కంటి క్షేత్రంలో బుధవారం కుటుంబ సమేతంగా తోట చందు ప్రత్యేక రాహుకేతు సర్పదోష నివారణ పూజలను చేయించుకున్నారు. అనంతరం జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకు న్నారు. వీరికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్, ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం చందుతో ఎమ్మెల్యే చర్చించారు. తిరుమలలో శ్రీవారి దర్శనం త్వరగా అయ్యేలా ఏఐ టెక్నాలజీని వినియోగించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. క్యూలైన్లలోకి వచ్చే భక్తుల వివరాలను ఏఐ కెమెరాలు సేకరిస్తాయని తెలిపారు. సర్వదర్శనం, స్లాటెడ్ దర్శనం, ప్రత్యేక దర్శనం చేసుకునే భక్తుల వివరాలను లెక్కిస్తారన్నారు. దీంతో దర్శనానికయ్యే సమయం తెలుస్తుందని గంటకంటే తక్కువ సమయంలో దర్శనం పూర్తవుతుందన్నారు. తిరుమలకంటే ముందుగానే శ్రీకాళహస్తీవ్వరాలయంలో ఈ టెక్నాలజీని ప్రవేశపెట్టాలని చందును కోరారు. దీనివ్ల ఆలయంలో రాహుకేతు సమయంలో రద్దీని నివారించడం, అధిక సంఖ్యలో భక్తులు వస్తే



త్వరితగతిన దర్శనం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, నాయకులు రావిళ్ల మునిరాజానాయుడు, కాసరం రమేష్, తాటిపర్తి రవీంద్రనాథ్‌రెడ్డి, బుజ్జి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## పీజీ సెట్ ఫలితాల్లో ఎస్వీయూ పరిధిలో 87 శాతం ఉత్తీర్ణత

తిరుపతి తెలుగు వెలుగు ప్రతినిధి

రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో ప్రవేశానికి నిర్వహించిన ఏపీ పీజీసెట్ ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. ఈ ఏడాది ఎస్వీ యూనివర్సిటీ ఈ పరీక్ష నిర్వహించింది. ఈ ఫలితాల వివరాలను ఎస్వీయూ వీసీ అప్పారావు, రిజిస్ట్రారు మాదాల భూపతి నాయుడు పీజీ సెట్ కన్వీనరు, ఓఆర్ఐ ప్రొఫెసర్ పీసీ వెంటేశ్వర్లు వెల్లడించారు. ఎస్వీయూ రీజియన్‌లో పీజీసెట్‌కు 6800 మంది దరఖాస్తు చేసుకోగా, 5764 మంది పరీక్ష రాశారు. వీరిలో 5019 మంది ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రంలోని 17 యూనివర్సిటీల్లోని 143 సబ్జెక్టులలో పీజీ ప్రవేశానికిగాను 31 సబ్జెక్టులకు పరీక్ష నిర్వహించారు. చిత్తూరు జిల్లాకు చెందిన ప్రేమ్‌కుమార్ జనరల్.. దివ్యేషరెడ్డి జాగ్రఫీలో ప్రథమ ర్యాంకు సాధించారు. పీజీసెట్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడిలో వేగం, పారదర్శకత పాటించినట్టు అధికారులు చెప్పారు.



ఈ కార్యక్రమంలో సీడీసీ డీన్ చెంద్రాయుడు, రీసెర్చ్ డీన్ నరసింహ, కల్చరల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ చౌదరి, ప్రిన్సిపాళ్ళు నరసయ్య, శ్రీనివాసులు, పద్మావతి, సుధారాణి, డెవల్‌పమెంట్ డీన్ బాలాజీ, పీజీసెట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రాల్లో ఆధునిక పరికరాలు



చిత్తూరు సిటీ, : అగ్నిమాపక కేంద్రాలకు ఆధునిక పరికరాలు రానున్నాయని రీజనల్ ఫైర్ ఆఫీసర్ (ఆర్ఎఫవో) భూపాల్ రెడ్డి చెప్పారు. జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాల తనిఖీల్లో భాగంగా ఆయన బుధవారం జిల్లాకొచ్చారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ములకలచెరువు, పాకాలలో నూతన అగ్నిమాపక కేంద్రాల నిర్మాణానికి ఒక్కో భవనానికి రూ.2.25 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. వాయల్పాడులో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి రూ.15లక్షలు మంజూరైనట్లు తెలిపారు. వెదురుకుప్పం, సదుంలో నూతన అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటుకు గతంలో ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అన్నారు. అగ్నిమాపక కేంద్రాల్లో సిబ్బంది కొరత ఉందని.. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని తెలియజేశారు. డీఎఫవో పెద్దిరెడ్డి, ఏడీఎఫవో కరుణాకర్ పాల్గొన్నారు.

## అన్‌లోడింగుకు దారేది?

%గుడిపాల, జూన్ 25(ఆంధ్రజ్యోతి): సంవత్సర కాలం కంటికి రెప్పలా కాపాడుకున్న మామిడి పంట రైతుకు కన్నీళ్లే మిగుల్చుతోంది.ఏదో ఒక ధరకు పంట అమ్ముకుందామనుకున్న రైతులు పల్ప్ పరిశ్రమల పర్మిట్లు దొరక్క నానా అవస్థలు పడుతున్నారు.ఎలాగోలా పర్మిట్ సంపాదించి ట్రాక్టర్‌లో మామిడి కాయలు తోలుకొస్తే పల్ప్ పరిశ్రమల ముందు రోజుల తరబడి అన్‌లోడ్ ఎప్పుడవుతాయా అని ఎదురుచూడాల్సివస్తోంది.దాదాపు 15రోజులుగా మామిడి తోటల్లోని కాయలు కొసుకొచ్చి జ్యూస్ ఫ్యాక్టరీల వద్ద రైతులు రేయింబవళ్లు సరైన తిండీనిద్ర లేక అవస్థలు పడుతున్నారు.గుడిపాల మండలంలోని తాస, ఫుడ్ అండ్ ఇన్స్ జ్యూస్ ఫ్యాక్టరీల వద్ద బుధవారం కూడా నాలుగు కిలో మేటర్ల మేర మామిడి లోడ్డున్న ట్రాక్టర్లు బారులు తీరాయి.తాస ఫ్యాక్టరీ వద్ద సిఫార్సులు ఎక్కువగా ఉండడంతో తమను చిన్నచూపు చూస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# లోతట్టు ప్రాంతాల్లోకి నీరు

### విశాఖ వ్యాలీ స్కూలు వద్ద 37.75 మి.మీ.వర్షపాతం నమోదు



విశాఖపట్నం, తెలుగు వెలుగు ప్రతి నిధి బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బుధవారం నగ రంలో ముసురు వాతావరణం నెలకొంది. తెల్లవారుజాము నుంచే జల్లులు మొదల య్యాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ దఫదఫాలుగా వర్షం పడుతూనే ఉంది. ఉదయం స్కూళ్లు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బందిపడ్డారు. మధ్యాహ్నం 12 గంటల తరువాత వర్షం జోరందు కోవడంతో ఆరుబయట ఉన్నవారంతా తడిసి ముద్దయ్యారు. భారీ వర్షానికి ఎంవీపీ కాలనీ, ఆరిలోవ, పూర్ణామార్కెట్, రైల్వేన్యూకాలనీ, జ్ఞానాపురం తదితర ప్రాంతాల్లో గల లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరింది. సిరిపురంలో రోడ్లపై వర్షం నీరు నిలిచిపోయింది. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ నగర పరిధిలోని అనేక ప్రాంతాల్లో వర్షపాతం వివరాలను పరిశీలిస్తే...విశాఖ వ్యాలీ స్కూల్ వద్ద 37.75 మిల్లీమీటర్లు, ఎండాడలో 36.25, సీతమ్మధారలో 36.25, పెందుర్తిలో 34.25, ముడసర్లోవలో 31 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ సీజన్‌లో మొదటిసారిగా రోజంతా ముసురుపట్టి వర్షం కురిసింది. గురువారం కూడా నగరంలో ఎక్కువచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. కాగా కొద్దిరోజులుగా తీవ్రమైన ఎండలతో ఉక్కిరిబిక్కిరైన నగరవాసులు రెండు రోజుల నుంచి

# కలగా నైట్ ఎక్స్‌ప్రెస్

**అడ్డుకుంటున్న ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు?**
**రైల్వేలో లాబీయింగ్ చేస్తున్నారనే అపోహలు**
**ఇప్పుడు విశాఖ కేంద్రంగా జోన్ కూడా ఏర్పాటవుతున్నందున రెండు నగరాల మధ్య ట్రైన్‌ను నడపాలని ప్రయాణికుల డిమాండ్**

(విశాఖపట్నం తెలుగు వెలుగు ప్రతినిధి

విశాఖపట్నం ఆర్థిక రాజధాని. విజయవాడ రాష్ట్ర రాజధాని. ఇక్కడి నుంచి విజయవాడ కు రైలులో ఆరు గంటల ప్రయాణం. అయితే అత్యవసరంగా విజయవాడ వెళ్లాల్సి వస్తే ఏ రైలులోనూ కనీసం సీటు దొరికే పరిస్థితి లేదు. రాష్ట్రంలో పక్కనే ఉన్న మరో నగరానికి వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యం లేనప్పుడు ఎందుకీ ఈ రైల్వే జోన్లు...డివిజన్లు?విశాఖలో రాత్రి ఎక్కి...ఉదయం విజయవాడలో దిగేలా ఒక నైట్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ వేయాలని నలభై ఏళ్లుగా విశాఖపట్నం ఎంపీలు కోరుతుంటే ఈస్ట్ కోస్ట్ రైల్వే అధికారులు పట్టించుకోలేదు. రాత్రి పూట విశాఖ నుంచి విజయవాడ మీదుగా వెళ్లే రైళ్లు బోలెడు ఉన్నాయంటూ ఓ జాబితా చూపిస్తున్నారు. ఫలక్‌నుమా, పూరీ-తిరుపతి, హౌరా ఎక్స్‌ప్రెస్, కోణార్క్...ఇవన్నీ రాత్రి పూటే విశాఖలో బయలుదేరతాయని, మరుసటిరోజు ఉదయానికి విజయవాడ చేరతాయని రైల్వే అధికారులు చెబుతున్నారు. అయితే వాటిలో విశాఖపట్నానికి కేటాయించే బెర్తులు తక్కువ. రాత్రి ప్రయాణం కాబట్టి తప్పనిసరిగా బెర్త్ అవసరం. కానీ డిమాండ్‌కు తగిన సంఖ్యలో బెర్తులు లేకపోవడం వల్ల వాటిలో విజయవాడ వెళ్లే అవకాశం దక్కడం లేదు. అది కూడా నెల రోజుల ముందు రిజర్వేషన్ చేసుకుంటేనే వాటిలో బెర్తు లభిస్తుంది. విజయవాడ వెళ్లడానికి కూడా నెల రోజుల ముందు ప్రణాళిక ఉంటే తప్ప రైలులో సీటు దొరకని దుస్థితివిశాఖ నుంచి నేరుగా విజయవాడకు నైట్ ఎక్స్‌ప్రెస్ ఇక్కడ రాత్రి 10-11 గంటల మధ్య బయలుదేరి తెల్లవారుజామున విజయవాడ చేరేలా నడిపితే ఉత్తరాంధ్ర వాసులందరికీ ఉపయోగపడుతుంది. విజయవాడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఉదయం ఆరు గంటల నుంచే కనెక్టింగ్ రైళ్లు అనేకం ఉన్నాయి. హైదరాబాద్, చెన్నై, తిరుపతి, బెంగళూరు ఇలా...ఎక్కడికైనా అక్కడి నుంచి వెళ్లిపోవచ్చు. అదేవిధంగా రాజధాని పనులపై వెళ్లేవారు కూడా వేగంగా వాటిని ముగించుకొని రాత్రికి మళ్లీ అదే రైలులో అటు నుంచి బయలుదేరి విశాఖపట్నం వచ్చేయవచ్చు. ఇటు నుంచి ఒక రైలు వేసి, రాత్రికి మళ్లీ అదే రైలును అటు నుంచి నడపడానికి రైల్వే అధికారులకు కలిగే ఇబ్బంది ఏమిటో అర్థం కావడం లేదు. విజయవాడ నుంచి విశాఖపట్నం రాత్రి పూట రావాలన్నా అదే సమస్య. గోదావరి, విశాఖ ఎక్స్‌ప్రెస్, ఫలక్‌నుమా వంటివి పట్టుకొని రావాలి. వాటిలో కూడా విజయవాడకు ఎక్కువ బెర్తులు ఉండవు. ముందుగా రిజర్వేషన్ చేసుకుంటే తప్ప అవి కూడా దొరకవు. అందుకని వెంటనే రెండు నగరాల మధ్య ఇంటర్ సిటీ నైట్ ఎక్స్‌ప్రెస్ ఒకటి



ప్రారంభించాల్సి ఉంది.

ప్రైవేటు ట్రావెల్స్‌తో కలిసి లాబీయింగ్

ఉత్తరాంధ్ర నుంచి విజయవాడకు రోజుకు 200 బస్సులు వెళు తున్నాయి. అందులో ఒక్క విశాఖపట్నం నుంచే ఆర్‌టీసీ 42 బస్సులు నడుపుతోంది. మిగిలిన 160 బస్సులు ప్రైవేటు ట్రావెల్స్‌వి. ఆర్టీసీలో బస్సు చార్జీ అత్యధికంగా రూ.920. అదే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అయితే కనీస చార్జి వేయి రూపాయలు, బస్సు బయలుదేరే టైమ్ దగ్గర పడుతున్న కొద్దీ అది పెరుగుతుంది. అలా రూ.1,500 నుంచి రూ.1,600 వరకూ వసూలు చేస్తారు. పండగ సీజన్లలో అయితే రూ.2 వేలు. ఈ ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలకు, రైల్వేలో కొందరు అధికారులకు మధ్య లాబీయింగ్ ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. అందుకే విశాఖ-విజయవాడ మధ్య నైట్ ఎక్స్‌ప్రెస్ వేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ ఇటు నుంచి అటు, అటు నుంచి ఇటు రాత్రిపూట నడిస్తే ట్రావెల్స్‌కు డిమాండ్ ఉండదు. అందుకని వారు రైల్వే అధికారులను మచ్చిక చేసుకొని కొత్త రైళ్లు రాకుండా చేస్తున్నారని రైల్వే వర్గాల్లోనే ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు ప్రత్యేకంగా విశాఖ కేంద్రంగా రైల్వే జోన్, దానికి జీఎం కూడా నియమితులైనందున వీలైనంత త్వరగా రెండు నగరాల మధ్య ఇంటర్ సిటీ నైట్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభించాల్సిన అవసరం ఉంది.

## ప్రజాస్వామ్యంలో నియంతలకు, విధ్వంసకారులకు చోటులేదు



విజయవాడ తెలుగు వెలుగు ప్రతినిది

దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటికి 50 ఏళ్లు పూర్తయ్యాయని, ఆ అరాచక, అప్రజాస్వామిక పాలన నేటికీ మానని గాయంగా మిగిలిందని సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడ తుమ్మల పల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన 'సంవిధాన్ హత్యా దివస్' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఆరేళ్ల కిందట ఇదే రోజు ప్రజా వేదిక కూల్చారని.. ప్రజావేదిక కూల్చివేతకు ఆరేళ్లు సందర్భంగా ఈ సంవిధాన్ హత్యా దివస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "ప్రజావేదిక కూల్చి వేతతో గత ప్రభుత్వం విధ్వంస పాలనకు తెరతీసింది. ఎమర్జె న్సీని మించిన నియంతృత్వ పాలన గత ఐదేళ్లూ చూశాం. ప్రజా స్వామ్యంలో నియంతలకు, విధ్వంసకారులకు చోటు లేదు. నియంతలకు చోటులేదని ఓటుహక్కు ద్వారా ప్రజలు చాటిచెప్పారు. కూల్చివేత నేతలను పంపించి.. పునర్మిర్మాణ బాధ్యతలు మాకు ఇచ్చారు. రాష్ట్ర పురోగతి కోసం కసి, పట్టు దలతో పనిచేస్తున్నామని ఆయన అన్నారు.అమరావతి: 20 27లో జరిగే గోదావరి పుష్కరాలపై ఏపీ ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. 12 మంది మంత్రులతో ఉపసంఘాన్ని ఏర్పాటు చేస్తూ సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. గోదావరి పుష్కరాలను విజయవంతం చేసేం దుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉపసంఘం కార్యాచరణ రూ పొందించనుంది. ఉప సంఘంలో సభ్యులుగా మంత్రులు ఆనం రామనారా యణరెడ్డి, నిమ్మల రామానాయుడు, అన గా ని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, పొంగూరు నారాయణ, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, రాంప్రసాద్‌రెడ్డి, సత్య కు మార్ యాదవ్, బీసీ జనార్దన్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, పయ్యావుల కేశవ్ ఉన్నారు. ఆయా శాఖల అధికారులు మం త్రివర్గ ఉప సంఘానికి సహకరించాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.

### పలు అభివృద్ధి పనుల నిమిత్తం
## హెచ్‌పీసీఎల్ 8.75 కోట్ల విరాళం

విశాఖపట్టణం తెలుగు వెలుగు ప్రతినిధి

: జిల్లాలోని పలు అభివృద్ధి పనులు, అగ్నిమాపక వాహనాల కొనుగోలు నిమిత్తం హెచ్.పి.సి.ఎల్. సంస్థ జిల్లా యంత్రాంగానికి రూ.8.75 కోట్ల విరాళం ప్రకటించింది. ఈ మేరకు పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు సమక్షంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ లతో సదరు సంస్థ ప్రతినిధులు కలెక్టర్ ఛాంబర్లో బుధవారం సాయంత్రం ఒప్పందాలు కుదుర్చుకున్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని గుల్లలపాలెం, రామ నగర్ లలో డ్రెయిన్లు నిర్మించేందుకు జీవీఎంసీకి రూ.8 కోట్లు అందించింది. అలాగే ఆధునిక సదుపాయాలు కలిగిన మూడు మిస్ట్ అగ్నిమాపక యంత్రాలను కొనుగోలు చేసుందుకు గాను జిల్లా యంత్రాంగానికి రూ.75 లక్షల ఆర్థిక సాయం అందజేసింది.

# వసతికి విద్యార్థుల పాట్లు



చోడవరం, తెలుగు వెలుగు ప్రతినిధి

): వేసవి సెలవులు ముగిసి, విద్యా సంస్థలు తెరిచేనాటికి సాంఘిక సంక్షేమ వసతిగృహాలకు మరమ్మతులు పూర్తి చేసి, విద్యార్థులకు సిద్ధం చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి కాంట్రాక్టర్ నిర్వాకం కారణంగా గండిపడింది. వసతిగృహాల మరమ్మతు పనులు చేపట్టిన కాంట్రాక్టర్, బిల్లులు విడుదల కాలేదన్న సాకుతో పనులు మధ్యలోనే వదిలేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం కావడం, ఇటుచూస్తే వసతిగృహాల మరమ్మతు పనులు పూర్తికాకపోవడంతో విద్యార్థులు రోజూ వ్యయప్రయాసలతో ఇంటి నుంచి కళాశాలలకు రాకపోకలు సాగిస్తున్నారు. చోడవరం పట్టణంలో సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన కళాశాల బాలుర వసతిగృహం సిటిజన్ కాలనీలో, బాలికల వసతిగృహం చీడికాడ రోడ్డులో ఉన్నాయి. చాలా ఏళ్ల నుంచి నిర్వహణ లేకపోవడంతో శి?థిలావస్థకు చేరాయి. వర్షం కురిస్తే శ్లాబ్ నుంచి నీరు కారుతున్నది. కిటికీల తలుపులు సరిగా లేకపోవడంతో దోమలు, ఈగల బెడదతోపాటు చలితో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మరుగుదొడ్లు అధ్వానంగా తయారయ్యాయి. విద్యార్థులు ఈ సమస్యలను గత ప్రభుత్వ హయాంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ మరమ్మతులు చేయించలేదు. గత ఏడాది అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహాల్లో సౌకర్యాలను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించింది. అయితే అప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో మరమ్మతు, అభివృద్ధి పనులు చేపట్టడానికి వీలుకాలేదు. దీంతో ఈ ఏడాది వేసవి సెలవుల్లో పనులు చేయించాలని ఆదేశించడమే కాకుండా మార్చి నెలలో అన్ని వసతిగృహాల మరమ్మతులకు ని?ధులు మంజూరు చేసింది. చోడవరంలో కళాశాలల విద్యార్థులకు చెందిన రెండు వసతిగృహాలకు రూ.60 లక్షలు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్ అదే నెలల మరమ్మతు పనులు మొదలుపెట్టారు. వేసవి సెలవుల అనంతరం కళాశాలలు పునఃప్రారంభం అయ్యేనాటికి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. తొలుత చురుగ్గానే పనులు జరిగాయి. సుమారు రూ.30 లక్షల మేర పనులు పూర్తయిన తరువాత అధికారుల ద్వారా కాంట్రాక్టర్ బిల్లులు అప్‌లోడ్ చేయించారు. నిధులు విడుదల అయిన తరువాత మిగిలిన పనులు చేయాలన్న ఉద్దేశంతో కాంట్రాక్టర్ పనులు ఆపేశారు. ఇది జరిగి సుమారు నెలన్నర అవుతున్నది. కానీ బిల్లు మాత్రం మంజూరు కాలేదు.. కాంట్రాక్టర్ పనులను పునరుద్ధరించలేదు. బాలుర వసతిగృహానికి సంబంధించి సగం గదులకు పైకప్పు వేసి మిగిలిన గదులను వదిలేశారు. మరుగు దొడ్లు సిద్ధం అయినప్పటికీ వాటికి రన్నింగ్ వాటర్ సదుపాయం కల్పించలేదు. పై కప్పు వేసిన గదులకు విద్యుత్ వైరింగ్, ఫ్యాన్లు, ఇతర పనులు చేయలేదు. బాలికల వసతిగృహంలో గదులకు పైకప్పు పూర్తయినప్పటికీ గదుల్లో చేయవలసిన పనులు అలాగే ఉండిపోయాయి. మొత్తం పనులు పూర్తయితే తప్ప విద్యార్థులు ఆశ్రయం పొందడానికి వీలకాదు.ఇళ్ల నుంచి రాకపోకలు చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోని మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్థులు చోడవరంలో ఇంటర్, డిగ్రీ చదువుతూ, ఈ వసతిగృహాల్లో ఆశ్రయం పొందుతుంటారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ, వసతిగృహాలు అందుబాటులోకి రాకపోవడంతో ఇతర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజూ ఇళ్ల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఆర్టీసీ బస్సులు అన్ని గ్రామాలకు లేకపోవడంతో ఎక్కువ మంది విద్యార్థులు సర్వీసు ఆటోల్లో వస్తున్నారు. చార్జీల కోసం చేతి డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తున్నదని, అంతేకాక ఉదయం ఇంటి వద్ద వంటపూర్తికాకపోతే మధ్యాహ్న భోజనం ఇక్కడ హెూటళ్లలో చేస్తున్నట్టు చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వసతిగృహాల మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తిచేయించాలని విద్యార్థులు కోరుతున్నారు. కాగా వసతిగృహాల్లో మరమ్మతు పనులు ఆగిపోవడంపై జిల్లా సహాయ సంక్షేమ శాఖ అధికారి బి.ఈశ్వరరావును 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. కాంట్రాక్టర్ పనులు ఆపేసిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఇప్పటికే కాంట్రాక్టర్‌కు చెప్పామని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి వసతిగృహాలను విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని ఆయన తెలిపారు.

## పులిచింతల ప్రాజెక్టులో విద్యుదుత్పత్తి ప్రారంభం

చింతలపాలెం, : తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులోని పులిచింతల ప్రాజెక్టు ఎడమ వైపున ఉన్న తెలంగాణ విద్యుత్ కేంద్రం నుంచి విద్యుదుత్పత్తి ప్రారంభమైంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు(175 అడుగులు) కాగా, బుధవారం మధ్యాహ్నం మూడు గంటల వరకు 24.0030 టీఎంసీలుగా(48.35 అడుగులు) నమోదైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాగునీటి అవసరాల నిమిత్తం పులిచింతల పవర్ హౌస్ ఒక యూనిట్ నుంచి రెండు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తూ విద్యుదుత్పత్తి ప్రారంభించారు. పులిచింతల విద్యుత్ కేంద్రంలో పూర్తిసామర్థ్యం 120మెగావాట్ల విద్యు దుత్పత్తి కాగా, ఒక యూనిట్ నుంచి 15 మెగావాట్ల విద్యుదుద్పత్తి ప్రారంభించామని ఎస్ఈ దేశ్యానాయక్ తెలిపారు.బీ.వెల్లెంల రిజర్వాయర్‌లోకి నీటి విడుదనార్కట్‌పల్లి: నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని బీ.వెల్లెంల ఉదయసముద్రం ఎత్తిపోతల ప్రాజెక్టు రిజర్వాయర్‌లోకి బుధవారం సాయంత్రం నుంచి ప్రాజెక్టు అ?ధికారులు నీటి విడుదల ప్రా రంభించారు. ప్రాజెక్టు సీఈ ఆదేశాల మేరకు డీఈఈ విఠలేశ్వర్ ఒక మోటారును ఆన్‌చేసి నీటిని విడుదలచేశారు. గత వేసవికాలంలో చు ట్టుపక్కల గ్రామాల్లో నెలకొన్న తీవ్రమైన తాగునీటి ఎద్దడి నివారణ కోసం ప్రధాన కాల్వల ద్వారా చెర్వుల్లోకి నీటిని విడుదల చేశారు. దీంతో రిజర్వాయర్‌లో నీటి నిల్వలు డెడ్ స్టోరేజీకి చేరాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 0.302టీఎంసీలు కాగా ఎగువ పానగల్ ఉదయసముద్రం రిజర్వాయర్‌లో నీటి లభ్యత ఆధారంగా



బీ.వెల్లెంల రిజర్వాయర్ నింపనున్నారు. 24గంటల పాటు ఒక మోటారు మాత్రమే నడపనున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారుడెడ్ స్టోరేజీకి చేరిన డిండి రిజర్వాయర్ వర్షాధార మధ్యతరహా ప్రాజెక్టు డిండి రిజర్వాయర్ డెడ్ స్టోరేజీకి చేరింది. ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 36 అడుగులుకాగా(2.4 టీఎంసీలు) ప్రస్తుత నీటిమట్టం 11అడుగులు(0.25 టీఎంసీ)గా కనిష్ట స్థాయికి చేరింది. రిజర్వాయర్ కుడి, ఎడమ కాల్వల పరిధిలోని 12,500 ఎకరాలు గత వానాకాలం, యాసంగి సీజన్‌లో సాగులోకి వచ్చింది. యాసంగి సీజన్‌కు 2024 డిసెంబరు 11న నీటిని విడుదల చేశారు. మునుపెన్నడూ విధంగా వానాకాలం, యాసంగి రెండు సీజన్‌లకు వ్యవసాయ భూములకు సాగునీరు అందడంతో రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. ప్రాజెక్టుపై ఆధారపడిన 400 మంది మత్స్యకారులు జీవనోపాధి పొందారు.

## 27న విద్యుత్ సరఫరాకు అంతరాయం



ఆముదాలవలస తెలుగు వెలుగు ప్రతినిధి

33/11 కె.వి పార్వతీశం పేట సబ్ -స్టేషన్ పరిధి లో గల 11 కెవి వెంకయ్య పేట ఫీడర్ మరియు 11 కె.వి అక్కుల పేట (పొన్నం పేట ) ఫీడర్ లో మరమ్మత్తులు కారణంగా దెబ్బతిన్న పోల్స్ మరియు తీగలు మార్చడానికి మరియు చెట్ల కొమ్మలు తొలగించే భాగంగా ఈనెల 27వ తారీఖు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు మున్సిపాలిటీ పరిది లో తిమ్మాపురం, జగ్గ శాస్త్రులుల పేట, చంద్ర హర్ష ఆక్వా, కెజిబివి స్కూల్, ఆర్ఆర్ గ్రానైటీ, ఆమదాలవలస రూరల్ పరిది లో మండాది, మండాది బ్రిక్, అక్కులపెట పేట, సంతకొత్త వలస, చిన జొన్న వలస, పెద జొన్న వలస, దన్నాన్ పేట, మునగవలస, రామచంద్రాపురం, పొన్నం పేట, గాజుల కొల్లి వలస ప్రాంతాలకు విధ్యుత్ సరఫరా నిలిపివేయబడునని శ్రీకాకుళం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వర రావు ఓ ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారు సహకరించాలని కోరారు.

# రామగుండం 'రైజింగ్'...

గోదావరిఖని, : 'తెలంగాణ రైజింగ్' అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రగతిపథాన్ని కొనసాగిస్తోంది. రామగుండంలో అభివృద్ధి వేగంగా సాగుతోంది. ఏడాదిన్నర కాలంలో రూ.900కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. గోదావరిఖని, ఎన్‌టీపీసీ, ఎఫ్‌సీఐ, రామగుండం సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయి. రోడ్లు, డ్రైనేజీలు, ఫ్లై ఓవర్ల నిర్మాణాలతో మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయి. ఆసుపత్రుల నిర్మాణాలు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, నర్సింగ్ కళాశాల, కొత్త షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇలా రకరకాలుగా ఏక కాలంలోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. గోదావరిఖని జీఎం ఆఫీస్ చౌరస్తా నుంచి రామగుండం బీ పవర్‌హౌస్ వరకు ఎన్‌టీపీసీ, ఎఫ్‌సీఐ టర్నింగ్, మున్సిపల్ జంక్షన్ ఐదు చోట్ల సెంటర్ల వెడల్పుతో పాటు అభివృద్ధికి ప్రణాళికలు జరిగాయి. రాజీవ్ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీయూఎఫ్ఐడీసీ) ద్వారా రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, నాలాల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా కార్పొరేషన్ పరిధిలోని మురికి నీరు వ్యర్థాలను శుద్ధి చేసి గోదావరి నదిలోకి వదిలేందుకు ఐదు సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నారు. సీఆర్ఆర్, ఎంఆర్ఆర్ పథకాల కింద అంతర్గాం, పాలకుర్తి మండలాల్లోని గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయలకు ఖర్చు చేస్తున్నారు. గోదావరిఖని జీఎం ఆఫీస్ సమీపంలో నుంచి రామగుండం బీ పవర్‌హౌస్ వరకు రాజీవ్ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణ పనులు చేస్తున్నారు. ఎల్‌బీనగర్ సెంటర్‌లో నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం జరుగుతున్నది. సిమ్స్ మెడికల్ కళాశాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి మెడికోలు, వైద్య సిబ్బంది రాకపోకలు జరిపేందుకు రాజీవ్ రహదారిపై ఫుట్‌పాత్ ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నారు. కలెక్టర్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా సీసీ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. స్పెషల్



డెవలప్‌మెంట్ ఫండ్ కింద వివిధ కాలనీల్లో రోడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. 15వ ఆర్థిక సంఘం ద్వారా కార్పొరేషన్ అవసరాలకు వాహనాల కొనుగోళ్లు, రోడ్ల మరమ్మతు, కొత్త రోడ్ల నిర్మాణాలు చేస్తున్నారు. రామగుండం రైల్వే స్టేషన్ సమీపంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అనుమతి లభించింది. రామగుండం రైల్వే స్టేషన్ ఫ్లై ఓవర్ నుంచి పెద్దంపేట మీదుగా అంతర్గాం వెళ్లేందుకు రామగుండం ఫ్లై ఓవర్‌కు అనుసంధానంగా వై ఆర్మ్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. సెంటినరీ కాలనీలో ఉన్న జేఎన్‌టీయూసీ కళాశాల నుంచి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు ఫోర్‌లేన్ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయింది. ఇలా రూ.900కోట్ల నిధులతో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. బీ పవర్‌హౌస్ సమీపంలోని రామునిగుండాల గుట్టపై 180 అడుగుల ఎత్తుగల ఆంజనేయుని విగ్రహ నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నాయి. ఈ పనులన్నీ మరో సంవత్సర కాలంలో పూర్తి చేసే విధంగా నిర్మాణ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. పనులన్నీ ముగిస్తే రామగుండం ఒక కొత్త రూపును సంతరించుకోనున్నది.రామగుండం అభివృద్ధికి 'సింగరేణి నిధులు'సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో వేల కోట్ల రూపాయలు వ్యాపారం చేసినా గతంలో రామగుండం అభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేది కాదు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పరిశ్రమలు, ప్రభావిత ప్రాంతమైన రామగుండం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో ఈ ఏడాది కాలంలోనే రామగుండం అభివృద్ధికి సింగరేణి సంస్థ రూ.110కోట్లు మంజూరు చేసింది. గోదావరి తీరాన సమ్మక్క – సారలమ్మ జాతర ప్రాంగణం గోదావరి వరదతో ముంపునకు గురవుతుండడంతో పునర్ నిర్మాణ పనులు చేపట్టారు. సమ్మక్క – సారలమ్మ గద్దెలను పెంచడంతో పాటు వసతి గదులు, ప్రహారి, చుట్టూ సీసీ రోడ్లు, మట్టితో ఎత్తు పెంచడం, పార్కుల అభివృద్ధి వంటి పనులు చేపట్టారు. గోదావరిఖనిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు సాగుతున్నాయి. సుమారు 300షాపులను జనవరిలోగా నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. కాలనీల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం జరుగుతుంది. జీఎం ఆఫీస్ జంక్షన్ నుంచి ఆర్‌సీఓఏ క్లబ్, మెయిన్ చౌరస్తా మీదుగా ఫైవింక్లయిన్ వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. సింగరేణి కాలనీలకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్‌బెడ్‌ను నిర్మిస్తున్నారు. నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవపల్‌మెంట్ సెంటర్‌ను నిర్మించారు. సింగరేణి ఆధ్వర్యంలో క్యాత్ ల్యాబ్ నిర్మిస్తున్నారు. సింగరేణి కార్మిక కుటుంబాలతో పాటు స్థానిక ప్రజలకు, ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఉచితంగా వైద్యం అందించేలా ప్రతిపాదనలు చేశారు. ప్రభావిత గ్రామమైన జనగామలో పనులు సాగుతున్నాయి. పరిసర ప్రాంతాల్లో కమ్యూనిటీ హాల్స్, పాఠశాలలకు, ఆర్ఓ ప్లాంట్లకు నిధులు కేటాయించారు. సెంటినరీకాలనీ జేఎన్‌టీయూ నుంచి గోదావరిఖని వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి కూడా ఆమోద ముద్ర పడింది.మన నిధులు మన ప్రాంతంలోనే వెచ్చించాలి...ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌సింగరేణి సంస్థను గత ప్రభుత్వ పెద్దలు సొంత ఖజానాలా వాడుకున్నాయి. డీఎంఎఫ్‌టీ, సీఎస్‌ఆర్ నిధులను సిరిసిల్లా, సిద్ధిపేట, గజ్వేల్, హైదరాబాద్‌కు తరలించుకుపోయారు. పరిశ్రమలు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిందే. ఈ ప్రాంత వనరులతో వ్యాపారం చేసే పరిశ్రమలు ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు వెచ్చించాలి. సింగరేణి సంస్థ అభివృద్ధికి సహకరిస్తుంది. భవిష్యత్‌లో మరిన్ని నిధులు తీసుకువస్తాం. ఎన్‌టీపీసీ, ఆర్‌ఎఫ్‌సీఎల్‌లను కూడా భాగస్వామ్యం చేస్తాం. ఈ ప్రాంతానికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టాం.

### బాధిత కుటుంబానికి
## ప్రమాద బీమా అందజేత



**హిరమండలం** తెలుగు వెలుగు ప్రతినిధి :

స్థానిక విశాఖ గ్రామీణ బ్యాంక్ కోరాడ శాఖలో బుధవారం ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం కింద బాధిత కుటుంబానికి రెండు లక్షల రూపాయలు చెక్కును ఆ బ్యాంక్ మేనేజర్ శేఖర్ రెడ్డి, జడ్పిటిసి బుచ్చిబాబులు బాధిత డైన బేవర నారాయణరావు భార్య బేవరం నీలవేణికి అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ద్వారా మా ఖాతాదారులకు ఎన్నో సంక్షేమ బీమా పథకాలు ఉన్నాయని వాటిని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్రామ సర్వే య ర్లు మూడు రోజులు ముకుమ్మడి సెలవు లు

**పాతపట్నం**తెలుగు వెలుగు ప్రతినిధి :

పాతపట్నం మండలం గ్రామ సర్వేయర్ లు రాష్ట్ర సర్వేయర్ ల సంఘ పిలుపు మేరకు బుధవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజులు విధులు కు దూరంగా సెలవు పెడుతున్నాట్లు తెలిపారు.

## నర్సీపట్నంలో ప్రైవేటు కాలేజీల్లో దొంగతనం చేసిన ముద్దాయి ఫోటో విడుదల



నర్సీపట్నం తెలుగు వెలుగు ప్రతినిధి :నర్సీపట్నం రామారావ ుపేట ప్రాం తంలోని రెండు ప్రైవేటు కాలేజీల్లో నిన్న అర్ధరాత్రి జరిగిన దొంగ తనానికి సంబం ధించి, నిందితు డిగా భావి స్తున్న వ్యక్తి ఫోటోను నర్సీప ట్నం పోలీసులు బుధవారం విడుదల చేశారు. దొంగతనం ఘటనలో సుమారు రూ. 4 లక్షల వరకు నగదు చోరీకి గురైనట్లు కాలేజీల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా చోరీ చేసిన వ్యక్తిని గుర్తించిన పోలీసులు, అతడి ఫోటోను ప్రజలకు తెలియజేశారు. సమాచా రం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా చర్యలు ముమ్మరం చేసినట్లు సీఐ గోవిందరావు వెల్లడించారు. త్వరలోనే అతడిని అరెస్ట్ చేస్తామన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## వైఎస్ జగన్ ఒక రాజకీయ ఉన్మాది

### పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



పరవాడ తెలుగు వెలుగు ప్రతినిధి : రౌడీయిజంతో ఐదు సంవత్సరాలు పరిపాలించిన జగన్ మోహన్ రెడ్డి దారుణంగా ఓడిపోయినా ఇంకా పశ్చాత్తాపం కలగలేదని, అదే ఉన్మాదాన్ని ప్రవర్తిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఒక ప్రకటనలో విమర్శిం చారు. బుధవారం సుజాతనగర్లోని జనసేన పార్టీ క్యాంపు కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. అధికారంలోనూ ప్రతిపక్షంలోనూ ఇటువంటి నేరస్తులు మనల్ని చూస్తుంటారు..ఏం మాట్లాడు తున్నాం, ఏం చేస్తు న్నామ్ మనల్ని అభిమానించే వారిపై అదే ప్రభావం చూపి వారు కూడా అదే విధంగా ప్రవర్తించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో దురదృష్టం ఏంటంటే ముఖ్యమంత్రి గా పని చేసిన వ్యక్తి ఒక పార్టీని నడుపుతున్న అధ్యక్షుడు మానవత్వం లేకుండా ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు.తన కారు కింద సింగయ్య అనే వ్యక్తి పడితే జగన్మోహన్ రెడ్డి కనికరం లేకపోగా మనిషి ప్రాణాన్ని లెక్కచేయకుండా పోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ముళ్లపొద ల్లోకి అతడిని ఈడ్చివేసి జేజేలు కొట్టించుకోవడం దారుణం అన్నారు. తన ప్రచారం మోజులో కారుతో దళితుడిని తొక్కుకుం టూ నిర్దాక్షిణ్యంగా రోడ్డు మీద ఈడ్చు కుంటూ వెళ్లినా కూడా లెక్కలేకుండా పోయింద న్నారు. కారు డ్రైవరు పోలీసు శాఖకు సంబంధించిన ఉద్యోగి అతని కళ్ళముందుప్రమాదం జరిగితే ప్రాణాపాయ పరిస్థితి ఉందని చూడకుండా జగన్ నేరాల్లో అధికారులు సిబ్బంది కూడా పాల్పం చుకోవడం వారిని భాగస్వామ్యం కూడా చేశారని ఆరోపించారు.

## పాడేరు ఐటిడిఏ కి వెంటనే పూర్తిస్థాయి పివోనీ నియమించాలి



చింతపల్లి తెలుగు వెలుగు ప్రతినిధి :పాడేరు ఐటీడీఏకు పూర్తి స్థాయి ప్రాజెక్ట్ ఆఫీసర్ ( పీవో )ను నియ మించాలని గిరిజన సంక్షేమ శాఖమాజీ మంత్రి, వైఎస్సార్సీపీ సీనియర్ ఆయన స్థానిక. విలేకరులతో మాట్లాడుతూ ఐటీడీఏలో కీలకమైన పీవో పోస్టును ఇంతవరకు భర్తీ చేయకపోవడాన్ని ఆయన తప్పుబ ట్టారు. గతంలో ఉన్న పీవో బదిలీ అయి నెలలు గడిచినప్పటికీ, కొత్త అధికారిని నియమించకుండా ఇంచార్జి అధికారితో పరిపాలన నడపడం వల్ల కొన్ని శాఖలపై సరైన పర్యవేక్షణ లోపిస్తోందని ఆయన ఆరోపించారు.

## నర్సీపట్నం ప్రధాన కూడళ్ళులో సోలార్ లైట్ల ఏర్పాటుకు స్పీకర్ అయ్యన్న ఆదేశం



నర్సీపట్నం తెలుగు వెలుగు ప్రతినిధి :

నర్సీపట్నం. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన కూడళ్లలో సోలార్ వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరా అంతరాయమున్నా కూడా ఈ సోలార్ లైట్లు నిరంతరంగా వెలుగునిస్తూ, రాత్రి సమయంలో ప్రజ లకు భద్రత కల్పించేందుకు ఉపయోగపడ తాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అబీద్ సెంటర్, శ్రీ కన్య సెంటర్, బొడ్డేపల్లి, ఐదు రోడ్ల జంక్షన్, ప్రభుత్వ ఆసుపత్రి, పో మరియు పరి సర ప్రాంతాల్లో మొత్తం 50 సోలార్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బుధవారం నాడు స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో, మున్సిపల్ కమిషనర్ జం పా సురేంద్ర, ఏఈ రవి ఆధ్వర్యంలో ఫిలిప్స్ కంపెనీకి చెందిన 4000 లూమెన్స్ సామర్థ్యం గల 25 వాట్ల సోలార్ లైట్ నమూనాను గౌరవ స్పీకర్ పరిశీలించారు.

## ఈనెల 27 న విశాఖపట్నం శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో మిగులు సీట్ల భర్తీ కౌన్సెలింగ్



గొలుగొండ : గొలుగొండ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడి యెట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ కోసం ప్రవేశ పరీక్ష రాసి,సీటు సాధించలేని విద్యార్థులకు సం తోషకరమైన వార్త. ఈ నెల 27న విశాఖపట్నంలోని శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీ కోసం అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారని, ఈ కౌన్సెలింగ్‌కు పరీక్ష రాసిన విద్యార్థులు తమ ర్యాంక్ కార్డు, ఆధార్ కార్డుతో హాజరు కావాలని పాఠశాల ప్రిన్సిపాల్ వై.కోటేశ్వరరావు తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ కొరకు కేవలం దరఖాస్తు మాత్రమే సమర్పించి, పరీక్ష వ్రాయని విద్యార్థులకు ప్రత్యేక అవకాశం కల్పించడం జరుగుతుందని, అభ్యర్థులు జిల్లా కలెక్టర్ అనుమతి పొందాలని అలాగే 10వ తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా ఖాళీ సీట్లను భర్తీ చేస్తామని ప్రిన్సిపాల్ వెల్లడించారు.

## గాజువాకలో భారీ ఎత్తున రేషన్ బియ్యం స్వాధీనం. మూడు లారీలు, ఒక కంటైనర్ పట్టివేత



గాజువాక : గాజువాకలో భారీ ఎత్తున రేషన్ బియ్యం దందా కొనసాగుతున్న విషయం అందరికీ తెలిసిందే. గాజువాక, పెదగంట్యాడలలో కొందరు వ్యాపా ేస్తులు రేషన్ డీలర్లతో కుమ్మక్కై రేషన్ బియ్యం కొనుగోలు చేస్తూ దందాలు చేస్తున్నారు. బుధవారం షీలా నగర్ పోర్ట్ రోడ్ లో నిలిపి ఉంచిన మూడు లారీలు, ఒక కంటైనర్ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. షీలా నగర్ పోర్ట్ రోడ్డులో టోల్గేట్ వద్ద పార్కింగ్ లో ఉన్న వాహనాలను ముందస్తు సమాచారంతో సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేశారు. చత్తీస్ గడ్ రాష్ట్రానికి చెందిన మూడు లారీలు, ఒక కంటైనర్ మొత్తం నాలుగు వాహనాల్లో సుమారు 367 మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని సమాచారంతో సివిల్ సప్లై అధికారులు దాడులు చేసి వాటిని సీజ్ చేశారు.

## భవిష్యత్ తరాల రక్షణలో భాగస్వామ్యం అవ్వండి



అనకాపల్లి తెలుగు వెలుగు ప్రతినిధి :

: జిల్లా కేంద్రం మరియు నియోజకవర్గ కేంద్రాలలో నషా ముక్త్ భారత్ ర్యాలీని గురువారం సాయంత్రం 4.30 గం టల నుండి 5.30 గంటల వరకు పెద్ద ఎత్తున చేప ట్టాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరం లో నషా ముక్త్ భారత్ ర్యాలీ కార్యక్రమం పై జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావుతో కలిసి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేసి ఈ కార్య క్రమన్ని ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించేలా రూపొందించాలని సూచిం చారు. వీడియో కాన్ఫిరెన్స్ లో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓ లు, డి ఎస్పీ లు, సీ ఐ లు, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, మునిసి పల్ కమీషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గలలో భారీ ఎత్తున నిర్వహిం చాలని ఆమె ఆదేశించారు. భవిష్యత్ తరాల రక్షణలో భాగస్వామ్యం అవ్వండి నషాముక్త భారత్ ర్యాలీకి యువత, మహిళలు, విద్యార్థులు, గ్రామ /వార్డు సచివాలయల సిబ్బంది మరియు ఆశా, అంగ న్వాడీ వర్కర్లు ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. "యువత గంజాయి, డ్రగ్స్, మద్య పానం వంటి దురాచారాల వలలో పడకుండా ఉండే విధంగా వారిలో చైతన్యం కలిగించడమే మన బాధ్యత అని, నేటి తరానికి, రేపటి భవిష్యత్ పౌరులకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన సమాజంను అందించాలంటే, ఈ విధమైన చైతన్య ర్యాలీలు కీలకమైనవని పేర్కొన్నారు. నషా ముక్త్ భారత్ భారీ ర్యాలీని కార్యక్రమం జిల్లా కేంద్రంలో రేపు గురు వారం సాయంత్రం 4.30 గంటల నుండి 5.30 గం టల వరకు అనకాపల్లి పట్టణం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుండి పెంటకోట భవనం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

# మత్తుతో జీవితాలు ఛిద్రం

మహబూబ్‌నగర్, : మత్తుకు బానిసలుగా మారి ఎంతో మంది జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. వాటికి అలవాటి పడిన వారు తమ శరీరంపై నియంత్రణ, చేసే పనిపై ఏకాగ్రతను కోల్పోతున్నారు. అనారోగ్యం భారిన పడి ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు దూరం అవుతున్నారు. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. నేడు మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..సమాజానికి తీరని నష్టంప్రధానంగా యువత మాదక ద్రవాలకు అలవాటు పడటం వల్ల వారి కుటుంబంతో పాటు సమాజానికి తీరని నష్టం వాటిల్లుతోంది. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేస్తోంది. అయినా ఎంతో మంది యువతీ, యువకులు చెడు వ్యసనాలకు లోనవడం ఆందోళనకు గురిచేస్తోంది. అలాగే మాదక ద్రవ్యాల వినియోగంతో నేరాల సంఖ్య పెరుగుతున్నట్లు పోలీసు శాఖ గుర్తించింది. వాటి వినియోగంతో కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.గంజాయి బారిన పడ్తున్న యువతమాదక ద్రవ్యాల్లో నేచురల్ డ్రగ్, సింథటిక్ డ్రగ్ అనే రెండు రకాలున్నాయి. నేచురల్ డ్రగ్స్‌లో గంజాయి, హాష్ ఆయిల్, గంజా చాకొలెట్ వంటివి ఉన్నాయి. సింథటిక్ డ్రగ్స్‌లో అల్ప్రాజోలం, కొకైన్ హెరైన్, మత్తు టాబ్లెట్లు వంటివి వస్తాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో నేచురల్ డ్రగ్ అయిన గంజాయి వినియోగం పెరుగుతోంది. సింథటిక్ డ్రగ్స్‌లో ఒకటైన ఆల్ఫజోలంను కల్లు తయారీలో వినియోగిస్తున్నారు. కొకైన్, హెరైన్, మత్తు టాబ్లెట్ల వంటి వాటి వినియోగం జిల్లాలో తక్కువగానే ఉందిఎక్కువవుతున్న కేసులఉమ్మడి పాలమూరు జిల్లాలో గంజాయి విక్రయాలు, వినియోగం రోజురోజుకూ ఎక్కువవుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలమూరుతో పాటు గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో గంజాయి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. హైదరాబాద్‌లోని దూల్‌పేట నుంచి కొందరు యువకులు రైళ్ళలో గంజాయిని తీసుకొస్తున్నారు. తాము తాగడంతో పాటు, అలవాటున్న వారికి 5 గ్రాముల ప్యాకెట్‌లను రూ.300 - 500 వరకు విక్రయిస్తున్నారు. కొత్త వారిని కూడా ప్రలోభ పెట్టి అలవాటు చేస్తున్నారు. అక్కడక్కడ కొందరు గంజాయి మొక్కలను పెంచుతున్నా అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు కట్టడి చేస్తోంది.

## గంజాయి నిర్మూలనపై డీఐజీ గోపీనాథ్ జట్టి స్పష్టమైన ప్రణాళిక




విశాఖపట్నం విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి పత్రికా విలేకర్ల సమావేశంలో గంజాయి సాగు, అక్రమ రవాణా, వినియోగము, నింది తుల అరెస్టు, వారి ఆస్తుల జప్తు, డీ-అడిక్షన్ మొదలగు అంశముల గురించి వివరిం చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ : గిరిజనులు గంజాయి సాగు వైపు మళ్లకుండా, వారిని ప్రత్యామ్నాయ పంటల వైపు దారితీసేందుకు ప్రభుత్వం సహకారంగా 2024 2025 లలో 10,803 ఎకరాలలో, 4.68 మిలియన్ల విత్తనాలను ఉచితంగా పంపిణీ చేసినారు. ఇది వారి జీవనోపాధిని చక్కదిద్దే ప్రక్రియలో ఒక భాగమని పేర్కొన్నారు. ఫలితముగా జిల్లా లో గంజాయి సాగు తగ్గుముఖం పట్టింది. గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగు జరుగుతున్న ప్రదేశాలను గుర్తించేందుకు డ్రోన్లు వినియోగిస్తున్నామని, ఈ చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని వెల్లడించారు. ఈ నెల 5వ తారీఖున పాడేరు లో జిల్లా స్థాయి అధి కారులతో సమావేశం నిర్వహించి ఈ సంవత్సరం సాగు కాలంలో తీసుకోవాలసిన జాగ్రత్తలు, గంజాయి సాగు నివారణ చర్యలు గురించి అన్నీ భాగస్వామ్య శాఖలతో చర్చించి కార్యాచరణ రూపొందించడం జరిగినది. గ్రామ స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులను భాగస్వామ్యం చేసి గ్రామస్తులతో గంజాయి సాగు నిర్మూలనకు గ్రామ సభలు నిర్వహించి తీర్మానం చేయాలని ఆదేశించడం అయినది. గంజాయి సాగు నిర్మూలన కోసం ప్రజల్లో అవగాహన పెంచడం ఎంతో అవసరం కనుక గ్రామ స్థాయి లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. గంజాయి సాగు, రవాణా అరికట్టుటకు గ్రామ స్థాయి నుండి సమాచార సేకరణ జరుగుతుంది. గడచిన 2024-2025 వ సంవత్సర కాలము లో గంజాయి అక్రమ రవాణా పై 694 కేసులు నమోదు చేసి 40,063 కిలోల గంజాయి, 18 కిలోల హసిష్ ఆయిల్ స్వాధీన పర్చుకొని , 478 వాహనాలను జప్తు చేసి, 1945 ముద్దాయి లను అరెస్ట్ చేయటం జరిగినది. ఒడిష రాష్ట్ర ఉన్నత అడికారులతో ఎప్పటికప్పడూ శమావేశాలు నిర్వహించడం జరుగుతుంది. గంజాయి అక్రమ రవాణా అరికట్టుటకు గాను 26 స్టాటిక్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి, వాటికి సీసీటివి లను అమర్చడం జరిగినది. ఈ చెక్ పోస్ట్ ల వద్ద 183 కేసులు నమోదు చేసి 11047 కిలో ల గంజాయి, 2.1 కిలోల హసిష్ ఆయిల్ స్వాధీన పర్చుకొని , 469 ముద్దాయి లను అరెస్ట్ చేయటం జరిగినది. వీటికి అదనం గా 289 డైనమిక్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ చెక్ పోస్ట్ ల వద్ద 237 కేసులు నమోదు చేసి 21070 కిలోల గంజాయి, 1.05 కిలోల హసిష్ ఆయిల్ స్వాధీన పర్చుకొని , 743 ముద్దాయి లను అరెస్ట్ చేయటం జరిగినది. అక్రమ గంజాయి రవాణా వ్యాపారం చేసే 8 మంది నేరస్తులకి చెందిన 9,76,84,724 రూపాయల ఆస్తులు స్వాధీనం చేసుకోవడం జరిగినది. గంజాయి అక్రమ రవాణాలో పాల్గొంటున్న వ్యక్తుల ఆస్తులను గుర్తించి, ప్రజల సహకారంతో సమగ్ర సమాచారం సేకరించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. 1310 మంది గంజాయి నేరస్తుల కదలికల మీద నిఘా కోసం షీట్స్ తెరవడం జరిగినది. 50 మంది ముద్దాయి ల మీద పిడి చట్టం మరియు 19 మంది ముద్దాయి ల మీద పిట్ ఎన్ డి పి ఎస్ చట్టం ప్రయోగించడానికి ప్రతిపాదించడం జరిగినది. తరుచుగా గంజాయి రవాణా కార్యకలాపాలలో పాలుపం చుకొనే 527 మంది నేరస్తులను మరియు గంజాయి తో పాటు ఇతర నేరములలో పాల్గొన్న 348 మంది నేరస్తులను గుర్తించడం జరిగినది. నేర తీవ్రతను బట్టి వారిమీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగినది.

ఈ ఏడాది 2024-2025 వ సంవత్సర కాలము లో 23 కేసు లలో 40 మంది ముద్దాయి లకు కోర్టు లు శిక్షలు విధించడం జరిగినది. వీరిలో 20 మంది ముద్దాయి లకు 10 నుండి 20 సంవత్సరాలు వరకు శిక్ష లు విధించడం జరిగినది. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టం గురించి పాఠశాల, కళాశాల లలో విద్యార్థులకు పోస్టర్లు, ఫ్లెక్సీలు, వాల్ పెయింటింగ్స్, సామాజిక మాధ్యమాలు, మీడియా ద్వారా అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్ణయించడం జరిగినది. ఈ ఏడాది కాలములో 10,654 అవగాహనా సదస్సులు నిర్వహించి 3039 విద్యా సంస్థ లను మరియు అన్ని గ్రామాలను భాగస్వామ్యం చేయడం జరిగినది. గంజాయి వినియోగంలో పాలుపంచుకున్నవారిని కేవలం శిక్షించడం కాకుండా, వారి పునరావాసం కోసం పునరావాస కేంద్రాల ద్వారా చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 51 మంది గంజాయి వినియోగదార్లపై కేసులు నమోదు చేయడమే కాకుండా 161 మంది గంజాయి వినియోగదార్లను పునరావాస కేంద్రాలకు చికిత్స నిమిత్తం తరలించడం జరిగినది. గంజాయి కేసులు లలో సమగ్ర దర్యాప్తు కొరకు పోలీస్ అధికార్లకు ఎప్పటికప్పుడు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి నెలలో అనకాపల్లి, విజయనగరం మరియు శ్రీకాకుళం లలో 4 శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఇటీవల దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఆద్వర్యంలో ( లీడ్ ఇన్వెస్టిగేటర్ ) ప్రధాన పరిశోధకులు కోర్సు నిర్వహించడం

## గంటా వ్యాఖ్యలు ఎంతవరకు సబబు..?



**ఆనందపురం** తెలుగు వెలుగు ప్రతినిధి :

వాగ్దానాలు నిలబెట్టుకోలేక జగన్‌పై రాజకీయ దాడులు చేస్తున్న కూటమి ప్రభుత్వం అని ఆరోపణ. మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రాజకీయంగా బహిష్కరించాలన్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి తీవ్రం గా స్పందించారు. ఆయన బుధవారం ఆనంద పురంలో మీడియాతో మాట్లాడారు.గంటా శ్రీనివాస రావు మాటలు బాధ్యతా రహితంగా అసంబద్ధంగా ఉన్నాయన్నారు. మంత్రి పదవి రాకపోవడంతో సీఎం చంద్రబాబుని, నారా లోకేష్‌ను మెప్పిం చేందుకు జగన్‌పై విమర్శలు చేయడం సరికాద న్నారు. జగన్‌ను విమర్శించడం ముమ్మాటికీ ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితిని దాచిపెట్టేందుకు చేస్తున్న "డైవర్షన్ పాలిటిక్స్" అంటూ బింగి ఫైరయ్యారు. తల్లికి వందనం పూర్తిగా అమలు కాలేదని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి, మహిళా రక్షణ, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు వంటివి సాధించలేదని ప్రశ్నిం చడం తప్పా?" అని ఆయన నిలదీశారు. ప్రస్తుతం ప్రభుత్వమే నైతికంగా బహిష్కారానికి అర్హంచంద నోత్సవంలో ఏడుగురు మరణించిన పుడు గంటాను అరెస్ట్ చేశారా? తిరుపతిలో ఐదు గురు మరణించేసరికి ప్రమాదంలో రామ్మోహన్ నాయుడును ప్రశ్నించారా?" అంటూ బింగి హరికిరణ్ రెడ్డి ఎదురుదాడికి దిగారు.

## విద్యద్వారానే సమాజంలో అన్ని సమస్యలకు పరిష్కారం




మచిలీపట్నం తెలుగు వెలుగు ప్రతినిధి :

సమాజంలో అన్ని సమస్యలకు విద్య పరిష్కారం చూపుతుంది, ప్రపం చాన్ని మార్చగల సామర్థ్యం, సత్తా మీకు ఉన్నాయి, ఇక్కడి నుండే విద్యార్థులు కొత్త జీవితాన్ని ప్రారంభించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కృష్ణా విశ్వవి ద్యాలయ స్నాతకోత్సవంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ కేవలం గ్రాడ్యుయేషన్ తో నేర్చుకోవడం ఆగిపోకూడదు, అది జీవితాంతం కొనసాగాలి. మీరు ఉపగ్రహాలను నిర్మించాలని, సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయాలని, హరిత భవనాలను రూపొందించాలని, స్టార్టప్‌ను ప్రారంభించాలని, గ్రామీణ భారతదేశాన్ని శక్తివంతం చేయాలని కలలు కని ఉండొచ్చు. ఈ డిజిటల్ యుగంలో జ్ఞానానికి మించిన సంపద లేదు. మీరు మీ కెరీర్‌లలో ఎదుగుతున్నప్పుడు విలువలను ఎప్పుడూ కోల్పోకండి. వాతావరణ మార్పు, ఆరోగ్య సంరక్షణ, సాంకేతి నిపుణులుగా మాత్రమే కాకుండా దేశాభివృద్ధిలో పట్టుగొమ్మలుగా నిలవాలని నేను కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ గారి గొప్పతనాన్ని ఈ సందర్భంగా మీకు తెలియజేయాలని భావిస్తున్నాను. న్యాయం, రాజ్యాంగ విలువలు, సమానత్వం, విద్య పట్ల ఆయనకున్న లోతైన నిబద్ధత మన రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలవైపు నడిపిస్తోంది. క్రమశిక్షణ, సంకల్పం ఈ ఆడిటోరియంలోని ప్రతి యువకుడికి ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుంది. ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ స్థాపన వెనుక ఆయన మార్గనిర్దేశక శక్తిగా ఉన్నారు. ధైర్యం, వ్యక్తిత్వంతో అత్యున్నత స్థాయికి ఎదగగలరని చెప్ప డానికి ఆయన జీవితం ఉదాహరణవైఫల్యాలకు భ య పడొద్దు యువ గ్రాడ్యుయేట్లు పెద్ద కలలు కనా లని, కష్టపడి పనిచేయాలని, వైఫల్యానికి ఎప్పుడూ భయపడవద్దని కోరుతన్నాను. విజయం ఒక గమ్య స్థానం కాదు, అది స్థిరమైన వృద్ధి, లక్ష్యంతో కూడిన ప్రయాణం. ఇప్పుడు డిగ్రీలు అందుకుంటున్న గ్రాడ్యుయేట్లందరికీ హృదయపూర్వక అభినందనలు. ఇది మీకు మాత్రమే కాదు,

## సమష్టి కృషితోనే అద్భుత విజయం సాధించగలిగాం

### యోగాంధ్ర అభినందన సభలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం తెలుగు వెలుగు ప్రతినిధి :

రాష్ట్ర ముఖ్యమంత్రి మార్గదర్శకంలో రాష్ట్ర, జిల్లా అధికార యంత్రాంగం సమష్టి కృషి , ప్రజా ప్రతినిధుల సహకారంతోనే యోగాంధ్ర కార్యక్రమం లో విజయం సాధించగలిగామని, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించ గలిగామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఉడా చిల్డ్రన్ ఏరీనాలో నిర్వహించిన అభినందన సభలో కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమ నిర్వహణలో కీలకపాత్ర పోషించిన అన్ని విభాగాల అధికారులు అందించిన సహకారాన్ని గుర్తు చేసుకున్నారు. వారి సేవలను కొనియాడారు. పోలీస్, రెవెన్యూ యంత్రాంగాలు ప్రశంసనీయ పాత్ర పోషించాయని కొనియాడారు. ప్రతి ఒక్కరికీ పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జేసీ రాముడికి లక్ష్మణుడిలా అండగా నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు సంపూర్ణ సహకారం అందిస్తూ కృషి చేసారని చెప్పారు. అనంతరం కలెక్టర్ ను జిల్లా అధికారులు దుశ్శాలువాతో సత్కరించారు. జ్ఞాపిక అందజేశారు. అభినందన సభలో డీసీపీ అజిత, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, వీఎంఆర్డీఏ. కమిషనర్ కె.ఎస్ విశ్వనాథన్, ఏడిసిపీ పాటిల్, డీఆర్వో భవానీ శంకర్, ఇతర శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జూన్ 25.. ఎమర్జెన్సీతోనే కాదు.. మరో విధంగానూ చరిత్రలో మరువలేనిది



%1975 జూన్ 25.. సరిగ్గా 50 ఏళ్ల కిందట భారత ప్రజాస్వామ్య చరిత్రలో అత్యంత సంచలనం.. ఎవరూ ఊహించని విధంగా అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఇలా జరుగుతుందని ఎవరూ కలలో కూడా అనుకుని ఉండరు. అలా నాడు విధించిన ఎమర్జెన్సీ ఏడాదిన్నర సాగింది. ఈ సమయంలో ఎందరో ప్రతిపక్ష నాయకులను జైళ్లలో పెట్టారు. మీసా పేరిట దారుణమైన చట్టాన్ని తీసుకువచ్చారు. ప్రశ్నించినవారిని పోలీసులతో అణచివేశారు. మీడియా గొంతు కూడా నొక్కారు. ఇంకా ముందుకెళ్లి పురుషులు, యువకులకు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్లు చేశారు. అన్ని హక్కులను హరించిన ఎమర్జెన్సీ అలా ఓ చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. ఇ?ప్పటికీ జూన్ 25 అనగానే ఎమర్జెన్సీ విధించిన రోజుగానే గుర్తొస్తుంది. అయితే, అదే కాదు.. ఈ రోజు భారత చరిత్రలో ఓ మరుపురానిది కూడా కావడం గమనార్హం. చరిత్రను మలుపుతిప్పిన రోజు కావడం విశేషం.-ప్రభుత్వపరంగా భారత్‌లో ఎమర్జెన్సీ ఎలాంటి మచ్చగా మిగిలిందో.. క్రికెట్‌లో 1983 జూన్ 25 కూడా అంతే చిరస్థాయిగా మిగిలింది. కారణం... నాడు వన్డే ప్రపంచ కప్‌ను భారత్ తొలిసారిగా నెగ్గడం. కపిల్‌దేవ్ సారథ్యంలోని టీమ్ ఇండియా 1983లో ఇదే రోజున దిగ్గజ ఆటగాళ్లున్న వెస్టిండీస్‌ను ఓడించి మరీ ప్రపంచ విజేతగా నిలిచింది. తద్వారా కపిల్ డెవిల్స్‌గా పేరుగాంచింది. ఇది జరిగి 42 ఏళ్లయింది. నాడు భారత్ గెలిచింది 43 పరుగులత- అండర్ డాగ్‌గా ఏమాత్రం అంచనాలు లేకుండా 1983 ప్రపంచ కప్ ప్రయాణం మొదలుపెట్టింది కపిల్ సేన. లీగ్ దశలో జింబాబ్వేపై 17 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచింది. కెప్టెన్ కపిల్ దేవ్ ఆ సమయంలో క్రీజులోకి దిగి ఏకంగా 175 నాటౌట్ (138 బంతుల్లో) చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడు.-ఇక ఫైనల్లో కపిల్ డెవిల్స్ మరో అద్భుతమే చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కపిల్ టీమ్ 183 పరుగులకే పరిమితమైంది. ఈ స్కోరు చూసి వివ్ రిచర్డ్స్ వంటి అరివీర భయంకర బ్యాటర్లున్న వెస్టిండీస్ ఊదిపడేద్దాం అనుకుంది. కానీ, కపిల్ డెవిల్స్ పట్టుదల ముందు తలొంచింది. మరీ ముఖ్యంగా ఫైనల్లో రిచర్డ్స్ కొట్టిన షాట్‌ను కపిల్ డీప్ మిడ్ వికెట్లో వెనక్కు పరిగెడుతూ క్యాచ్ అందుకున్నాడు. దీంతోనే వెస్టిండీస్‌పై భారత్ విజయం ఖాయమైంది. చివరకు కరీబియన్లను 140 పరుగులకే ఆలౌట్ చేసి ప్రపంచ విజేతగా నిలిచింది-ఈ విజయం భారత క్రికెట్ గతినే మార్చేసింది. ప్రపంచ క్రికెట్ ముఖచిత్రాన్ని కూడా మార్చింది. 1983 ఫైనల్లో భారత్ చేతిలో ఓడిన తర్వాత వెస్టిండీస్ మళ్లీ వన్డే ప్రపంచ కప్ ఫైనల్ చేరలేదు. కరీబియన్ క్రికెట్ పతనానికి నాడు పడిన పునాది 2023లో భారత్‌లో జరిగిన వన్డే ప్రపంచకప్‌నకు అర్హత సాధించలేని వరకు వచ్చింది- 1983 ప్రపంచ కప్‌ను పదేళ్ల కుర్రాడిగా చూసిన సచిన్ టెండూల్కర్ తాను క్రికెటర్‌ను కావాలని కలలు కన్నాడు. ఇక నాటి ప్రపంచ కప్ గెలుపు భారత్‌లో క్రికెట్‌ను ఓ మతంగా మార్చేసింది. ఇప్పుడు ఐపీఎల్‌తో ప్రపంచ క్రికెట్‌కు రారాజును చేసింది.

## బుమ్రా రెండో టెస్ట్ ఆడతాడా. . హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఏం చెప్పాడంటే.



%ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో లీడ్స్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి పాలైంది. బ్యాటింగ్‌లో అమోఘంగా రాణించినప్పటికీ బౌలింగ్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపరిచింది. ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా మాత్రమే కాస్తా మెరుగ్గా రాణించాడు. మిగిలిన బౌలర్లందరూ దారుణంగా విఫలమయ్యారు.%ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో లీడ్స్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి పాలైందిబ్యాటింగ్‌లో అమోఘంగా రాణించినప్పటికీ బౌలింగ్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపరిచింది. ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా మాత్రమే కాస్తా మెరుగ్గా రాణించాడు. మిగిలిన బౌలర్లందరూ దారుణంగా విఫలమయ్యారు. అయితే ఐదు మ్యాచ్‌ల ప్రస్తుత సిరీస్‌లో బుమ్రా మూడు టెస్ట్‌లు మాత్రమే ఆడతాడని టీమ్ మేనేజ్‌మెంట్ సిరీస్ ఆరంభానికి ముందే ప్రకటించింది.% ఛానల్ ఫాలో అవ్వండిబుమ్రా లేకపోతే టీమిండియా బౌలింగ్ మరింత పేలవంగా మారుతుంది. ఈ నేపథ్యంలో బుమ్రాను మొత్తం ఐదు టెస్ట్‌ల్లో ఆడించే ఆలోచన టీమిండియా మేనేజ్‌మెంట్‌కు ఉందా. ఈ ప్రశ్నకు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ (%+ఘుఝుఎ సమాధానం చెప్పాడు. 'బుమ్రా ఎంత కీలక బౌలర్ అనేది మనందరికీ తెలుసు. అయితే అతడి వర్క్‌లోడ్‌ను కూడా మనం అర్థం చేసుకోవాలి. అతడి శరీరం ఎలా స్పందిస్తుందో చూడాలి. ముందుగా అనుకున్నట్టే బుమ్రా ఈ సిరీస్‌లో మూడు టెస్ట్ మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడతాడు' అని గంభీర్ స్పష్టం చేశాడ'బుమ్రా ఈ సిరీస్‌లో మిగిలి ఉన్న నాలుగు టెస్ట్‌ల్లో రెండు మాత్రమే ఆడతాడు. ఆ రెండు ఏవి అనేది మాత్రం ఇంకా డిసైడ్ కాలేదు. బుమ్రా లేకపోయినా టీమిండియా బౌలింగ్ ఎటాక్ మెరుగ్గానే ఉంది. వారికి తగినంత అనుభవం లేకపోవచ్చు. కానీ, వారి మీద మాకు నమ్మకం ఉంది. వారికి కూడా కాస్త సమయం ఇవ్వాలి. వారు కూడా కచ్చితంగా రాణించగలరు' అని గంభీర్ ఆశాభావం వ్యక్తం చేశాడు.



## బంతి మారిందోచ్

%ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లోనూ బంతి ఆకారంపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో బంతిని మార్చాలంటూ ఆఖరి రోజు తొలి సెషన్‌లో గిల్, సిరాజ్, రాహుల్, జడేజా, శార్దూల్ అంపైర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే గాగ్ టెస్టులో బాగానే ఉండడంతో దాంతోనే ఆటను కొనసాగించారు. పదేపదే ఇదే విషయం అడుగుతుండడంతో అటు ప్రేక్షకులు సైతం భారత ఆటగాళ్లను గేలి చేశారు. ఎట్టకేలకు 27వ ఓవర్ ముగిశాక బంతి గాగ్ టెస్టులో విఫలం కావడంతో భారత్ కోరిక తీరింది. దీంతో కీపర్ పంత్ సంతోషంతో గట్టిగా 'ఎస్..' అని అరవగా.. తర్వాతి ఓవర్ వేసేందుకు వచ్చిన జడేజా పిడికిలి బిగించి అంపైర్ దగ్గరకు వెళ్లి మరీ సంబరాలు చేసుకోవడం కనిపించింది. దీన్ని అంపైర్ గఫానే కూడా సరదాగా తీసుకున్నాడు.

## లాస్ ఏంజెలెస్ నైట్‌రైడర్స్‌పై టెక్సాస్ సూపర్‌కింగ్స్ విజయం



ఇంటర్నెట్ డెస్క్: మేజర్ లీగ్ క్రికెట్‌2025లో భాగంగా డాలస్‌లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియం వేదికగా లాస్ ఏంజెలెస్ నైట్‌రైడర్స్, టెక్సాస్ సూపర్‌కింగ్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్ 52 పరుగులతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టెక్సాస్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. శుభమ్ రంజనే ) (70), డోనోవన్ ఫెర్రీరా (43) రాణించారు. లాస్ ఏంజెలెస్ బౌలర్లలో షాడ్లీ వాన్ షాల్క్విక్ రస్సెల్ చెరో మూడు, అలీఖాన్ 1 వికెట్ తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన లాస్‌ఏంజెలెస్ జట్టు 20 ఓవర్లకు 7 వికెట్లు నష్టపోయి కేవలం 144 పరుగులు మాత్రమే చేయగలిగింది.

# ఎలా గెలుస్తాం?



%మ్యాచ్‌ను ఎంత గొప్పగా ఆరంభిస్తే ఏం లాభం? ఎన్ని సెంచరీలు కొడితే ఏం ప్రయోజనం? బ్యాటర్లు ఉదాసీనంగా ఆడి వికెట్లు ఇచ్చేస్తే.. కీలక సమయాల్లో క్యాచ్‌లు వదిలేస్తే.. ఒత్తిడి పెంచాల్సిన సందర్భాల్లో బౌలర్లు పట్టు విడిస్తే.. ఆ జట్టును విజయం ఎలా వరిస్తుంది? కోహ్లి, రోహిత్ నిష్క్రమణ తర్వాత ఆడిన మ్యాచ్‌లో వాళ్లిద్దరూ లేని లోటును ఏమాత్రం కనిపించనివ్వకుండా ప్రధాన బ్యాటర్లు ప్రదర్శన చేసినా.. పటిష్ఠ స్థితి అనూహ్యంగా కుప్పకూలే బలహీనతను విడిచిపెట్టకపోవడంతో భారత్.. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ చేయాల్సిన దాని కంటే తక్కువ స్కోరుకే పరిమితమైంది. మిడిలార్డర్లో పంత్ మినహా బ్యాటర్లు తేలిపోయారు. లోయరార్డర్ నుంచి కనీస ప్రతిఘటన కరవైపోవడం భారత్ విజయావకాశాలకు గట్టి దెబ్బే. తొలి ఇన్నింగ్స్‌లో 550-600 స్కోరు చేసే అవకాశం వచ్చినా.. కేవలం 41 పరుగుల వ్యవధిలో చివరి 7 వికెట్లు కోల్పోయి 471 పరుగులకే పరిమితమైంది భారత్. రెండో ఇన్నింగ్స్‌లో అయినా ఈ తప్పులు పునరావృతం కాకుండా చూశారా అంటే అదీ లేదు. ఈసారి 31 పరుగుల తేడాలో 6 వికెట్లు పడ్డాయి. భారత్ ఓటమికి ప్రధాన కారణాల్లో ఇదొకటైతే.. కీలక సమయాల్లో క్యాచ్‌లు చేజారడం మరొకటి. మ్యాచ్‌లో ఏడెనిమిది క్యాచ్‌లను చేజార్చిన జట్టు ఎలా విజయం సాధించగలదు? ఒక్క జైస్వాలే నాలుగు క్యాచ్‌లు వదిలేయడాన్ని ఏమనాలి? మ్యాచ్‌లో బౌలర్ల ప్రదర్శన కూడా అంత గొప్పగా ఏమీ సాగలేదు. సమష్టిగా సత్తా చాటలేకపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో అదరగొట్టిన బుమ్రా.. రెండో ఇన్నింగ్స్‌లో విఫలమవడం భారత్ అవకాశాలపై తీవ్ర ప్రభావమే చూపింది. మిగతా బౌలర్లెవ్వరూ ప్రమాదకరంగా కనిపించలేదు. నిలకడగా వికెట్లు తీయలేదు. మొత్తంగా మ్యాచ్‌పై పట్టు సాధించడానికి, గెలిచేందుకు మంచి అవకాశాలే వచ్చినా.. వాటిని అందిపుచ్చుకోలేక భారత్ ఈ మ్యాచ్ ఓడిపోయింది. మరి రెండో టెస్టులో అయినా పొరపాట్లను దిద్దుకుని గెలుపు బాట పడుతుందేమో చూడాలి.

జైస్వాల్ మళ్లీ..

డకెట్ క్యాచ్‌ను వదిలేసిన జైస్వాల్

తొలి ఇన్నింగ్స్‌లో శతకం చేసినప్పటికీ యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ తీవ్ర విమర్శల పాలవుతున్నాడు. కీలక సమయాల్లో అతడు క్యాచ్‌లు వదిలేయడమే అందుకు కారణం. తొలి ఇన్నింగ్స్‌లో మూడు క్యాచ్‌లు వదిలేసిన అతడు.. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో మరో క్యాచ్‌ను వదిలేశాడు. సిరాజ్ బౌలింగ్‌లో డకెట్ ఇచ్చిన క్యాచ్‌ను జైస్వాల్ నేలపాలు చేశాడు. అతడు ఆ క్యాచ్‌ను పట్టుంటే ఇంగ్లాండ్‌పై భారత్ ఒత్తిడి పెంచగలిగేది. అప్పుడు డకెట్ 97 మీదున్నాడు. మ్యాచ్‌లో జైస్వాల్ మొత్తం నాలుగు క్యాచ్‌లు వదిలేయడం భారత్ ఓటమికి ప్రధాన కారణాల్లో ఒకటి. ఓ టెస్టు మ్యాచ్‌లో అత్యధిక క్యాచ్‌లు చేజార్చిన భారత ఆటగాడిగా జైస్వాల్ నిలిచాడు.



### 50 ఓవర్లలో 444 పరుగులు చేసిన ఇండియా అండర్- 19 జట్టు



%ఇంటర్నెట్ డెస్క్: లీడ్స్ వేదికగా ఇంగ్లాండ్, టీమ్‌ఇండియా మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ మంగళవారం ముగిసింది. ఈ పోరులో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు ఆతిథ్య ఇంగ్లాండ్ టీమ్ చేతిలో 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. అయితే భారత్ అండర్ -19 టీమ్ మాత్రం తన సత్తా చాటింది. ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న యువ జట్టు లాఫ్‌బరోలో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ యంగ్ లయన్స్‌ను 231 పరుగుల తేడాతో ఓడించింది. ఈ క్రమంలో భారత యువ జట్టు కేవలం 50 ఓవర్లలోనే 444 పరుగులు చేసి అసలైన బజ్‌బాల్ క్రికెట్‌ను ఇంగ్లాండ్ యూత్ టీమ్‌కు రుచి చూపించిందిఐపీఎల 2025లో చెన్నైసూపర్ కింగ్స్ తరఫున ఆడిన ముంబయికి చెందిన యువ బ్యాట్స్‌మన్ ఆయుష్ మాత్రే భారత యువ జట్టుకు నాయకత్వం వహించాడు. అయితే అతడు ఈ మ్యాచ్‌లో విఫలమయ్యాడు. కేవలం 1 పరుగుకే అవుటయ్యాడు. ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ సైతం కేవలం 17 పరుగులు చేసి వెనుదిరిగాడు. కానీ ఈ మ్యాచ్‌లో 18 ఏళ్ల హర్వంశ్ పంగాలియా తన సత్తా చాటాడు. కేవలం 52 బంతుల్లో 103 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. తన ఇన్నింగ్స్‌లో మొత్తం 8 ఫోర్లు, 9 సిక్స్‌లు బాదాడు. అతడికి రాహుల్ కుమార్ తగిన సహకారం అందించాడు. 60 బంతుల్లో 73 పరుగులు చేశాడు. కనిష్క చౌహాన్ 67 బంతుల్లో 79 పరుగులు చేశాడు. అలాగే అంబ్రిష్ కేవలం 47 బంతుల్లోనే 72 రన్స్ రాబట్టాడు.

# రష్మిక ప్లేస్ కి ఎసరు పెట్టేలా అమ్మడి ప్లాన్..?



సప్త సాగరాలు దాటి సినిమా తర్వాత రుక్మిణి వసంత్ సౌత్ ఆడియన్స్ కి హోలిలిట్ ఫేవరెట్ అయ్యింది. అమ్మడికి వరుసగా ఇతర భాషల నుంచి ఛాన్స్ లు వస్తున్నాయి.పరిశ్రమలో ఆరేళ్ల క్రితమే హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది అందాల భామ రుక్మిణి వసంత్. హిందీలో అప్ స్టార్స్ అనే సినిమాలో ఎన్.జి.ఓ గర్ల్ గా కనిపించిన రుక్మిణి కన్నడలో బర్ బల్ ట్రియాలజీ కేస్ 1 ఫైండింగ్ వజ్రముని సినిమాలో నటించింది. ఆ సినిమాలో రుక్మిణిని చూసి రక్షిత్ శెట్టి సప్త సాగరాలు దాటి సినిమాలో ఛాన్స్ పట్టేసింది. సప్త సాగరాలు దాటి రెండు భాగాల్లో రుక్మిణి వసంత్ యాక్టింగ్ అదరగొట్టేసింది. సినిమాలో ఆమెను చూసిన యూత్ ఆడియన్స్ అంతా ఆమెకు ఫిదా అయ్యారుసప్త సాగరాలు దాటి సినిమా తర్వాత రుక్మిణి వసంత్ సౌత్ ఆడియన్స్ కి హోలిలిట్ ఫేవరెట్ అయ్యింది. అమ్మడికి వరుసగా ఇతర భాషల నుంచి ఛాన్స్ లు వస్తున్నాయి. ఇప్పటికే తమిళ్ లో విజయ్ సేతుపతితో ఏస్ సినిమా చేసిన రుక్మిణి వసంత్ శివ కార్తికేయన్ తో మదరాసి సినిమాలో కూడా అవకాశం అందుకుంది. ఇక తెలుగులో నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమాతో వచ్చినా ఆ సినిమా ఎవరు పట్టించుకోలేదులేటెస్ట్ గా అమ్మడు ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో సినిమాలో ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. నీల్ తో సినిమా అది కూడా ఎన్టీఆర్ లాంటి స్టార్ తో ఛాన్స్ అంటే అది మామూలు విషయం కాదు. తప్పకుండా రుక్మిణి సౌత్ సినిమాల్లో తన ఇంపాక్ట్ గట్టిగా చూపించేలా ఉందని అనిపిస్తుంది. తనకు యూత్ ఆడియన్స్ లో ఏర్పడిన క్రేజ్ చూస్తే సరిగ్గా ఒక్క బ్లాక్ బస్టర్ పడితే ఇక అమ్మడిని తీసుకెళ్లి టాప్ ప్లేస్ లో పెట్టేలా ఉన్నారు.ఆల్రెడీ కన్నడ నుంచి వచ్చి రష్మిక టాలీవుడ్ ని మాత్రమే కాదు పాన్ ఇండియా లెవెల్ లో సూపర్ సెన్సేషన్ గా మారింది. ఇక ఇప్పుడు రష్మిక తర్వాత రుక్మిణి అదే రేంజ్ ఫాం కొనసాగించాలని చూస్తుంది. రష్మిక ప్లేస్ కి ఎసరు పెట్టే ప్లానింగ్ లో భాగంగానే రుక్మిణి స్టార్ ఛాన్స్ లు పట్టేస్తుందని అంటున్నారు.

## రామోజీ ఫిల్మ్ సిటీపై మాట మార్చిన కాజోల్..!



అంతేకాదు తాను నటించిన ఎన్నో సినిమాలు రామోజీ ఫిల్మ్ సిటీలోనే షూటింగ్ జరుపుకున్నాయని అన్నారు.బాలీవుడ్ హీరోయిన్ కాజోల్ రామోజీ ఫిల్మ్ సిటీపై ఈమధ్య చేసిన కామెంట్స్ సంచలనంగా మారిన విషయం తెలిసిందే. కాజోల్ మా సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఒక ఈవెంట్ లో రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ చేసే టైం లో నెగిటివ్ వైబ్స్ వచ్చాయని ఆమె అన్నారు. కాజోల్ చేసిన ఈ వ్యాఖ్యలపై ఆడియన్స్ నుంచి విపరీతమైన కామెంట్స్ ఎదుర్కొన్నారుఐతే ఈ విషయాన్ని మరోసారి ప్రస్తావిస్తూ కాజోల్ తన కామెంట్స్ పై స్పందించారు. తన కొత్త సినిమా మా ను ప్రచారం చేసుకునే క్రమంలోనే అలా మాట్లాడానని అన్నారు. ఎక్స్ వేదికగా ఆర్.ఎఫ్.సీ పై తను చేసిన కామెంట్స్ పై క్లారిటీ ఇచ్చారు కాజోల్. తాను నటించిన మా సినిమా ప్రచార కార్యక్రమంలో భాగంగానే రామోజి ఫిల్మ్ సిటీ పై కామెంట్స్ చేశానని అన్నారుఅంతేకాదు తాను నటించిన ఎన్నో సినిమాలు రామోజీ ఫిల్మ్ సిటీలోనే షూటింగ్ జరుపుకున్నాయని అన్నారు. కొన్నేళ్లుగా చాలాసార్లు అక్కడ ఆతిథ్యం పొందానని.. సినిమా మేకింగ్ కు అనువైన ప్లేస్ అక్కడ ఉంటుందని అన్నారు. ఫ్యామిలీతో, పిల్లలతో కలిసి ఆస్వాదించడానికి అనువైన భద్రత గల ప్రదేశమని కాజోల్ అన్నారుఐతే తెలుగు సినిమాలతో పాటు ఇతర భాషా సినిమాలు కూడా ఎన్నో రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ జరుపుకుంటాయి.

# నిక్ ఒడిలో కూర్చొని ప్రియాంక సరసాలు



ప్రియాంక రెడ్ హాలి లుక్ లో రతి రాణిని తలపించింది. హాల్టర్-నెక్ రెడ్ డ్రెస్‌లో స్టన్నర్ గా కనిపించింది. నిక్ బూడిద రంగు సూట్‌లో ఇస్మార్ట్ బోయ్ లా కనిపించాడు%ప్రియాంక చోప్రా ఓవైపు మహేష్ - రాజమౌళి సినిమాతో బిజీగా ఉంది. మరోవైపు నిక్ జోనాస్ తో కాన్సెర్టుల్లో డ్యాన్స్ షోల్లో పాల్గొంటోంది. ఆఫ్టర్ పార్టీల్లో భర్తతో కలిసి రొమాంటిక్ ఫోజులు ఇస్తోంది. ప్రియానిక్ జంట ఎక్కడ కనిపించినా రొమాంటిక్ మూడ్ క్రియేట్ చేస్తూ యూత్ లో డిస్కషన్ పాయింట్ గా మారుతున్నారుఇప్పుడు మరోసారి అలాంటి రొమాంటిక్ ఫోజ్ తో ఇంటర్నెట్ ని షేక్ చేసింది ప్రియానిక్ జంట. నిక్ జోనాస్-ప్రియాంక చోప్రా రొమాంటిక్ రాప్ పార్టీ మూవ్‌మెంట్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నిక్ బ్రాడ్‌వే నాటకం 'ది లాస్ట్ ఫైవ్ ఇయర్స్' రాప్ పార్టీలో ప్రయివేట్ క్షణాలకు సంబంధించిన ఫోటో ఇదిప్రియాంక రెడ్ హాలి లుక్ లో రతి రాణిని తలపించింది. హాల్టర్-నెక్ రెడ్ డ్రెస్‌లో స్టన్నర్ గా కనిపించింది. నిక్ బూడిద రంగు సూట్‌లో ఇస్మార్ట్ బోయ్ లా కనిపించాడు. అతడి ఒడిలో కూర్చొని ప్రియాంక రొమాంటిగ్గా సరాగాలు పలికిస్తోంది. ఆమె అతడి మధ్య ర్యాపో యూత్ ని ఫిదా చేస్తోంది. నిక్ ఈ ఫోటోకు 'లక్కీ మీ' అని క్యాప్షన్ ఇచ్చాడు. 'లేదు, నేను' అని ముద్దుగా రిప్లయ్ ఇచ్చింది పీసీ. భార్యాభర్తల నడుమ అన్యోన్యతకు ఇది అందమైన నిదర్శనంగా నిలిచింది.పీసీ నటించిన 'హెడ్స్ ఆఫ్ స్టేట్' జూన్ 2 నుంచి అమెజాన్ ప్రైమ్ లో అందుబాటులోకి వస్తోంది. ఈ సినిమా ప్రమోలకు స్పందన బావుంది. తెలుగు, తమిళం, హిందీ సహా స్థానిక భాషల్లోను ఈ చిత్రం అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం పీసీ ప్రచార కార్యక్రమాల్లో బిజీ బిజీగా ఉంది.

## అల్లరోడు రొమాంటిక్ మూడ్‌లోకి వెళ్తున్నాడా



అల్లరి నరేష్ మళ్లీ కామెడీ ట్రాక్‌లో పడుతున్నాడు. 2015 వరకు వరుసగా కామెడీ సినిమాలు చేసిన అల్లరి నరేష్ ఆ తర్వాత కాస్త జోరు తగ్గించాడు%అల్లరి నరేష్ మళ్లీ కామెడీ ట్రాక్‌లో పడుతున్నాడు. 2015 వరకు వరుసగా కామెడీ సినిమాలు చేసిన అల్లరి నరేష్ ఆ తర్వాత కాస్త జోరు తగ్గించాడు. మూస కామెడీ అంటూ చాలా మంది కొట్టి పడేయడంతో బచ్చలమల్లి వంటి సినిమాలు చేశాడు. నాంది సినిమా పర్వాలేదు అనిపించినా కామెడీ జోనర్ వైపు అడుగులు వేయాలని భావిస్తున్నాడు. అందుకు తగ్గట్లుగానే తగ ఏడాదిలో ఆయన నటించిన ఆ ఒక్కటి అడక్కు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమా ఆకట్టుకోలేక పోయిందిఆ ఒక్కటి అడక్కు సినిమా బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశ పరచడంతో అల్లరోడు కాస్త గ్యాప్ తీసుకున్నాడు.

## చమురు- స్థిరాస్తి రంగంలో నయనతార హవా



చెన్నైలోని పోయెస్ గార్డెన్ పరిసరాల్లో నయన్ సొంత విలాసాల ఇల్లు కొలువు దీరి ఉంది. 2021లో ఈ విశాలమైన నాలుగు బెడ్‌రూమ్‌ల అపార్ట్‌మెంట్‌లో చేరారు.%కెరీర్ లో సుమారు 80 చిత్రాల్లో నటించిన మేటి నటి.. కేవలం 50 సెకన్లకు రూ. 5 కోట్లు వసూలు చేయగలదు.. రూ. 50 కోట్ల ప్రైవేట్ జెట్ సొంతంగా ఉంది.. సౌత్ కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్లలో నటించి, 1000 కోట్ల క్లబ్ సినిమాతో హిందీ ఆరంగేట్రాన్ని అదరగొట్టింది. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నిష్ణాతురాలు. గల్ఫ్ ఆయిల్ కంపెనీలో పెట్టుబడులు, లిప్ బామ్ కంపెనీ వ్యవస్థాపకురాలిగా సౌందర్య ఉత్పత్తుల రంగంలో ఎదుగుతున్న ఎంటర్ ప్రెన్యూర్ గాను వెలుగుతోంది.బుల్లితెర నుంచి వెండితెరకు వచ్చిన నయన్ నటిగా తనను తాను ఆవిష్కరించుకున్న తీరు అసమానం. నయనతార కు ఉన్న గొప్ప ప్రజాదరణ , ఫాలోయింగ్ దృష్ట్యా బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌ల నుంచి భారీగా ఆర్జిస్తోంది. శాటిలైట్ డిష్ కనెక్షన్ ప్రకటనలో కేవలం 50 సెకన్ల పాటు కనిపించడానికి నయన్ ఏకంగా రూ. 5 కోట్లు వసూలు చేసింది. నయన్ ఒక్కో చిత్రానికి రూ. 10 కోట్లు వసూలు చేస్తుంది. నయన్ నికర ఆస్తి విలువ దాదాపు రూ. 200 కోట్లు. సుమారు రూ. 50 కోట్ల విలువైన ప్రైవేట్ జెట్ తన సొంతం. భర్త విఘ్నేష్ తో కలిసి ఇంతకుముందు ఈ ప్రయివేట్ జెట్ లో విహారయాత్రలను ఆస్వాధించింది. ఆకస్మిక ప్రయాణాలకు దీనిని ఉపయోగిస్తుంది.చెన్నైలోని పోయెస్ గార్డెన్ పరిసరాల అపార్ట్‌మెంట్‌లో చేరారు. వారికి సమీపంలో రజనీకాంత్ ,మాజీ పెప్సీ సీఈవో ఇంద్రా నూయి వంటి ప్రముఖుల ఇండ్లు ఉన్నాయి. నయన్ ఇల్లు 16,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కేవలం బాత్రూమ్ 1,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కొన్ని మినీ అపార్ట్‌మెంట్‌ల కంటే పెద్ద బాత్రూమ్ ని అభిరుచి మేరకు డిజైన్ చేయించుకుంది నయన్. హోమ్ థియేటర్, ప్రైవేట్ జిమ్, స్విమ్మింగ్ పూల్, ఫ్లోర్-టు-సీలింగ్ గ్లాస్ ప్యానెల్‌లు ఈ ఇంటిలో ప్రత్యేక ఆకర్షణ. ఇవి లష్ గార్డెన్ వ్యూతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి.నయనతార విలాసవంతంగా జీవించడమే కాదు.. వ్యాపారాల్లో తెలివైన పెట్టుబడులు పెడుతున్నారు. రూ. 200 కోట్ల నికర ఆస్తులు కలిగి ఉన్న నయన్ రెవెన్యూలో సగానికి పైగా రియల్ ఎస్టేట్ పెట్టుబడుల నుంచి వచ్చింది...నయన్ రియల్ ఎస్టేట్ పోర్ట్‌ఫోలియో రూ.100 కోట్లకు పైగా ఉంది. దక్షిణ భారత సినీపరిశ్రమలో అత్యంత తెలివైన పెట్టుబడి దారుగా నయన్ తనను తాను ఆవిష్కరించుకుందినయన్

## శ్రీలీల ఎందుకు ఇలా చేస్తుంది ?



శ్రీలీల తల్లి చాటు బిడ్డ. కూతురంటే ఎంత గారబమో! కోపం వస్తే శివంగిలా మారిపోతుందని కొన్ని ఫన్నీ వీడియోలు చూస్తేనే వాళ్లిద్దరి మధ్య అనుబంధం ఎంత గొప్పగా ఉందన్నది అర్థమవుతుంది.శ్రీలీల తల్లి చాటు బిడ్డ. కూతురంటే ఎంత గారబమో! కోపం వస్తే శివంగిలా మారిపోతుందని కొన్ని ఫన్నీ వీడియోలు చూస్తేనే వాళ్లిద్దరి మధ్య అనుబంధం ఎంత గొప్పగా ఉందన్నది అర్థమవుతుంది. అమ్మ మాటను శ్రీలీ జవదాటదు. శ్రీలీలను హీరోయిన్ ని చేసింది కూడా తల్లే. అమ్మ ప్రణాళిక ప్రకారం శ్రీలీల నడుచుకోవడంతోనే నేడు ఈ స్థానంలో ఉంది. చిన్నప్పుడే డాన్సింగ్ పై స్పెషల్ ట్రైనింగ్ ఇప్పించిందిఅటుపై క్లాసికల్ డాన్స్ సహా రకరకాల డాన్సులను ఆ వయసులోనే అవపోశాన పట్టేసింది. నటిగా అవసర మైన ట్రైనింగ్ లన్నీ ఇప్పించింది మామ్. వెండి తెరపై హీరోయిన్ గా చూసుకుని ఎంతో మురిసి పోతుంది ఆ తల్లి. తాను సాధించలేనిది కుమార్తె రూపంలో సాధించిందా? అన్న సందేహం వచ్చేస్తుంది ఒక్కోసారి. అంతగా తల్లి ప్రభావం శ్రీలీలపై ఉంది. శ్రీలీలను తానే స్వయంగ హీరోయిన్ ని చేసింది. ఇది నిజంగా గొప్ప విషయమే. సినిమా అంటే రకర కాల అపోహలుంటాయి. వాటి వేటిని పట్టించుకోకుండా స్వర్ణలత కుమార్తెను ముందుకు నడిపించారుఅలా శ్రీలీల కెరీర్ లో మామ్ కీ రోల్ పోషించారు. ఇండస్ట్రీలో ఇలాంటి గైడెన్స్ ఎంతో పనికొస్తుంది. బాలీవుడ్ లో జాన్వీ కపూర్ ను కూడా ఇలాగే డాడ్ బోనీ కపూర్ వెనుకుండి నడిపిస్తున్నాడు. టాలీవుడ్ లో తరుణ్ ఫాంలో ఉన్నం కాలం మామ్ రోజా రమణి గైడెన్స్ తోనే అంత పెద్ద స్టార్ అయ్యాడని అంటారు.కెరీర్ పట్టాలు తప్పడానికి కారణం కూడా ఆమె కారణంగా అప్పట్లో వార్తలొచ్చాయి. తాజా గా శ్రీలీల అఖిల్ హీరోగా నటిస్తోన్న 'లెనిన్' సినిమా నుంచి తప్పుకుందనే వార్తలొస్తున్నాయి. అందుకు కారణం శ్రీలీల తల్లి పేరు తెర పైకి వస్తోంది.శ్రీలీలకు టాలీవుడ్ కంటే బాలీవుడ్ ఇతర భాషల్లో నే మంచి కెరీర్ ఉంటుందని భావించి ఆ దిశగా మూవ్ చేస్తున్నారని వినిపిస్తుంది.

# ప్రభాస్ ప్లాన్.. ఈ డౌట్ తీరేదెప్పుడు?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే.%పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. సలర్, కల్కి సినిమాలతో మళ్ళీ బౌన్స్ బ్యాక్ అయిన డార్లింగ్ మరికొన్ని డిఫరెంట్ కంటెంట్ సినిమాలను లైన్ లో పెడుతున్నాడు. అయితే అతని ప్రాధాన్యత ఇప్పుడు కొత్త కథలకే అంటున్నారు ఇండస్ట్రీ వర్గాలు. ఇప్పటికే అతని చేతిలో నాలుగు సినిమాలు ఉండగా, ఏ సినిమా మొదలవుతుందో, ఏది డిలే అవుతుందో అన్నది అసలు డౌట్‌అయితే ఇందులో ఎక్కువగా చర్చకు వస్తున్న అంశం మాత్రం.. హిట్ సినిమాల సీక్వెల్స్. ప్రభాస్ గతంలోనే 'సలార్ 2'ని మొదలుపెట్టాలని ప్రణాళికలు సెట్ చేసుకున్నా, ఆ ప్రాజెక్ట్‌ను పక్కనపెట్టి హను రాఘవపూడితో ఓ మిలిటరీ డ్రామా 'ఫౌజీ'కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. దీంతో డైరెక్టర్ ప్రశాంత్ నీల్ 'సలార్ 2'పై తన పనిని తాత్కాలికంగా నిలిపి, ఎన్టీఆర్‌తో చేయబోయే కొత్త ప్రాజెక్ట్ పై ఫోకస్ చేశాడుఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న ఆ యాక్షన్ డ్రామా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. 2026 జూన్‌లో విడుదల చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు. ఇక 'కల్కి 2898 ఎడి' చిత్రం ఘన విజయం సాధించిన తర్వాత, దాని రెండవ భాగాన్ని కూడా త్వరగా మొదలుపెట్టాలని అనుకున్నారు. కానీ ప్రస్తుతం ఆ ప్రాజెక్ట్ కూడా ఆలస్యానికి గురైందిఎందుకంటే ప్రభాస్ ఇప్పుడు తన ఫోకస్‌ను సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందే 'స్పిరిట్' సినిమాపై పెట్టినట్టు తెలుస్తోంది.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana Cell: 9705043131, 9948462690